# హక్కులు మరియు బాధ్యతలు

# విద్యార్థి ప్రవర్తనా నియమావళి

సవరించబడినది: అక్టోబర్, 2018

ట్రాయ్ స్కూల్ డిస్ట్రిక్ట్

లక్ష్య ప్రకటన

ట్రోయ్ స్కూల్ డిస్ట్రిక్ట్ ఉద్దేశం స్కూల్ సమూహములోని సభ్యులందరూ విద్యను పొందడమును నిర్ధారించుకోవడం.

# విషయసూచిక

పరిచయం ......................................................................................1

విద్యార్థి హక్కులు మరియు బాధ్యతలు ....................................4
విద్యార్థి ప్రవర్తన............................................................................4
కరికులం అభివృద్ధి .......................................................................5
అకడెమిక్ ఆశయాలు, ప్రవర్తన మరియు మూల్యాంకనం............5
విద్యార్థి రికార్డులు ........................................................................6
కౌన్సెలింగ్ మరియు విద్యార్థి సేవలు ...........................................7
విద్యార్థి సహాయం కార్యక్రమం ...................................................8
హాజరు ..........................................................................................9
మాటకు మరియు వ్యక్తీకరణకు స్వేచ్ఛ.......................................10
ప్రచురణలు...................................................................................11
స్కూల్ ప్రాయోజితం చేసే ప్రచురణలు ......................................12
స్కూల్ ప్రాయోజితం చేయని విద్యార్థి ప్రచురణలు...................12
విద్యార్థి ప్రభుత్వం......................................................................18
విద్యార్థి దుస్తులు.........................................................................19
శోధన మరియు స్వాధీనం చేసుకోవడం....................................20
పొగాకు వాడడం/ఎలక్ట్రానిక్ వేపర్ ఇన్‌హెలేషన్ సాధనాలు ...21
సాంకేతిక వనరులు.......................................................................22
ఆంబుడ్స్‌మాన్............................................................................23
ఫిర్యాదులు ..................................................................................24
స్కూల్ హాజరు ..............................................................................26
నియమాలు మరియు నిబంధనలు ...............................................32
స్కూల్ బస్ రైడర్ల కోసం.............................................................32
బాధ్యతలు:....................................................................................33
క్రమశిక్షణ పద్ధతి:........................................................................33
నియమాలు మరియు నిబంధనలు ...............................................35
విద్యార్థి డ్రైవర్లు ..........................................................................35
క్రమశిక్షణ పద్ధతి:........................................................................37
సాంకేతిక పరిజ్ఞానము.................................................................38
బెదిరింపు మరియు వేధింపులు ..................................................42
భౌతికంగా నిర్బంధించి దాచిపెట్టడం.......................................46

వస్తువుల జప్తు/స్వాధీనం ....................................................48
వివక్షతా వ్యతిరేక/.......................................................................49
లైంగిక వేధింపుల వ్యతిరేక పాలసీ.............................................49
విద్యార్థి ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన .................................51
పునరుద్ధరణ క్రమశిక్షణా పద్ధతులు .......................................52
ప్రత్యేక సహకారం అవసరమయ్యే విద్యార్థులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం.......................................................................54
స్థాయి I ఉల్లంఘనలు ........................................................55
క్రమశిక్షణ పద్ధతి - స్థాయి I ఉల్లంఘనలు ..............................57
స్థాయి II ఉల్లంఘనలు ........................................................58
క్రమశిక్షణ పద్ధతి - స్థాయి II ఉల్లంఘనలు ..............................62
స్థాయి III ఉల్లంఘనలు.......................................................63
క్రమశిక్షణ పద్ధతి - స్థాయి III ఉల్లంఘనలు.............................67
చట్టపరమైన ఉల్లంఘనలు...................................................67
క్రమశిక్షణ చర్యలు ..........................................................................74
విధానపరమైన హక్కులు ....................................................74
సస్పెన్షన్ ......................................................................................74
అప్పీల్‌లు.....................................................................................76
ఉద్వాసన ......................................................................................79
అప్పీల్‌లు.....................................................................................80
ఫిర్యాదుల ప్రక్రియ ........................................................................82
ఫిర్యాదుల ప్రక్రియ ...................................................................82
పదజాలం ......................................................................................86

# పరిచయం

ట్రాయ్ స్కూల్ డిస్ట్రిక్ట్ విద్యార్థులు అందరికీ ఒక సానుకూల అభ్యాస వాతావరణాన్ని సృష్టించేందుకు మరియు నిర్వహించడానికి కట్టుబడి ఉన్నది. ఉపాధ్యాయులు, నిర్వాహకులు, మద్దతు సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు విద్యా మరియు సామాజిక విజయాన్ని పెంచే ప్రవర్తనను ప్రోత్సహించడంలో బాధ్యత వహించాలి. సమర్థవంతమైన ప్రవర్తన మద్దతు వ్యవస్థ అనేది విజయవంతమైన విద్యార్థుల ప్రవర్తన యొక్క బోధన మరియు అభ్యాసన కోసమైన ఒక క్రియాశీకలకమైన, సానుకూల నైపుణ్యం యొక్క అభివృద్ధి విధానము. మర్యాదపూర్వకమైన, గౌరవప్రదమైన, బాధ్యతాయుతమైన, మరియు చట్టానిక్ కట్టుబడి ఉన్న ప్రవర్తన నేర్చుకునే సమూహానికి ఒక సానుకూల వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది.

విద్యార్థి ప్రవర్తన నియమావళి విద్యార్థుల హక్కులను మరియు బాధ్యతలను మరియు స్కూల్ నియమాలను ఉల్లంఘించడం యొక్క పరిణామాలను నిర్దేశిస్తుంది. విద్యార్థులకు తగిన ప్రవర్తన గురించి తెలుసుకోవడానికి మరియు పాటించడానికి మరియు విద్యార్థి ప్రవర్తన నియమావళి యొక్క ఉల్లంఘనను నిరుత్సాహపరచడములో సహాయపడే కొనసహింపు పద్ధతులు విద్యార్థులకు అందించబడుతుంది. విద్యార్థి దుష్ప్రవర్తన ఫలితంగా తీసుకోవలసిన సముచిత చర్యను నిర్ణయించేటప్పుడు, స్కూల్ అధికారులు, దుష్ప్రవర్తన తీవ్రత మరియు పునరుక్తిని బట్టి మరియు విద్యార్థి వయస్సు మరియు గ్రేడ్ స్థాయిని బట్టి, విద్యార్థి దుష్ప్రవర్తన ఫలితంగా స్కూల్ సమూహంలో ఇతరులపై ప్రభావం, మరియు ఇతర సంబంధిత కారకాలను బట్టి, జోక్యం చెసుకునే వ్యూహాలు, పునరుద్ధరణ పద్ధతులు మరియు/లేదా వారు సముచితంగా భావించే క్రమశిక్షణా చర్యలను ఉపయోగించవచ్చు.

విద్యార్థి హక్కులు మరియు బాధ్యతలు/విద్యార్థి ప్రవర్తనా నియమావళి కరపుస్తకంలో ఉన్న సమాచారం ట్రాయ్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆమోదించిన విధానం యొక్క అధికారిక ప్రకటన. విద్యార్థి హక్కుల మరియు బాధ్యతల ప్రకటన ట్రాయ్ స్కూల్ డిస్ట్రిక్ట్ అందరు విద్యార్థులకు వర్తిస్తుంది మరియు ఇవి చట్టం ప్రకారం అమలులో ఉన్న విద్యార్థుల యొక్క హక్కుల రూపకల్పనను అందించడానికోసం

ఉద్దేశించబడింది, అయితే ఇది కొత్త హక్కులను మంజూరు చేయదు లేదా చట్టంలో ఉన్న హక్కులకు అదనంగా కాదు.

ట్రాయ్ స్కూల్ డిస్ట్రిక్ట్ యొక్క విద్యార్థి ప్రవర్తనా నియమావళి ప్రతి వ్యక్తికి వైవిధ్యముకు విలువనిచ్చే మరియు వ్యక్తిగత మద్దతులు కలిగిన సమగ్ర వ్యవస్థను అందించే మరియు సానుకూలమైన మరియు చింతించే మరియు అంగీకరించే ఒక విద్యా సమూహం అవసరం మరియు దానికి వారు అర్హులు అని నమ్ముతుంది.

ఒక సానుకూల అభ్యాస వాతావరణాన్ని ప్రోత్సహించేందుకు ట్రాయ్ స్కూల్ డిస్ట్రిక్ట్ సమూహంచే రూపొందించబడిన విధానాలు, ప్రక్రియలు మరియు ఆశయాలను వివరించడం ఈ కరపుస్తకం ఉద్దేశం. ఈ నియమావళిని చదవడం మరియు చర్చించడం ద్వారా మరియు మీ పిల్లలతో మంచి ప్రవర్తన ప్రాముఖ్యత గురించి చర్చించడం ద్వారా, అందరు విద్యార్థులు తమ అత్యధిక సామర్థ్యాన్ని చేరుకోవడానికి సహాయంగా డిస్ట్రిక్ట్ చేసే ప్రయత్నంలో మీరు సహాయం చేస్తారు.

## విద్యార్థి ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న సమయాలు:

1. విద్యార్థులు స్కూల్‌కు వచ్చినప్పుడు మరియు స్కూల్ నుండి వెళ్ళినప్పడు.
2. ఏ సమయములోనైనా ఏ స్కూల్ డిస్ట్రిక్ట్ యొక్క ఆస్తిలో.
3. క్యాంపస్‌లో లేదా వెలుపల స్కూల్ ప్రాయోజితం చేసే లేదా ఆమోదించే అన్ని కార్యక్రమాలు లేదా ఘటనల వద్ద.
4. బస్ స్టాప్‌లో లేదా స్కూల్ బస్‌లో.
5. ఏ స్కూలు ఉద్యోగి పట్ల దుష్ప్రవర్తన లేదా అతని/ఆమె ఆస్తికి నష్టం కలిగించడం సంబంధించి, అది స్కూల్ ప్రాంగణంలోనైనా లేదా బయటైనా.
6. క్యాంపస్ బయట విద్యార్థులు లేదా డిస్ట్రిక్ట్ సిబ్బందుల ఆరోగ్యం (భౌతిక లేదా భావోద్వేగ) లేదా క్షేమానికి హాని కలిగించగల తీవ్రమైన మరియు/లేదా నేరపూరిత స్వభావం కలిగిన దుష్ప్రవర్తన (అనగా, క్యాంపస్ బయట మత్తుమందులు విక్రయించడం) లేదా ఆ విద్యార్థి స్కూల్ లో ఉండడం విద్యా ప్రక్రియలకు ఆటంకం కలిగించగలదు అని న్యాయంగా నమ్మే ఏయొక్క దుష్ప్రవర్తనకు (అనగా, క్యాంపస్ బయట ఘోరమైన నేరం చేయడం).

**ఈ పత్రంలో ఉన్న నియమాలు మరియు నిబంధనలు ఒక విద్యార్థికి వ్యతిరేకంగా తీసుకోగల పరిపాలనాపరమైన క్రమశిక్షణా చర్యలకు ధారితీసేలా జరిగగల ఊహించగల దుష్ప్రవర్తనలను అన్నింటిని కలిగి ఉండవు.**

అదనంగా, అకాడెమిక్ మరియు ఎక్స్‌ట్రా కరికులర్ శిక్షణా వాతావరణానికి ఒక భౌతికపరమైన అంతరాయం కలిగించే విధంగా క్యాంపస్ కు బయట దుష్ప్రవర్తనకు క్రమశిక్షణను విధించే హక్కు డిస్ట్రిక్ట్ వద్ద ఉంది. అంతేకాకుండా, సురక్షితమైన మరియు ఉత్పాదక శిక్షణా వాతావరణాన్ని నిర్ధారించడానికి క్యాంపస్‌కు బయట ప్రవర్తనను పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం చట్టబద్ధంగా డిస్ట్రిక్ట్ కు ఉన్నంత మేరకు విద్యార్థి ప్రవర్తనా నియమావళి వర్తిస్తుంది.

# అధ్యాయం 1

## విద్యార్థి హక్కులు మరియు బాధ్యతలు

ప్రతి స్కూల్ లోపల, క్రమబద్ధమైన [1]విద్యా ప్రక్రియను నిర్వహించడానికి ప్రాథమిక బాధ్యత మరియు అధికారం ప్రిన్సిపల్ కలిగి ఉంటారు. ట్రాయ్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్, చట్టం ద్వారా అనుమతించబడిన స్వేచ్ఛలకు హామి ఇస్తుంది, అయితే ఈ స్వేచ్ఛలు ఆరోగ్యం, భద్రత మరియు విద్యార్థుల సంక్షేమాలను అపాయిం కలిగించేలా ఉండరాదు.

ట్రాయ్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్, దాని ఉద్యోగుల ద్వారా, విద్యార్థుల హక్కులను మరియు సంబంధిత విద్యార్థుల బాధ్యతలను గుర్తిస్తుంది మరియు మద్దతిస్తుంది. సరిగ్గా తమ బాధ్యతలను నిర్వహించే విద్యార్థులు చట్టం ద్వారా హామీ పొందిన ఆ హక్కులను ఆస్వాదిస్తారు.

### విద్యార్థి ప్రవర్తన

**తాత్విక మూలం:**

సక్రమమైన విద్యార్థి ప్రవర్తన భవిష్యత్తులో సానుకూల పౌరసత్వంతో దగ్గరగా గుర్తించబడుతుంది. పాఠశాలలు మంచి పౌరసత్వమును బోధించబడమే కాకుండా, విద్యార్థుల నుండి అట్టి ప్రవర్తన ఆశించబడుతున్నాయి.

**హక్కులు -- విద్యార్థులు క్రిందివాటికి హక్కులు కలిగి ఉంటారు:**

కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొనడం ద్వారా వ్యక్తిగత అభివృద్ధి సాధించడానికి వీలు కల్పించే వృత్తిపరమైన సిబ్బంది మరియు సదుపాయాలకు ప్రాప్తిని పొంది ఉండడానికి.

[1] ***ఈ కరపుస్తకములో ప్రిన్సిపల్ లేదా సూపరింటెండెంట్ అనే పదం వాడబడిన చోట, అది ప్రిన్సిపల్ లేదా ప్రిన్సిపాల్ యొక్క నియామకులను మరియు సూపరింటెండెంట్ లేదా సూపరింటెండెంట్ యొక్క నియామకులను సూచిస్తుంది.**

**బాధ్యతలు - విద్యార్థులకు క్రింది బాధ్యతలు ఉన్నాయి:**

సానుకూల విద్యా పర్యావరణాన్ని ప్రోత్సహించేవిధంగా తాము ప్రవర్తించాలి.

## కరికులం అభివృద్ధి

**తాత్విక మూలం:**

హైస్కూల్ స్థాయిలో, కరికులం సమస్యలపై విద్యార్థి అభిప్రాయాలను అందించడానికి కరికులం కౌన్సిల్ లో సేవ చేయడానికి విద్యార్థుల ప్రతినిధులు ఎంపిక చేయబడతారు.

**హక్కులు -- విద్యార్థులు క్రిందివాటికి హక్కులు కలిగి ఉంటారు:**

- వయస్సు, గ్రేడ్, మరియు పరిపక్వత ఆధారంగా భాగస్వామ్యం స్థాయి వరకు కరికులం ప్రణాళిక అభివృద్ధిలో పాల్గొనడానికి.
- బాధ్యతాయుత పద్ధతిలో పాల్గొనేందుకు సామర్థ్యాన్ని ప్రదర్శించడానికి.

**బాధ్యతలు - విద్యార్థులకు క్రింది బాధ్యతలు ఉన్నాయి:**

కరికులం యొక్క అన్ని అవసరాలను పాటించడానికి మరియు అవసరమైతే, స్కూల్‌లో సమాచారం తెలిసినవారి నుండి నుండి వివరణ పొందడానికి.

## అకడెమిక్ ఆశయాలు, ప్రవర్తన మరియు మూల్యాంకనం

**తాత్విక మూలం:**

విద్యార్థి యొక్క క్లాస్ రూం మదింపు విద్యార్థి యొక్క అకడెమిక్ విజయాల మీద ఉపాధ్యాయుల అత్యుత్తమ అంచనాను ప్రతిబింబించలి.

వ్యక్తిగత ప్రవర్తన యొక్క అత్యుత్తమ ప్రమాణాలను పాటించడం మరియు ప్రోత్సహించడమే స్కూల్ యొక్క ఉద్దేశం. ఈ ప్రమాణాలు వ్యక్తిగత నిజాయితీ, క్రమశిక్షణ మరియు సమగ్రతను కలిగి ఉంటాయి.

విద్యార్థులు నేర్చుకోవడానికి మరియు వ్యక్తులుగా ఎదగడానికే స్కూల్‌లో ఉన్నారు. వారి ప్రదర్శన యొక్క అంచనాలు తరగతిలో వారి వ్యక్తిగత అభివృద్ధిపై ఆధారపడి ఉంటాయి. దీనిలో వ్యక్తిగత అసైన్‌మెంట్లలో ప్రదర్శన మరియు సహకార తరగతి కార్యకలాపాల్లో పాల్గొనడం రెండూ ఉంటుంది. విద్యార్థి క్రెడిట్ కోసం అందించిన/ ఏవైనా స్కూల్ వర్క్ ఆ విద్యార్థి కృషి ఫలితంగా వచ్చినదని భావించబడుతుంది. విద్యాపరమైన దుష్ప్రవర్తన అనేది ప్రవర్తనా నియమావళి తీవ్ర ఉల్లంఘన అని విద్యార్థులు తెలుసుకోవడం ముఖ్యము.

## విద్యార్థి రికార్డులు

**తాత్విక మూలం:**

విద్యార్థుల రికార్డులు అంటే స్కూల్ డిస్ట్రిక్ట్ వద్ద ఉన్న వ్యక్తిగత విద్యార్థులకు సంబంధించిన ఏదైనా వ్రాతపూర్వక లేదా ఎలక్ట్రానిక్ సామగ్రి, అయితే, వీటిలో సాధారణ డైరెక్టరీ సమాచారం మరియు స్కూల్ సిబ్బంది వారి ఉపయోగం కోసం మాత్రమే ఉద్దేశించిన స్కూల్ నోట్స్ ఉండవు. కుటుంబ విద్యా హక్కులు మరియు గోప్యతా చట్టానికి (FERPA) అనుగుణంగా, స్కూల్ డిస్ట్రిక్ట్ యొక్క ఏజెంటుగా వ్యవహరిస్తున్న స్కూల్ ఉద్యోగుల ద్వారా పొందిన సమాచారం విద్యార్థికి విద్యాపరమైన సేవలను అందించడం కొరకు చట్టబద్ధమైన విద్యా అవసరాలను కలిగి ఉన్న ఇతర డిస్ట్రిక్ట్ ఉద్యోగులతో పంచుకోవచ్చు.

ప్రతి విద్యార్థికి అత్యుత్తమ విద్యా కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి ఉపయోగించగల సమాచారాన్ని అందించడం కొరకు విద్యార్థుల రికర్డులు నిర్వహించబడుతున్నాయి. **<u>విద్యార్థి రికార్డులు గోప్యంగా పరిగణించబడుతుందని నిర్ధారించడానికి స్కూల్ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకుంటారు.</u>**
సకాలములో తల్లిదండ్రులు లేదా విద్యార్థి అభ్యంతరం చెబుతే తప్ప, బహిరంగంగా లభ్యమయ్యే డరెక్టరి సమాచారములో ఉన్నవి: విద్యార్థి పేరు, చిరునామా, టెలిఫోన్ లిస్టింగ్, చిత్రం, ప్రధాన చదువు అంశం, పుట్టిన తేదీ మరియు ప్రదేశం, అధికారికంగా గుర్తించబడిన కార్యకలాపాలు మరియు క్రీడలలో పాల్గొనడం, అథ్లెటిక్ జట్టు సభ్యుల యొక్క బరువు మరియు ఎత్తు, హాజరు అయిన తేదీలు, పొందిన డిగ్రీలు మరియు అవార్డులు, అత్యంత ఇటీవల చదివిన గత స్కూల్, మరియు ఇతర సారూప్య సమాచారం.

తల్లిదండ్రులకు (లేదా 18 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు గల విద్యార్థులు) పైన పేర్కొన్న సమాచారం ప్రచురించడానికి అభ్యంతరం ఉంటే, వారు ప్రతి విద్యా సంవత్సరం యొక్క అక్టోబరు 1 నాటికి సహాయకులు/డిప్యూటీ సూపరింటెండెంట్ గారికి వ్రాతపూర్వకంగా తెలియజేయాలి.

1965 సంవత్సరపు ఎలిమెంటరీ అండ్ సెకండరీ ఎడ్యుకేషన్ యాక్ట్ మరియు 2001 నేషనల్ డిఫెన్స్ ఆదరైసేషన్ యాక్ట్ ప్రకారం స్కూల్ డిస్ట్రిక్ట్‌లు మిలిటరి రెక్రూటర్లకు, వారి అభ్యర్థుల పేర్లను, సెకండరి స్కూల్ విద్యార్థుల పేర్లు, చిరునామాలు మరియు టెలిఫోన్ జాబితాల యొక్క ప్రాప్యతను అందించాలి, అయితే.

అదనంగా, సవరించబడిన స్కూల్ కోడ్, MCL 380.1139 ప్రకారం, ఒక పబ్లిక్ హై స్కూల్ యొక్క స్కూల్ అధికారులు యునైటెడ్ స్టేట్స్ యొక్క సాయుధ దళాలకు

మరియు యునైటెడ్ స్టేట్స్ యొక్క సాయుధ దళాల సేవ అకాడమీలకు విద్య లేదా ఉపాధి అవకాశాలను అందించే ఇతర సంస్థలకు విద్యార్థుల డైరెక్టరీ సమాచారానికి ప్రవ్యతను ఇవ్వవలసిన అవసరం ఉన్నది. మీ ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా డిస్ట్రిక్ట్ ఈ సమాచారాన్ని బహిర్గతం చేయకూడదనుకుంటే, ప్రతి విద్యాసంవత్సరం యొక్క అక్టోబరు 1 నాటికి మీరు డిస్ట్రిక్ట్ కు తప్పక వ్రాతపూర్వకంగా తెలియబరచాలి.

**హక్కులు -- విద్యార్థులు (మైనర్ల తల్లిదండ్రులు) క్రిందివాటికి హక్కులు కలిగి ఉంటారు:**

కుటుంబ విద్యా హక్కుల మరియు గోప్యతా చట్టం (FERPA) మరియు రికార్డుల నిర్వహణతో సంబంధం ఉన్న వికలాంగుల విద్యా చట్టం (IDEA) యొక్క గోప్యత అవసరాల యొక్క అవసరాలను డిస్ట్రిక్ట్ పాటిస్తుందని  ఎదురు చూడండి. విద్యార్థులు అందరికీ, వారి అభ్యర్థన మేరకు, తమ శాశ్వత రికార్డులను, ఒక మార్గదర్శక సలహాదారు సమక్షంలో, చూడడానికి హక్కు ఉంటుంది.

**బాధ్యతలు - విద్యార్థులకు (మసర్ల తల్లిదండ్రులు) క్రింది బాధ్యతలు ఉన్నాయి:**

- వారి విద్యలో పూర్తిగా పాల్గొనడానికి.
- ట్రాయ్ స్కూల్ యొక్క అత్యున్నత ప్రమాణాలను పాటించడానికి డిస్ట్రిక్ట్.
- స్కాలస్టిక్ సెట్టింగుల్లో వారి విద్యాపరమైన సమగ్రతకు నిలబెట్టడం.
- ఏదైనా వ్యక్తికి లేదా సంస్థకు రాతపూర్వకంగా డిస్ట్రిక్ట్ కు తెలియజేయండి రికార్డులను వెల్లడించడమును స్వీకరించడానికి విద్యార్థి అనుమతి ఇవ్వరాదు.

## కౌన్సెలింగ్ మరియు విద్యార్థి సేవలు

**తాత్విక మూలం:**

వ్యక్తిగత అవసరాలు లేదా ఆందోళనలు విద్యార్థుల విద్యాపరమైన అభివృద్ధికి తీవ్రంగా హాని కలిగించగలవు మరియు జోక్యం చేసుకోగలవు. విద్యార్థుల విజయానికి సహాయపడే ఉన్నత విద్యాపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో ఉపయోగకరంగా ఉండే సమాచారాన్ని స్కూల్‌కు అందించే బాధ్యత తల్లిదండ్రులు మరియు విద్యార్థులకు ఉంటుంది. విద్యార్థులకు అట్టి మద్ధతు సేవలను, అవసరమైన మరియు సముచితమైనదిగా భావించినట్లు, అందుబాటులో ఉండటానికి మరియు

ఈ సేవలను మరియు బయట ఏజెన్సీల సేవలను విద్యార్థులకు తెలియజేయడానికి (కౌన్సెలింగ్, స్కూల్ సమూహ సేవ, మానసిక స్థితి మదింపు) బాధ్యత వహించాలి.

**హక్కులు -- విద్యార్థులు క్రిందివాటికి హక్కులు కలిగి ఉంటారు:**

స్కూల్ అందుబాటులో ఉంచే ఆ కౌన్సెలింగ్ సేవలకు ప్రాప్తి కల్పించడం.

**బాధ్యతలు - విద్యార్థులకు క్రింది బాధ్యతలు ఉన్నాయి:**

అందుబాటులో ఉన్న కౌన్సెలింగ్ సేవల గురించి విచారించడం మరియు వారు సముచితమైనదిగా భావించే కౌన్సిలింగ్ సేవలను పొందడం.

## విద్యార్థి సహాయం కార్యక్రమం

**తాత్విక మూలం:**

ఏ విద్యార్థికైనా అకడెమిక్ మరియు వ్యక్తిగత ఇబ్బందులు కలిగే ప్రమాదం ఉంది (ఉదా. మాదక ద్రవ్యాలు వినియోగించే వయోజనుడితో జీవించడం).

తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు సిబ్బంది తమ విద్యార్థులను తమ పరిస్థితులను అర్థం చేసుకునేందుకు మరియు సర్దుకునేందుకు సహాయం చేయడంలో ఉపయోగపడే సమాచారాన్ని అందించడానికి బాధ్యతను కలిగి ఉంటారు. విద్యార్థులకు విద్యాపరమైన మరియు మద్ధతు సేవలను, వర్తించే పరిస్థితులలో అవసరమైన మరియు సముచితమైనదిగా భావించినట్లు, అందించడానికి మరియు ఈ సేవలను మరియు బయట ఏజెన్సీల సేవలను విద్యార్థులకు తెలియజేయడానికి (కౌన్సెలింగ్, స్కూల్ సమూహ సేవ, మాససిక స్థితి మదింపు) బాధ్యత వహించాలి.

**హక్కులు -- విద్యార్థులు క్రిందివాటికి హక్కులు కలిగి ఉంటారు:**

స్కూల్ ద్వారా లభ్యమయ్యే విద్యా మరియు మద్దతు కార్యక్రమాలకు ప్రాప్తి.

**బాధ్యతలు -- విద్యార్థులకు క్రిందివాటికి బాధ్యతలు ఉన్నాయి:**

అందుబాటులో ఉన్న విద్యా మరియు మద్దతు కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకోవడం మరియు ఆ కార్యక్రమాలలో పాల్గొనడం.

## హాజరు

**తాత్విక మూలం:**

అకడమిక్ విజయానికి క్రమబద్ధమైన మరియు సరైన హాజరుకు మధ్య ప్రత్యక్ష సంబంధం ఉంది. తరచూ గైర్హాజరు, క్షమించబడినది మరియు క్షమించబడనవి, లేదా తరగదికి ఆలశంగా రావడం ఆ తరగతికి విద్యార్థి యొక్క పురోగతి మరియు క్రెడిట్ను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. తప్పనిసరి స్కూల్ హాజరు చట్టాలను అమలు చేయడానికి మరియు ట్రాయ్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ యొక్క హాజరు విధానమును అమలు చేయడానికి రాష్ట్ర చట్టం కింద స్కూల్ నిర్వాహకులు బాధ్యత కలిగి ఉంటారు . ట్రాయ్ స్కూల్ డిస్ట్రిక్ట్‌లో నమోదు చేసుకున్న విద్యార్థులకు రాష్ట్ర చట్టాన్ని అనుసరించి స్కూల్‌కు హాజరవడం మరియు ట్రాయ్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ హాజరు విధానానికి కట్టుబడి ఉండాలి.

అనారోగ్యం కారణంగా గైర్హాజరు అయిన రోజ లేదా హాజరు మీద ప్రభావం చూపగల వ్యక్తిగత మరియు కుటుంబ సమస్యలను స్కూల్ కు తల్లిదండ్రులు తెలియజేయాలని ఎదురుచూస్తున్నాము, స్కూల్ గంటల తర్వాత అపాయింట్మెంటులను షెడ్యూల్ చేయడానికి అన్ని ప్రయత్నాలు చేయాలి. స్కూల్ క్యాలెండర్లో ఇవ్వబడిన సెలవు రోజలలో కుటుంబ సెలవులను ప్రణాళిక చేసుకోవాలి. హాజరు విధానాన్ని ఉల్లంఘనల కారణంగా క్రెడిట్ కోల్పోకుండా ఉండటానికి తల్లిదండ్రులు వారి విద్యార్థులతో మంచి హాజరు యొక్క ప్రాముఖ్యతను చర్చించాలి.

**హక్కులు -- విద్యార్థులు క్రిందివాటికి హక్కులు కలిగి ఉంటారు:**

- గైర్హాజరు, క్షమించబడని గైర్హాజరు, మరియు ఆలస్యంగా రావడం మొదలుగువాటిని స్పష్టంగా నిర్వచించే పాఠశాల విధానాలను స్వీకరించడం.
- ఒక గైర్హాజరుకు (క్షమించబడని లేదా క్షమించబడిన) సంబంధించిన నిర్ణయాన్ని సవాలు చేయడానికి.
- వారు అనుమతి పొందిన తరువాత స్కూల్ ఆస్తిని వదిలి వెళ్ళడానికి.

**బాధ్యతలు - విద్యార్థులకు క్రింది బాధ్యతలు ఉన్నాయి:**

- ప్రతిరోజ మరియు సకాలములో అన్ని తరగతులు హాజరు కావడం.

- హాజరు విధానం ప్రకారం, విద్యార్థుల గైర్హాజరు గురించి స్కూల్‌కు మాటద్వారా తల్లిదండ్రులు తెలియజేయాలి.
- భవనం విధానానికి అనుగుణంగా స్కూల్ ప్రాంగణంలో ఉండాలి, వెళ్ళిపోవడానికి అనుమతి ఇవ్వబడితే తప్ప.
- విద్యాపరమైన అమరిక/క్యాంపస్ ను వదిలి వెళ్ళడానికి వారు అధికారాన్ని కలిగి ఉన్నారని నిర్ధారించడం.

**స్కూల్ నుండి నిరంతర గైర్హాజరులు ప్రోబేట్ కోర్ట్ మరియు/లేదా మిచిగన్ డిపార్ట్మెంట్ అఫ్ హెల్త్ అండ్ హ్యూమన్ సర్వీసెస్ యొక్క గైర్హాజరు చట్టం యొక్క ఉల్లంఘనగా మరియు/లేదా విద్యాపరమైన నిర్లక్ష్యంగా దారి తీయవచ్చని గమనించండి.**

## మాటకు మరియు వ్యక్తీకరణకు స్వేచ్ఛ

**తాత్విక మూలం:**

మన సమాజంలో బాధ్యతగల స్వీయ భావ వ్యక్తీకరణకు విద్యార్థులు సిద్ధం చేయడం స్కూల్ యొక్క ఒక ముఖ్యమైన పాత్ర. యు.ఎస్. రాజ్యాంగం యొక్క మొదటి మరియు పధ్నాలుగవ సవరణల ప్రకారం అనుమతించబడిన స్వీయ-వ్యక్తీకరణ, స్కూల్ యొక్క క్రమబద్ధమైన విద్యా ప్రక్రియకు అంతరాయం కలిగించకూడదు లేదా విద్యార్థి ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించకూడదు.

**హక్కులు -- విద్యార్థులు క్రిందివాటికి హక్కులు కలిగి ఉంటారు:**

- వారి మత విశ్వాసాలను ఉల్లంఘించే ఏ కార్యకలాపమునుండైనా మినహాయించడం.
- ప్రిన్సిపాల్ ఆమోదంతో, స్కూల్ సంబంధిత కార్యకలాపాలకు స్కూల్ ఆస్తిలో శాంతియుతంగా సమావేశమవ్వడం.
- ప్రిన్సిపాల్ యొక్క ఆమోదంతో, విద్యార్థి సమూహానికి విద్యార్థులకు ప్రకటనలు మరియు స్టేట్మెంట్లు చేయడం కోసం బులెటిన్ బోర్డ్ లేదా దానికి సమానమైన దానికి ప్రాప్తి కలిగి ఉండడం.
- విస్తృత అంశాలపై వారి అభిప్రాయాలను భాద్యతతో తెలియజేయడం మరియు వ్యక్తపరచడం.

**బాధ్యతలు - విద్యార్థులకు క్రింది బాధ్యతలు ఉన్నాయి:**

- వారి మతపరమైన నమ్మకాలతో విరుద్ధమైన ఏదైనా కార్యక్రమాల నుండి మినహాయించబడాలని వ్రాతపూర్వకంగా అభ్యర్థించడం.
- ప్రిన్సిపాల్ యొక్క ఆమోదం కోరడం మరియు అభ్యర్థించిన అసెంబ్లీ యొక్క పద్ధతి, సమయం మరియు ప్రదేశానికి సంబంధించి నెలకొల్పబడిన నిబంధనలకు కట్టుబడి ఉండడం.
- బులెటిన్ బోర్డ్‌ను లేదా దాని సమానమైనదానిని ఉపయోగించడాన్ని ప్రిన్సిపాల్ యొక్క ఆమోదాన్ని కోరడం, మరియు వ్రాతపూర్వక సామగ్రి వ్యాప్తితో నెలకొల్పబడిన నిబంధనలకు కట్టుబడి ఉండడం.
- డిస్ట్రిక్ట్ యొక్క కరికులంకు సహేతుకంగా సంబంధించి విస్తృతమైన అంశాలపై గౌరవప్రదమైన మరియు బాధ్యతాయుతమైన పద్ధతిలో వారి అభిప్రాయాలను తెలియజేయడం మరియు వ్యక్తపరచడం.
- ఇతర వ్యక్తుల భిన్నమైన అభిప్రాయాలను గౌరవించడం.

## ప్రచురణలు

**తాత్విక మూలం:**

విద్యార్థులు విస్తారమైన అంశాలపై బాధ్యతాయుతమైన పద్ధతిలో తమను తాము వ్యక్తపరిచేందుకు నేర్చుకునే ప్రభావవంతమైన మార్గాలను అందించడం స్కూల్ యొక్క ముఖ్యమైన పాత్రలలో ఒకటి. స్కూల్ వార్తాపత్రికలు వంటి అధికారిక స్కూల్ ప్రచురణలు, విద్యార్థి సంపాదకుల యొక్క విధానం మరియు నిర్ణయమును బాధ్యతతో కూడిన పద్ధతిలో ప్రతిబింబించాలి మరియు మొత్తం స్కూల్ సంఘం యొక్క అభిప్రాయ సూచీలను కలిగి ఉండాలి.

**హక్కులు -- విద్యార్థులు క్రిందివాటికి హక్కులు కలిగి ఉంటారు:**

- విద్యార్థులు మరియు ప్రిన్సిపల్స్ చేత ముందుగానే అంగీకరించబడిన మార్గదర్శకాలకు లోబడి తమ ప్రచురణల సెన్సార్షిప్ నుండి మినాహాయించడం.
- ప్రధానంగా వాణిజ్యపరంగా పరిగణించబడే సాహిత్యమును, దూషించే సాహిత్యమును మరియు స్కూల్ యొక్క క్రమబద్ధమైన నిర్వహణను

భంగపరిచే సమీక్షించడం సాహిత్యమును సమీక్షించడం మరియు/లేదా ఉపసంహరించడం.

**బాధ్యతలు - విద్యార్థులకు క్రింది బాధ్యతలు ఉన్నాయి:**

- స్కూల్ కార్యక్రమాలకు అంతరాయం కలిగించకుండా, బాధ్యతతో వ్రాతలను పోస్ట్ చేయడం, ప్రచురించడం లేదా పంపిణీ చేయడం మరియు ఆ వ్రాతలను విద్యార్థుల మరియు విద్యార్థి సంస్థలచే వాడబడే ఆ బులెటిన్ బోర్డులలో లేదా నిర్ధిష్ట గోడలలో మాత్రమే పోస్ట్ చేయడం.
- విద్యార్థులు మరియు ప్రిన్సిపాల్స్ చేత ముందుగానే అంగీకరించబడిన మార్గదర్శకాలకు అనుగణంగా లేనివాటిని ప్రచురించకుండా మానడం
- మంచి అభిరుచి మరియు బాధ్యతాయుతమైన జర్నలిజం యొక్క ఆమోదయోగ్య ప్రమాణాలను పాటించడం.

## <u>స్కూల్ ప్రాయోజితం చేసే ప్రచురణలు</u>

స్కూల్ ప్రాయోజితం చేసే లేదా తరగతిలో తయారు చేసిన ప్రచురణలు, థియేటర్ ప్రొడక్షన్స్ మరియు ఇతర వ్యక్తీకరణ కార్యకలాపాలకు సంబంధించి న్యాయపరమైన ఎడిటోరియల్ నియంత్రణను డిస్ట్రిక్ట్ నిర్వహిస్తుంది అని దయచేసి గమనించండి.

స్కూల్ ప్రాయోజితం చేసే ప్రచురణలు అనగా కరికులం యొక్క భాగంగా లేదా తరగతిలో కార్యక్రమంలో భాగంగా సృష్టించబడిన మరియు అభివృద్ధి చేయబడిన ప్రచురణలు మరియు వార్తాపత్రికలు. ఒక అకాడెమిక్ తరగతి యొక్క భాగంగా సృష్టించబడిన అన్ని ప్రచురణలు ప్రచురణ మరియు పంపిణీకి ముందు తరగతి ఉపాధ్యాయుల లేదా స్పాన్సర్ యొక్క అనుమతి తప్పక ఉండాలి. అదనంగా, ప్రతీ సంచికను ప్రచురణకు ముందే ప్రిన్సిపల్ సమీక్షించాలి.

స్కూల్ ప్రాయోజితం చేసే ప్రచురణ బాధ్యతయుతమైన జర్నలిజం యొక్క నియమాలకు లోబడి భావ స్వేచ్ఛను లేదా విభిన్న దృక్పధాన్ని నియంత్రించదు, అయితే ఏ ప్రచురణ యొక్క సముచితత్వానికి సంబంధించి తుది నిర్ణయం నిర్వాహులదే.

## <u>స్కూల్ ప్రాయోజితం చేయని విద్యార్థి ప్రచురణలు</u>

ట్రోయ్ స్కూల్ డిస్ట్రిక్ట్ యొక్క విద్యార్థులు స్కూల్ ప్రాయోజితం చేయని విద్యార్థి ప్రచురణలను లేదా అనధికారిక ప్రచురణలు స్కూల్ ఆస్తిలో భావనం ప్రిన్సిపాల్ ద్వారా కేటాయించబడిన ప్రాంతాలలో స్కూల్ వేళలో పంపిణీ చెయ్యవచ్చు అయితే క్రింది పదాలు ఉన్న ప్రచురణలు తప్ప:

1. అసత్యమైనవి;
2. మైనర్లకు అశ్లీలమైనవి;
3. గొడవ పడే పదాలు, ఇతర వ్యక్తులను గాయపరిచే లేదా వేధించే వ్యక్తీకరణ లేదా శాంతి యొక్క తక్షణ ఉల్లంఘనను ప్రేరేపించే పదాలు (అంటే, హింస, బెదిరింపులు, ఒక వ్యక్తి యొక్క జాతి, మతం, జాతి మూలం లేదా ఇతర విలక్షణ లక్షణాలను కించపరచడం, వినేవారి నుండి ప్రతిస్పందనను కలిగించేవి);
4. మత్తుమందు సామగ్రిని, నియంత్రిత పదార్థాలను లేదా చట్టం ద్వారా మైనర్లకు అనుమతించని ఏదైనా వస్తువును లేదా సేవను ప్రచారం చేయడం;
5. పరోక్షంగా అసభ్యమైనవి;
6. ప్రచురణల యొక్క కంటెంట్ లేదా పంపిణీ పద్ధతిలో, స్కూల్ లెదా స్కూల్ కార్యక్రమాల యొక్క యొక్క సరైన మరియు సక్రమమైన నిర్వహణకు గణనీయమైన అంతరాయం కలిగించే లేదా చట్టబద్ధమైన పాఠశాల నియమాల ఉల్లంఘనకు చట్టవిరుద్ధమైన చర్యల జరగడానికి కారణమయ్యే ఒక సహేతుకంగా ఊహించదగిన ప్రమాదాన్ని అందిస్తుంది.

## పంపిణి చేసే సమయం, ప్రాంతం మరియు పద్ధతి

లిఖిత సామగ్రి యొక్క పంపిణీ సమంజసమైన సమయం, ప్రదేశం మరియు పద్ధతిలో పరిమితం చేయబడుతుంది. పాఠశాల కారిడార్లు మరియు/లేదా ప్రవేశమార్గాలలో ట్రాఫిక్ సాధారణ ప్రవాహంతో గణనీయంగా జోక్యం చేసుకునే పంపిణీ; ఇది ఒక విద్యార్థి నిర్ణీత సమయములో క్లాస్ వద్దకు రాకుండా నిరోధిస్తుంది లేదా నిషేధిస్తుంది; ఏవైనా ప్రచురణను ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికి ఏ ఇతర వ్యక్తి యొక్క హక్కును నిర్బంధం చేసేది; లేదా "సాధారణ స్కూల్ కార్యకలాపాల" తో గణనీయమైన మరియు భౌతిక జోక్యానికి కారణమయ్యే వి అనుమతించబడవు.

## పద్ధతులు

స్కూల్ ప్రాయోజితం చేయని లిఖిత పదార్థాలను పంపిణీ చేయాలని లేదా ప్రదర్శించాలని కోరుకుంతున్న విద్యార్థి మొదట ఈ క్రిందివారిలో ఒకరి ఆమోదం కోసం ఒక పదార్థం యొక్క కాపీని సమర్పించాలి: ప్రిన్సిపల్, అసిస్టెంట్ ప్రిన్సిపల్ లేదా ప్రిన్సిపల్ యొక్క కార్యదర్శి. ఈ ప్రచురణ అంశాలు పైన పేర్కొన్న వ్యక్తులకు నేరుగా సమర్పించబడాలి; నిర్వాహకుడి డెస్క్ పై ఈ అంశాల కాపీని వదిలిపెట్టడం, ఆమోదం కోసం సమర్పణకా భాబించబడదు. అదనంగా, అభ్యర్థన చేస్తున్న విద్యార్థి ఈ క్రింది సమాచారాన్ని అందిస్తూ, అభ్యర్థనను పూర్తి చేసి, సంతకం చేయాలి:

1. అభ్యర్థనను సమర్పించే వ్యక్తి యొక్క పేరు, విద్యార్థి ID సంఖ్య మరియు టెలిఫోన్ నంబర్;
2. ఉద్దేశించిన ప్రదర్శన లేదా పంపిణీ తేదీ (లు) మరియు సమయం (లు);
3. ఆ అంశం ప్రదర్శించబడే లేదా పంపిణీ చేసే ప్రదేశం;
4. ప్రదర్శన లేదా పంపిణీ ఏ గ్రేడ్ (ల) విద్యార్థులకు ఉద్దేశించినది.

పంపిణీ చేయవలసిన లేదా ప్రదర్శించవలసిన అంశాల నకలు, పూర్తి అభ్యర్థన ఫారముతో  కలిసి, కావలసిన పంపిణీ సమయానికి ముందే ఒక స్కూల్ రోజు (24 గంటలు) కంటే ముందుగా పైన జాబితా చేయబడిన వ్యక్తులకు అందించాలి.

విద్యార్థి సమర్పించే సమయంలో, విద్యార్థి ప్రచురణ పంపిణీ ఎందుకు సముచితమైన్దా లేక సముచితమైనది కాదా అనే దానిపై అభిప్రాయాలను విద్యార్థి మరియు ప్రిన్సిపాల్ చర్చించడానికి వీలుగా ప్రిన్సిపాల్‌తో వ్యక్తిగతంగా కలవమని ప్రోత్సహించబడుతుంది. విద్యార్థి లేదా అతని/ఆమె ప్రతినిధి సంబంధిత సాక్షులతో మరియు/లేదా వస్తువులతో పంపిణీ కోసం అతని/ఆమె కేసును సమర్థించవచ్చు.

విద్యార్థి ప్రచురణ అంతరాయం కలిగిస్తుందో లేదో అని నిర్ణయించడానికి, ఈ క్రింది అంశాలను స్కూల్ సిబ్బంది పరిగణిస్తారు: ఇదే తరహా అంశాలతో గత అనుభవం; విద్యార్థులతో వ్యవహరించడములో మరియు పర్యవేక్షించడములో గత అనుభవం; విద్యార్థి దృక్పథాలు మరియు ప్రవర్తనను ప్రభావితం చేసే ప్రస్తుత సంఘటనలు; ఆ ప్రచురణ యొక్క సమర్పణకు ముందు లేదా అదే సమయములో వాస్తవమైన లేదా సంభవించగల శారీరక భంగం యొక్క ఏదైనా సందర్భాలు.

ప్రిన్సిపాల్ లేదా అతని/ఆమె ప్రతినిధి ఆ ప్రచురణ యొక్క పంపిణీని ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికి వారి నిర్ణయాన్ని తెలియజేయాలి మరియు సమర్పించిన ఒక స్కూల్ రోజు లోపల నిర్ణయిమును విద్యార్థికి తెలియజేయాలి. పంపిణీకి అనుమతి ఇవ్వకపోతే, ప్రిన్సిపాల్ లేదా అతని/ఆమె ప్రతినిధి విద్యార్థికి వ్రాతపూర్వక కారణాన్ని తెలియజేస్తారు.

అభ్యర్థనను సమర్పించిన వ్యక్తి, సమర్పణ తరువాత ఇరవై నాలుగు (24) గంటలలో ఒక స్పందనను అందుకోకపోతే, ప్రతిస్పందన లేకపోవడానికి కారణం విద్యార్థిని గుర్తించలేకపోవడం వలన కాదు అని ధృవీకరించుకోవడానికోసం ఆ వ్యక్తి తాన సమర్పించిన కార్యాలయాన్ని సంప్రదించాలి,. విద్యార్థి ఈ ధృవీకరణను చేస్తే మరియు అభ్యర్థనకు ఎలాంటి ప్రతిస్పందన లేనట్లయితే, పైన పేర్కొన్న సమయం, ప్రదేశం మరియు పద్ధతిని బట్టి ఈ ప్రచురణను పంపిణీ చేయవచ్చు.

ప్రిన్సిపాల్ లేదా ప్రతినిధి యొక్క నిర్ణయంతో విద్యార్థి అసంతృప్తి చెందుతుంటే, విద్యార్థి ఈ నిర్ణయాన్ని సవాలు చేయవచ్చు. ప్రిన్సిపాల్ యొక్క నిర్ణయం అందిన రెండు (2) స్కూల్ రోజులలో సూపరింటెండెంట్ గారికి మౌఖికంగా గానీ, లిఖితపూర్వకంగా గాని తెలియజేయడం ద్వారా ప్రిన్సిపల్ యొక్క నిర్ణయమును సవాలు చేయవచ్చు.

ఆ ప్రచురణ యొక్క పంపిణీని ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికి ఒక నిర్ణయమును సూపరింటెండెంట్ తీసుకుంటాడు మరియు విద్యార్థి చేసిన సవాలు అందిన మూడు (3) స్కూల్ రోజులలో వ్రాతపూర్వకంగా అతని/ఆమె కారణాలను విద్యార్థికి తెలియజేయాలి. విద్యార్థి సూపరింటెండెంట్ నుండి మూడు (3) రోజులలో స్పందన పొందకపోతే, అతడు/ఆమె సూపరింటెండెంట్ కార్యాలయాన్ని సంప్రదించి, స్పందన లేకపోవడానికి కారణం విద్యార్థిని గుర్తించలేకపోవడం వలన కాదని నిర్ధారించాలి. విద్యార్థి ఈ ధృవీకరణను చేసియుంటే మరియు సూపరింటెండెంట్ ద్వారా ఎలాంటి ప్రతిస్పందన లేనట్లయితే, ఈ విధానంలో పైన పేర్కొన్న సమయం, స్థలం మరియు పద్ధతులకు అనుగుణంగా ఈ ప్రచురణను పంపిణీ చేయవచ్చు.<u>సూపరింటెండెంట్ నిర్ణయమే అంతిమం.</u>

## పదాల నిర్వచనాలు

"స్కూల్ రోజు" అంటే రోజువారీ విద్యాసంవత్సరం లేదా వేసవి సెషన్లో ఏదైనా రోజు, అనగా రోజువారీగా షెడ్యూల్ చేయబడిన తరగతిలో బోధన జరుగే రోజు మరియు శనివారాలు, ఆదివారాలు మరియు అధికారిక స్కూల్ సెలవులు మినహాయించబడతాయి.

"ప్రచురణ "అంటే ఏ పుస్తకం, పత్రిక, కరపత్రం, వార్తాపత్రిక, వార్షికపుస్తకం, ఫ్లైయర్, పిటిషన్, పిక్చర్, ఛాయాచిత్రం, డ్రాయింగ్, బటన్, బ్యాడ్జ్, చిహ్నం లేదా ఇతర వ్రాసిన లేదా ముద్రించిన విషయం. ప్రచురణలో వ్యక్తి యొక్క దృశ్య వివరణలు కూడా ఉన్నాయి.

"పంపిణీ "అంటే ఉచిత కాపీలు, విక్రయించడం లేదా విక్రయాలకు కాపీలు సమర్పించడం, విరాళాలను స్వీకరించడం ద్వారా, సాధారణ స్కూల్ కార్యకలాపాల సమయంలో లేదా సాధారణ స్కూల్ కార్యకలాపాలకు ముందుగా లేదా తరువాత ిద్యార్థులకు విద్యార్థుల ప్రచురణ యొక్క ప్రసరణ లేదా వ్యాప్తి. ప్రచురణ కాపీలు లేదా స్కూల్ భవనం లేదా సాధారణంగా విద్యార్థులు తరచుగా వచ్చే ప్రాంతాల్లో ప్రచురణను ప్రదర్శించడం. "అశ్లీలత" లేదా "అసత్యమైన" ప్రచురణతో వ్యవహరించేటప్పుడు, "పంపిణీ" అనే పదం ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కాపీలను అందించడం; ఇతర అన్ని రకాలైన అంశాలతో వ్యవహరించేటప్పుడు, "పంపిణీ" అనే పదం విద్యార్థి ప్రచురణ యొక్క గణనీయమైన పంపిణీ లేదా వ్యాప్తిని సూచిస్తుంది, తద్వారా స్కూల్ విద్యార్థులకు విద్యార్థుల ప్రచురణ సాధారణంగా అందుబాటులో ఉంటుంది.

"సాధారణ స్కూల్ కార్యకలాపాలు "అంటే, స్కూల్ చేత స్పాన్సర్ చెయ్యబడ్డ విద్యార్థుల విద్యా కార్యకలాపాలు మరియు స్కూల్ సిబ్బందిలో ఒకరి ప్రత్యక్ష పర్యవేక్షణలో. సాధారణ స్కూల్ కార్యకలాపాలు ఈ క్రింది విధంగా ఉంటయి, అయితే వీటికే పరిమితం కాదు, ఇవి ఉదాహరణకు మాత్రమే: తరగతి గది పని; లైబ్రరీ కార్యకలాపాలు; భౌతిక విద్య తరగతులు; అధికారిక సమావేశాలు మరియు ఇతర సమావేశాలు; స్కూల్ అథ్లెటిక్ పోటీలు; బ్యాండ్ కచేరీలు; స్కూల్ నాటకాలు; ప్రణాళిక చేయబడ్డ స్కూల్లో లంచ్ పీరియడ్లు.

"మైనర్" అనగా 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గల వ్యక్తి.

“మైనర్ కు అశ్లీలత" అనగా సమకాలీన సమాజ ప్రమాణాలను అన్వయిస్తే ప్రచురణ, అనగా మొత్తంగా తీసుకున్నప్పుడు, పంపిణీ కోరబడుతున్న మైనర్ల వయస్సులోని వారి యొక్క లైంగిక ఆసక్తిని ప్రేరేపించేవి అని ఒక సగటు వ్యక్తికి అనిపించేవి; అలాంటి ప్రవర్తనను అటువంటి పంపిణీ కోరబడుతున్న మైనర్ల వయస్సులోని వారికి, ఇటువంటి సన్నిహిత లైంగిక చర్యలను వివరించే ప్రవర్తన వంటి ప్రవర్తనను ఎలా అందించాలి అనేదాని గురించి వయోజన సమాజంలో ఉన్న ప్రమాణాలకు విరుద్ధంగా ప్రచురించడం లేదా వివరించడం; మరియు మొత్తం మీద ఆ ప్రచురణలో మైనర్లకు తీవ్రమైన సాహిత్య, కళాత్మక, విద్యా, రాజకీయ లేదా శాస్త్రీయ విలువ లేదు.

“అసత్యం" అనే పదం ఒక వ్యక్తికి బహిరంగ ద్వేషం, ధిక్కారం, లేదా అపహాస్యం కలిగించే విధంగా, అతను/ఆమె బహిష్కరించంబడడానికి  కారణమయ్యే, అతనికి/ ఆమెకు హాని కలిగించే ధోరణిని కలిగి ఉండే, వ్యక్తి యొక్క ప్రతిష్టకు హాని కలిగించే లేదా సమాజంలో అతన్ని/ఆమె గౌరవమును తగ్గించడం వంటివి చేసే  ప్రకటన, వ్రాతపూర్వక ప్రచురణ లేదా చిత్రాల ముద్రణ, ప్రతిరూపాలు లేదా ఇతర స్థిర ప్రాతినిధ్యాలు లేదా గొప్ప ప్రకటన (మినహాయింపుతో రక్షించబడనివి). ప్రచురణ "ప్రజా అధికారులు" (అనగా, ప్రభుత్వ పదవిలో ఉన్నవారు) లేదా "పబ్లిక్ ఫిగర్స్" (అంటే, విజయాలు, ఉద్యోగం, లేదా శక్తి మరియు విజయాలు వంటి కారణాల వల్ల ప్రజల దృష్టిని కోరేవారు) అపవాదుగా ఉండటానికి గాను అబద్ధాలు "వాస్తవమైన ద్వేషంతో" (అనగా, అది తప్పుడు అని తెలిసే చేసేవి లేదా నిర్లక్ష్యంగా లేదా అగౌరవంగా ఉందని తెలుసుకుని చేసేది) తో చేయబడి ఉండాలి.

“ఒక సాధారణ స్కూల్ కార్యకలాపముకు వాస్తవిక మరియు గణనీయమైన అంతరాయం" అంటే అర్థం:

- సాధారణ స్కూల్ కార్యకలాపాలు అనగా విద్యార్థుల హాజరు తప్పనిసరి అయిన స్కూల్ డిస్ట్రిక్ట్ యొక్క విద్యా కార్యక్రమం, మరియు ఆ కార్యక్రమాన్ని నిర్వహించడాన్ని అడ్డుకునే లేదా అంతరాయం కలిగించే ఏవైనా అంతరాయం.
- సాధారణ స్కూల్ కార్యకలాపం స్వచ్ఛందంగా ఉన్నప్పుడు (ఉదాహరణకు, స్కూల్ అథ్లెటిక్ ఈవెంట్స్, నాటకాలు, కచేరీలు, భోజనం పీరియడ్స్, ఇవి ఉదాహరణకు మాత్రమే, వీటికే పరిమితం కాదు), "గణనీయమైన అంతరాయం" అంటే విద్యార్థి అల్లర్లు, చట్టవిరుద్ధంగా ఆస్తి స్వాధీనం, విస్తృతమైన కేకలు లేదా గందరగోళ ప్రవర్తన, స్కూల్ బహిష్కరణ, ప్రదర్శన,

సిట్ డవున్, స్టాండ్-ఇన్, వాక్-అవుట్ లేదా ఇతర సంబంధిత కార్యాచరణ రూపాలలో పాల్గొనడం. వేడి చర్చ లేదా వివాదమును ప్రేరేపించే ప్రచురణ ఇక్కడ నిషేధింపబడిన అంతరాయం యొక్క రకం కాదు.

- ఒక విద్యార్థి ప్రచురణ అంతరాయం కలిగించేదిగా పరిగణించబడటానికి, ప్రత్యేకమైన వ్యక్తీకరించే వాస్తవాలను కలిగి ఉండాలి, దీనిపై సాధారణ స్కూల్ సూచించే లేదా స్కూల్ క్రమశిక్షణకు తక్షణ, గణనీయమైన మరియు భౌతికంగా అంతరాయం కలిగించే స్పష్టమైన మరియు ప్రస్తుత సంభావ్యత, విషయం పంపిణీ చేయబడి ఉండాలి.

## క్రమశిక్షణ చర్య

ప్రిన్సిపల్ లేదా అతని ప్రతినిధి ప్రతికూల నిర్ణయం తరువాత, ప్రిన్సిపల్ లేదా అతని ప్రతినిధి యొక్క ప్రాధమిక సమీక్ష సమయంలో లేదా అప్పీల్ కాలంలో, విద్యార్థి ప్రచురణను పంపిణీ చేస్తే అది ఈ కరపుస్తకములో పేర్కొన్న విధానాలకు అనుగుణంగా ప్రిన్సిపల్ విద్యార్థిని యొక్క క్రమశిక్షణా చర్యకు తగిన కారణాలు అవుతాయి.

## రాజ్యాంగ హామీలు

ముందస్తు సమీక్ష హక్కును అమలు చేయడంలో, స్కూల్ సిబ్బంది యునైటెడ్ స్టేట్స్ రాజ్యాంగం మొదటి సవరణ నుండి మార్గనిర్దేశం చేసుకోవాలి. తరగతుల అభ్యాస క్రమబద్ధమైన కార్యక్రమం కోసం అవసరమైన వాతావరణమును నెలకొల్పుతూ, అదే సమయములో విద్యార్థులు తాము వ్యక్తం చేసుకొనే హక్కును ఉల్లంఘించకుండా నిర్ధారించడం స్కూల్ మరియు స్కూల్ సిబ్బంది యొక్క బాధ్యత. విద్యార్థుల ప్రచురణలు, అప్రసిద్ధ, క్లిష్టమైన, వివాదాస్పదమైన, రుచిలేని లేదా అభ్యంతరకర ఆలోచనల వ్యక్తీకరణను కలిగి ఉంటాయి అనే ఏకైకా కారణం వలన పంపిణీ నిషేధించబడదు.

# <u>విద్యార్థి ప్రభుత్వం</u>

## తాత్విక మూలం:

విద్యార్థి ప్రభుత్వం అనగా విద్యార్థులను తమను తాము వ్యక్తం చేసుకోవడానికి మరియు స్కూల్ విషయాల్లో ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా చర్య తీసుకోవడానికి ఒక మార్గంగా చెప్పవచ్చు. స్కూల్ సమూహములోని సభ్యులందరూ విద్యార్థి ప్రభుత్వానికి సహాయం చేసే బాధ్యతను పంచుకుంటారు. తగిన స్థాయిలో, విద్యార్థులకు స్కూల్ యొక్క అభ్యాస వాతావరణమను ప్రభావితం చేసే ఆ నిర్ణయాల్లో పాల్గొనేందుకు అవకాశం ఇవ్వబడుతుంది. విద్యార్థి ప్రభుత్వం ఒక ఎరిగిన సంస్థగా పనిచేయడానికి వీలుగా ట్రాయ్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ పాలసీలు మరియు వ్యక్తిగత పాఠశాల విధానాలు అభ్యర్థనపై అందుబాటులో ఉంటాయి.

**హక్కులు -- విద్యార్థులు క్రిందివాటికి హక్కులు కలిగి ఉంటారు:**

- విద్యార్థి ప్రభుత్వం ఏర్పాటు మరియు నిర్వహిణ.
- విద్యార్థి ప్రభుత్వ సంస్థలలో స్థానాలు కోరడం మరియు నిర్వహించడం.
- వారు ఎన్నికైన సభ్యులుగా ఉంటే, ఈ సంస్థ యొక్క నియమిత షెడ్యూల్ సమావేశాలలో క్రమబద్ధంగా పాల్గొనడం.
- స్కూల్ పరిపాలన మరియు ఇతర సంబంధిత పక్షాల సహకారంతో చేసిన అన్ని నిర్ణయాల గురించి సెకండరీ స్కూల్ విద్యార్థి ప్రభుత్వంచే తెలియజేయబడడం.

**బాధ్యతలు - విద్యార్థులకు క్రింది బాధ్యతలు ఉన్నాయి:**

- విద్యార్థి ప్రభుత్వ సభ్యులుగా విద్యార్థుల సంస్థ ద్వారా వ్యక్తం చేయబడిన అవసరాలు మరియు ఆందోళనలను తెలియబరచడం.
- నేషనల్ మరియు స్టేట్ స్టూడెంట్ గవర్నమెంట్ అసోసియేషన్స్ మరియు ట్రాయ్ స్కూల్ డిస్ట్రిక్ట్ ద్వారా నిర్దేశించబడిన మార్గదర్శకాలకు కట్టుబడి ఉండాలి.
- ఇతర అభ్యర్థులను గౌరవిస్తూ, సానుకూల, పరిపక్వ పద్ధతిలో ఎన్నికల ప్రచారాలను నిర్వహించడం.
- సమావేశాల స్పాన్సర్‌కు తెలియజేయడం మరియు ఈ సమావేశాలలో హాజరు కావడం వలన తప్పిపోయిన అసైన్‌మెంటులను పూర్తి చేయడం.
- ఎన్నుకోబడిన స్థానములో పదివిలో ఉండగా, విద్యార్థులకు సానుకూల రోల్ మోడెల్ గా వ్యవహరించడం.

## విద్యార్థి దుస్తులు

**తాత్విక మూలం:**

విద్యార్థుల దుస్తుల వ్యక్తి యొక్క ఆరోగ్యం మరియు భద్రతకు దోహదం చేస్తుంది మరియు క్రమబద్ధమైన విద్యా ప్రక్రియను అంతరాయం కలిగించరాదు.

**హక్కులు -- విద్యార్థులు క్రిందివాటికి హక్కులు కలిగి ఉంటారు:**

- వారి వ్యక్తిత్వం, కుటుంబ నేపథ్యం మరియు ప్రత్యేక వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే పద్ధతిలో దుస్తులు ధరించడం.

**బాధ్యతలు - విద్యార్థులకు క్రింది బాధ్యతలు ఉన్నాయి:**

- విద్యా ప్రక్రియకు భంగం చేయని లేదా తాము లేదా ఇతరుల ఆరోగ్యం మరియు భద్రతకు అపాయం కలిగించని పద్ధతిలో దుస్తులు ధరించడం.
- అన్ని వేళలా బూట్లు మరియు చొక్కాలు ధరించి ఉండడం. మతపరమైన కారణాల మినహా, టోపీలు మరియు హెడ్‌వేర్ సాధారణ స్కూల్ గంటల సమయంలో ధరించరాదు.

పాఠశాలలు తమ భవనంలోని దుస్తుల నియమాల మార్గదర్శకాలను సవరించవచ్చని గుర్తించబడింది. దుస్తుల నియమాల యొక్క నిర్దిష్ట మార్గదర్శకాలు, భవనాలు, విద్యార్థి కరపుస్తకాలలో ప్రదర్శించబడతాయి మరియు స్కూల్ పాఠశాల వెబ్సైట్లలో ప్రచారం చేయబడతాయి (అదనపు సమాచారం కోసం అధ్యాయం 10 చూడండి).

## శోధన మరియు స్వాధీనం చేసుకోవడం

**తాత్విక మూలం:**

యు.ఎస్. రాజ్యాంగం యొక్క నాల్గవ సవరణ ద్వారా హామీ ఇచ్చినట్లుగా, అసమంజసమైన శోధన మరియు ఆస్తులను స్వాధీనం చేసుకోవడం నుండి విద్యార్థులు స్వేచ్ఛ పొంది ఉన్నారు. ఆరోగ్యం, భద్రత, మరియు ఇతరుల సంక్షేమమును రక్షించడానికి ఈ వ్యక్తిగత హక్కును సమతుల్యం చేయబలసినది స్కూల్ యొక్క బాధ్యత. చట్టం, విద్యార్థి ప్రవర్తనా నియమావళి లేదా బోర్డ్ విధానాల యొక్క ఉల్లంఘనగా విద్యార్థి సామగ్రి లేదా వస్తువులను కలిగి ఉన్నారని ఒక సహేతుకమైన అనుమానం ఉన్నప్పుడు వ్యక్తులను లేదా ఆస్తిని శోధించడానికి స్కూల్ అధికారులకు హక్కు ఉంటుంది.  విద్యార్థి లాకర్స్ స్కూల్ యొక్క ఆస్తి. స్కూల్

అధికారులు వాటిని ఏ సమయంలోనైనా పరిశీలించవచ్చునే అవగాహనతో, లాకర్లు విద్యార్థులకు రుణాలగా ఇవ్వబడతాయి.

**హక్కులు -- విద్యార్థులు క్రిందివాటికి హక్కులు కలిగి ఉంటారు:**

విద్యార్థి యొక్క ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలో తగని, చట్టవిరుద్ధమైన మరియు/లేదా అపాయకరమైన సామగ్రి లేదా వస్తువులను విద్యార్థి కలిగి ఉన్నట్లు మరియు/లేదా దాచిపెట్టినట్లు నమ్మడానికి సహేతుకమైన అనుమానం ప్రిన్సిపాల్ కు ఉన్నట్లయితే తప్ప, వారికి శారీరకంగా మరియు ఆస్తులు గోప్యంగా ఉంటుంది.

**బాధ్యతలు - విద్యార్థులకు క్రింది బాధ్యతలు ఉన్నాయి:**

అనుచితమైన, చట్టవిరుద్ధమైన లేదా విద్యార్థి కరపుస్తకం లేదా బోర్డ్ విధానాల ఉల్లంఘన లేదా విద్యా ప్రక్రియను అంతరాయం కలిగించే ఏదైనా వస్తువులను కలిగి ఉండడం, దాచడం లేదా స్కూల్ ఆస్తిపైకి తీసుకురావడం చేయరాదు.

## <u>పొగాకు వాడడం/ఎలక్ట్రానిక్ వేపర్ ఇన్‌హెలేషన్ సాధనాలు</u>

**తాత్విక మూలం:**

ధూమపానం మరియు ఆవిరి పీల్చడం పరికరాలు ఆరోగ్యానికి హానికరం మరియు, సాధనం లేదా దానిలోని వస్తువుల యొక్క స్వభావను బట్టి, చట్టవిరుద్ధం మరియు స్కూల్ పర్యావరణానికి తగినది కాదు.

**హక్కులు -- విద్యార్థులు క్రిందివాటికి హక్కులు కలిగి ఉంటారు:**

రాష్ట్ర చట్టం ప్రకారం స్కూల్ ప్రాంగణంలో పరిసర పొగ/ఆవిరి లేకుండా ఉండడం.

**బాధ్యతలు - విద్యార్థులకు క్రింది బాధ్యతలు ఉన్నాయి:**

స్కూల్ ప్రాంగణంలో లేదా విద్యాలయ సంబంధిత కార్యక్రమాలలో లేదా కార్యకలాపాలలో, అవి క్యాంపస్లో ఉండవచ్చు లేదా బయట ఉండఫచ్చు, పొగాకు ఉత్పత్తులను లేదా ఇ-సిగరెట్లను (అధ్యాయం 10 చూడండి) కలిగి ఉండకుండా లేదా ఉపయోగించకుండా ఉండడం. వీటిలో పొగాకు సంబంధిత ఉత్పత్తులు మరియు ఇన్హలేషన్ పరికరాల నుండి కలిగే ఆవిరి లో వినియోగించబడే వేపర్ ఆయిల్ కూడా ఉంటాయి.

## సాంకేతిక వనరులు

**తాత్విక మూలం:**

ట్రోయ్ స్కూల్ డిస్ట్రిక్ట్ విద్యార్థులు మరియు సిబ్బంది కోసం భోధనా ప్రక్రియలో ఉపయోగించడానికి అనేక రకాల సాంకేతిక వనరులను అందిస్తుంది. ఈ వనరులలో ఉన్నవి, అయితే వీటికే కానీ పరిమితం కాదు: డెస్క్టాప్, ల్యాప్టాప్ మరియు హ్యాండ్హెల్డ్ కంప్యూటర్లు, సాఫ్ట్వేర్, ప్రింటర్లు, ఇంటర్నెట్ మరియు డిస్ట్రిక్ట్ ఇంట్రానెట్ యాక్సెస్, వీడియో/వాయిస్/డేటా నెట్వర్కులు, ఆడియో మరియు వీడియో పరికరాలు మరియు కాపీ యంత్రాలు. డిస్ట్రిక్ట్ యొక్క లక్ష్యం ఈ వనరులను అత్యుత్తమ పనిచేసే విధంగా ఉంచడం ద్వారా బాధ్యతగా వనరులను పంచుకోవడం, ఆవిష్కరణ, మరియు సులభతరం చేయడం ద్వారా విద్యా శ్రేష్టతను ప్రోత్సహించడం.

**హక్కులు -- విద్యార్థులు క్రిందివాటికి హక్కులు కలిగి ఉంటారు:**

అవసరమైన పాఠ్య ప్రణాళికలో భాగంగా సాంకేతిక వనరులకు ప్రాప్యత. ఏదేమైనప్పటికీ, స్కూల్ చే అందించబడిన టెక్నాలజీని ఉపయోగించడం అనేది హక్కు లేని మరియు హామీ లేని సదుపాయం, మరియు అటువంటి యాక్సెస్ సూపరింటెండెంట్ లేదా నియామకుల అభీష్టానుసారం ఎప్పుడైనా ఉపసంహరించవచ్చు. డిస్ట్రిక్ట్ వారి గ్రేడ్ స్థాయికి లేదా కోర్సు పాఠ్యాంశానికి అనుగుణంగా డిస్ట్రిక్ట్ టెక్నాలజీని విద్యార్థులు యాక్సెస్ చేయగలరు, వారు జిల్లా యొక్క ప్రస్తుత టెక్నాలజీ ఆమోదయోగ్యమైన వాడుక విధానాన్ని అంగీకరించిన ఎడల.

**బాధ్యతలు - విద్యార్థులకు ఈ వనరులను తగిన విధంగా ఉపయోగించడానికి బాధ్యత ఉంది:**

1. స్కూల్ వనరులను తరగతి సమయములో విద్యా అవసరాలకు మాత్రమే ఉపయోగించుట.
2. కాపీరైట్ చట్టాలను గౌరవించడం.
3. సాంకేతిక వనరులను తొలగించడం, సవరించడం లేదా నాశనం చేయకుండా ఉండడం.
4. పాస్వర్డ్ లు రక్షించడం ద్వారా వ్యక్తిగత భద్రతను పాటించడం.
5. సిస్టమ్లకు అనధికార ప్రాప్యతను పొందడం లేదా ఇతర వినియోగదారుల డేటా ఫైళ్ళలో లేదా డైరెక్టరీల్లో చొరబడడం కోసం ప్రయత్నించడం చేయరాదు.
6. డిస్ట్రిక్ట్ యొక్క ఆమోదయోగ్యమైన వినియోగ విధానం యొక్క అన్ని నిబంధనలు మరియు షరతులను అనుసరించడం.

## ఆంబుడ్స్‌మాన్

**తాత్విక మూలం:**

హై స్కూల్ విద్యార్థులకు ఈ కరపుస్తకములో పేర్కొన్న విధంగా తమ హక్కులను వినియోగించడానికి, హై స్కూల్ స్థాయిలో ఉన్న ఆంబుడ్స్‌మాన్ అనే స్థానం ఉంటుంది.

ఒక హై స్కూల్ విద్యార్థి తనకు అన్యాయం జరిగిందని లేదా తను క్రమశిక్షణా-కాని విషయంలో తగిన ప్రక్రియ పాటించబడలేదని నమ్మినపుడు, విద్యార్థి ఫిర్యాదు ఫారమును దాఖలు చేయవచ్చు (అధ్యాయం 9 చూడండి). అయినప్పటికీ, లాంచనంగా ఫిర్యాదు ఫరమును ధాఖలు చేసే ముందు, విద్యార్థులు తమ ఫిర్యాదులను చర్చించడానికి మరియు సంబంధిత వ్యక్తి (ల) తో పరిష్కరించడానికి బాధ్యత వహిస్తారు. ఆంబుడ్స్‌మాన్‌ను సలహా కోసం పిలవవచ్చు, మరియు విద్యార్థి కోరుకుంటే, ఇరు పక్షాల మధ్య ఒక సమావేశంలో మధ్యవర్తిత్వం చేసుకోవడానికి సాహాయం కోరవచ్చు. ఆంబుడ్స్‌మాన్ యొక్క ప్రమేయమును ప్రారంభించవలసిన ది విద్యార్థి యొక్క బాధ్యత. లాంచనంగా ఫిర్యాదు దాఖలు చేయడానికి అవసరమైనప్పుడు, తగిన ప్రక్రియను అనుసరించడములో విద్యార్థికి సహాయపడటానికి ఆంబుడ్స్‌మాన్ అందుబాటులో ఉంటారు.

విద్యార్థి ప్రభుత్వం ఎంపికచేసిన ముగ్గురు విద్యార్థుల మరియు ప్రిన్సిపాల్ ఎంపిక ముగ్గురు అధ్యాపకలతో కూదిన ఒక కమిటి ప్రతి ఏటా ఆంబుడ్స్‌మాన్ ను ఎంపిక చేస్తుంది. టై వోట్ సందర్భంలో, విద్యార్థి ప్రభుత్వ స్పాన్సర్‌కు టై-బ్రేకింగ్ వోట్ను వేయడానికి బాధ్యతను ఇస్తారు.

Ombudsman స్వచ్ఛందంగాను మరియు వేతనం లేకుండా పని చేస్తారు మరియు వారు స్కూల్ భవనం లోపల ఒక ఉపాధ్యాయులుగా, కౌన్సిలర్‌గా లేదా ఇతర ఉద్యోగిగా ఉండాలి. భవనములోని ఉద్యోగి ఎవవ్వరూ ఆంబుడ్స్‌మాన్ గా ఉండడానికి ఇష్టకపడకపోతే, సమాజం లిని ఒక పౌరుడు లేదా మరొక భవనం నుండి స్కూల్ ఉద్యోగి ఆ స్థానమును నింపవచ్చు. ఆంబుడ్స్‌మాన్ ఒక న్యాయవాదిగా ఉండరాదు.

**హక్కులు -- విద్యార్థులు క్రిందివాటికి హక్కులు కలిగి ఉంటారు:**

1. విద్యార్థి అభ్యర్థన మేరకు, విద్యార్థి ఫిర్యాదులను చర్చించడానికి మరియు పరిష్కరించడానికి సహాయం చేసే ఒక ఆంబుడ్స్‌మాన్ యొక్క సలహాను పుచ్చుకోవడం.

2. కావాలనుకుంటే, విద్యార్థుల హక్కుల పాటించబడతున్నాయని మరియు సరైన విధానాలు అనుసరించబడతాయిని నిర్ధారించుకోవడం కొరకు అన్ని విచారణలోను ఆంబుడ్స్‌మాన్ ఉండేలా చూడడం.

**బాధ్యతలు - విద్యార్థులకు క్రింది బాధ్యతలు ఉన్నాయి:**

1. సరైన చర్య తీసుకోబడడానికి వీలుగా సమస్యను నిజాయితీగా వాస్వాలను ఆంబుడ్స్‌మాన్ కు చెప్పడం.
2. విచారణలకు ముందు సరైన విధానాలను అనుసరించడం మరియు విచారణ సమయంలో అప్రమత్తంగా ఉండడం మరియు మర్యాదపూర్వకంగా ఉండడం.

## <u>ఫిర్యాదులు</u>

**తాత్విక మూలం:**

విద్యార్థులు తమ ఫిర్యాదులను వ్యక్తం చేయడానికి మరియు పరిష్కరించడానికి వారికి అధికారిక మార్గాలను అందించే బాధ్యత స్కూల్ కు ఉంటుంది. ఒక

ఉల్లంఘన, ఒక అపార్థం, లేదా ఒక స్కూల్ విధానం లేదా నియంత్రణ యొక్క అసమానమైన వర్తింపు జరిగిందని ఒక విద్యార్థి చేసే ఆరోపణ. లేదా విద్యార్థి

అతను/ఆమె అన్యాయంగా నడపబడ్డారని లేదా ఒక క్రమశిక్షణ-కాని విషయములో తగిన ప్రక్రియ తిరస్కరించబడినట్లు భావిస్తే. క్రమశిక్షణా విషయాలలో, అప్పీల్ ప్రక్రియ (పేజీ 54) ఉపయోగించబడుతుంది.

ముందటి పేరాలో వివరించినట్లు, ఒక విద్యార్థి తనకు అన్యాయం జరిగిందని భావించినప్పుడు, ఫిర్యాదు దాఖలు చేయవచ్చు.

**హక్కులు -- విద్యార్థులు క్రిందివాటికి హక్కులు కలిగి ఉంటారు:**

వారి ఫిర్యాదులను వ్యక్తం చేయడానికి మరియు పరిష్కరించడానికి నిర్ధిష్ట కమ్యూనికేషన్ మార్గాలు, సమయపాలన, మరియు అప్పీల్ పద్ధతిని పేర్కొంటూ ఒక విధానము అందించబడాలి.

**బాధ్యతలు - విద్యార్థులకు క్రింది బాధ్యతలు ఉన్నాయి:**

- విచారణ ప్రక్రియను ఉపయోగించే ముందు సంబంధిత వ్యక్తి (లు) వారి ఫిర్యాదులను పరిష్కరించడానికి మరియు చర్చించడానికి ప్రయత్నిస్తారు.
- ఫిర్యాదులు స్పష్టంగా చెప్పండి, ఫిర్యాదును పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన ప్రక్రియను అనుసరించండి, మరియు ఫలితంగా తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉండండి.
- విద్యార్థి ప్రభుత్వ ప్రతినిధులకు ఫిర్యాదు విధానం గురించి ఆందోళనను వ్యక్తం చేయుట.

# అధ్యాయం 2

## స్కూల్ హాజరు

ట్రాయ్ స్కూల్ డిస్ట్రిక్ లో నమోదు చేసుకున్న విద్యార్థులందరూ వారు ఎన్ రోల్ చేసుకున్న తరగతులు మరియు కార్యకలాపాలకి హాజరు కావాలి.

అదనంగా, సవరించిన స్కూల్ కోడ్ (380.1561) పేర్కొన్న ప్రకారం"... ఈ రాష్ట్రంలో ఆరేళ్ల వయసులో సంతానం కలిగిన ప్రతి పేరంట్, సంరక్షకుడు లేదా ఆ సంతానం **మీద నియంత్రణ మరియు హక్కు కలిగిన వ్యక్తి ఆ సంతానానికి** పదహారో పుట్టినరోజ వచ్చే వరకు పూర్తి స్కూల్ సంవత్సరంలో ఆ సంతానాన్ని పబ్లిక్ స్కూల్ కి పంపాలి. విద్యార్థి నమోదు చేసుకున్న స్కూల్ డిస్ట్రిక్ ద్వారా నిర్ణయించబడిన మేరకు స్కూల్ సంవత్సరంలో క్రమం తప్పని మరియు నిరంతర హాజరుని ఆ విద్యార్థి నమోదు చేయాలి.

వ్యక్తిగత ఆరోగ్య సమస్యలు లేదా కుటుంబంలో ఎవరైనా మరణించినప్పుడు విద్యార్థికి హాజరు నుంచి మినహాయింపు లభిస్తుంది. అయితే, కొన్ని సమయాల్లో ఇతర కారణాలకీ మినహాయింపులు లభిస్తాయి. నిర్ణీత సమయం పాటు గైర్హాజరు కావాల్సి ఉంటుందని విద్యార్థికి ముందే తెలిస్తే, అతను/ఆమె కనీసం ఒక వారం ముందుగానే కార్యాలయంలో సంప్రదించాల్సి ఉంటుంది. వీలైన పక్షంలో, మెడికల్ మరియు డెంటల్ ఆపాయింట్మెంట్లు స్కూల్ గంటల తర్వాత ఉండేలా చూసుకోవాలి.

ఎవరైనా విద్యార్థి స్కూల్ కి గైర్హాజరైనప్పుడు, అతను/ఆమె తల్లితండ్రులు ఖచ్చితంగా వ్యక్తిగత బిల్డింగ్ హాజరు విధానం మరియు ప్రక్రియ అనుసరించాలి. హైస్కూల్ స్థాయిలో, విద్యార్థి గైర్హాజరైన రోజ ఇరవై నాలుగు గంటల లోపల తల్లితండ్రులు తప్పనిసరిగా అటెండెన్స్ ఆఫీసుకి ఫోన్ చేయాలి.

**గైర్హాజరీ ఏదైనప్పటికీ, అది నేర్చుకునే అనుభవంతో పాటు విద్యార్థి విద్యా ప్రదర్శన మీద కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. అసైన్ మెంట్లని సర్దుబాటు చేసుకోవడం కోసం టీచర్లని అడగడం విద్యార్థి బాధ్యత.**

అనుమతితో గైర్హాజరైన విద్యార్థికి తప్పిపోయిన పని పూర్తి చేయడానికి మరియు దానికి క్రెడిట్ స్వీకరించడానికి హక్కు ఉంటుంది. తరగతి చర్చలు మరియు కార్యకలాపాలు డూప్లికేట్ చేసే అవకాశం లేదు. అనుమతితో గైర్హాజరు పూర్తయిన తర్వాత, ఆ సమయంలో పనిని వెంటనే పూర్తి చేయాలి. పని పూర్తి చేయడానికి విద్యార్థులకి ప్రతి **గైర్హాజరు** రోజుకి ఒక రోజు ఇవ్వబడుతుంది. టెస్టులు మరియు క్విజ్ లు ఇందులో భాగంగానే ఉంటాయి. అవసరమైన పనులన్నీ అడిగి మరీ పూర్తిచేయడం విద్యార్థి బాధ్యత. గైర్హాజరుకి ముందు విద్యార్థికి ఇచ్చిన అసైన్ మెంట్లని అతను/ఆమె తిరిగి ఇవ్వడానికి సమయం ఇవ్వబడుతుంది. ఇచ్చిన సమయం చివర్లో, విద్యార్థి చెప్పే కారణం సహేతుకంగా ఉంటే, ఇచ్చిన సమయాన్ని ప్రిన్సిపల్ పొడిగించే అవకాశం ఉంది.

**స్కూల్ భవనంలోకి ప్రారంభంలో రావడం లేదా చివర్లో వెళ్లడం మినహాయించి, ఆ మధ్యలో బయటకు వెళ్లి రావాలంటే విద్యార్థి తప్పనిసరిగా సంబంధిత ఆఫీసులో "సైన్ ఇన్" లేదా "సైన్ ఔట్" చేయాలి.** విద్యార్థి ఎప్పుడైనా ఆలస్యంగా వస్తే, అతను/ఆమె తన క్లాస్ రూమ్ లో ప్రవేశించడానికి అడ్మిటెన్స్ స్లిప్ ఇవ్వబడుతుంది లేదా విద్యార్థి సైనింగ్ ఔట్ చేసినప్పుడు భవనం దాటి వెళ్లడానికి అతను/ఆమెకి అనుమతి ఇవ్వబడుతుంది.

స్కూల్-ప్రాయోజిత కార్యక్రమాలకి గైర్హాజరు పరిగణనలోకి తీసుకోబడదు. దీనిలో ఫీల్డ్ ట్రిప్పులు, అథ్లెటిక్ ట్రిప్‌లు, కౌన్సిలర్ అపాయింట్‌మెంట్‌లు, విద్యార్థి ప్రభుత్వ సమావేశాలు మొదలైనవి ఉంటాయి. విద్యార్థి ఏదైనా స్కూల్-ప్రాయోజిత కార్యక్రమానికి హాజరైనప్పుడు దానికి ముందు ఇచ్చిన పని విద్యార్థి మళ్లీ స్కూల్ కి వచ్చిన రోజు చేయాల్సి ఉంటుంది. స్కూల్-ప్రాయోజిత కార్యక్రమానికి గైర్హాజరైనప్పుడు, గైర్హాజరుకి సమానమైన రోజులని మిస్ అయిన పనికి ఇచ్చే రోజుల నుంచి కోల్పోవాల్సి ఉంటుంది. మిస్సైన పనిని తగిన సమయంలో పూర్తి చేయడానికి వీలుగా ట్రోయ్ స్కూల్ డిస్ట్రిక్ సిబ్బంది మరియు విద్యార్థులు కలసి పనిచేసేలా ప్రోత్సహించబడుతారు. తద్వారా, స్కూల్-ప్రాయోజిత కార్యకమం కోసం తరగతి/స్కూల్ కి గైర్హాజరు కావడం విద్యార్థి మీద మితిమీరిన ఒత్తిడి పెంచే పరిస్థితి ఉండదు. విద్యార్థికి ఇచ్చిన పని విద్యార్థి అనవసరమైన ఒత్తిడికి గురికావడం లేదా విద్యార్థికి హానిచేసే విధంగా లేకుండా సులభంగా పూర్తి కావడం కోసం విద్యార్థులు మరియు వారి తల్లితండ్రులతో కలసి ఉత్పాదక రీతిలో పనిచేసేలా టీచర్లకి ప్రోత్సాహం ఇవ్వబడుతుంది.

స్కూల్ డిస్ట్రిక్ పరిధి దాటిన మరో స్కూల్ కి విద్యార్థి వెళ్తున్నప్పుడు, అతను/ఆమె హాజరు చివరి రోజుని ముందుగా లేదా ఆరోజు ఆఫీసులో సరిచూసుకోవాలి.

# ఫిలాసఫీ

విద్యార్థి హాజరు విషయంలో డిస్ట్రిక్ ఉద్దేశం క్రమం తప్పని హాజరు చాలా ముఖ్యం అని తెలియజెప్పడమే. తరగతికి హజరు కావడం మరియు నిర్ణీత సమాయానికి తరగతిలో ఉండడం విద్యార్థుల బాధ్యత. విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతిగదికి హాజరు కావడాన్ని తల్లితండ్రులు మరియు స్కూల్ సిబ్బంది తప్పక ప్రోత్సహించాలి. క్రమం తప్పకుండా తరగతికి హాజరుకావడం మరియు విద్యా కార్యక్రమానికి పూర్తిగా కట్టుబడి ఉండడం ద్వారా విద్యార్థి ఆశించిన విద్యా ప్రయోజనాలు అందుకోగలడు.

విద్యార్థి సరిగా స్కూలుకి హాజరుకాకపోతే ఆ విషయం తల్లితండ్రులకి తెలియజేయబడుతుంది. విద్యార్థుల అవసరాలు మరియు అభిరుచులని గుర్తించే సూచన కార్యక్రమాల్లోకి విద్యార్థులని ప్రత్యేక అవసరాలతో మళ్లించే క్రమంలో అవసరమైన పక్షంలో కౌన్సిలింగ్ సేవలని కూడా స్కూల్ అందిస్తుంది. స్కూల్ హాజరు విషయంలో విఫలమైన వారిని విధి నిర్వహణ నుంచి తప్పించుకొనట్టుగా రెఫరల్ చేయడం మరియు/లేదా నిర్లక్ష్యం పేరుతో డిపార్ట్మెంటల్ ఆఫ్ హెల్త్ మరియు హ్యూమన్ సర్వీసులకి రెఫరల్ చేయడం జరుగుతుందని దయచేసి సూచించడమైనది.

# పద్ధతులు - ఎలిమెంటరీ & మిడిల్ స్కూల్

మితిమీరిన క్షమార్హం కాని గైర్హాజరు లేదా ఆలస్యం రూపంలో విద్యార్థి విధి నిర్వహణ నుంచి తప్పించుకోవడానికి సంబంధించి ఎలిమెంటరీ మరియు మిడిల్ స్కూల్ పద్ధతులు రూపొందిస్తుంది. విద్యార్థి కోసం సమర్థవంతమైన క్రమశిక్షణ పరిణామాల (పునరుద్ధరణ పద్ధతులు, నిలుపుదల, సస్పెన్షన్లు, మొదలైనవి.)కి సంబంధించి ఏదైనా హాజరు విధానాలు ఉంటే వాటి గురించి విద్యార్థులు మరియు తల్లితండ్రులకి ప్రతి సంవత్సరం ప్రారంభంలోనే తెలియజేయబడుతుంది.

**<u>ఆలస్యం (మిడిల్ స్కూల్)</u>** - తరగతి ప్రారంభాన్ని సూచిస్తూ బెల్ మోగే సమయానికి విద్యార్థి అతను/ఆమె స్థానంలో లేకపోతే ఆ విద్యార్థి ఆలస్యమైనట్టు

పరిగణించబడుతుంది. సుదీర్ఘ ఆలస్యం అనేది తల్లితండ్రులతో సమావేశం, నిలుపుదల లేదా సస్పెన్షన్ కి దారితీయవచ్చు. ఆలస్యం విధానం క్రింది విధంగా ఉంటుంది: విద్యార్థి 4వ సారి ఆలస్యమైనప్పుడు ఆ విషయం విద్యార్థికి తెలియజేస్తారు. 5వ మరియు 6వ సారి ఆలస్యమైనప్పుడు ఆ విషయం తల్లితండ్రులకి తెలియజేస్తారు, స్కూల్ ప్రారంభంలో లేదా తరువాత విద్యార్థిని నిలుపుదల చేస్తారు. విద్యార్థి 7వ సారి లేదా ఆ తర్వాత కూడా ఆలస్యం చేస్తే, అడ్మినిస్ట్రేటివ్ విచక్షణ మేరకు ప్రగతిశీల క్రమశిక్షణ పేరుతో స్కూల్ నుంచి సస్పెన్షన్ వరకు ఎలాంటి నిర్ణయమైనా తీసుకోవచ్చు. ఒక విద్యార్థి ఆలస్యానికి కారణం ఉందని మిడిల్ స్కూల్ అడ్మినిస్ట్రేటర్లు భావించినప్పుడు ఈ ప్రక్రియల నుంచి ఉపశమనం కలిగించే అవకాశం ఉంది.

# పద్ధతులు - హై స్కూల్

గ్రాడ్యుయేషన్ కోసం క్రెడిట్-సంబంధిత కోర్సుల్లో హాజరు కూడా ముఖ్యం కాబట్టి, ట్రోయ్స్ హై స్కూల్ విద్యార్థుల విషయంలో స్థిరమైన హాజరు పద్ధతులు అమలు చేయబడుతాయి. స్టేట్ ఆఫ్ మిచిగన్ మెరిట్ కరికులమ్ మరియు ట్రోయ్ స్కూల్ డిస్ట్రిక్ యొక్క గ్రాడుయేషన్ అవసరాలని విజయవంతంగా అందుకోవడంలో భాగంగా విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతికి హాజరు కావాలి.

<u>**ఆలస్యం**</u> - విద్యార్థులు క్రమం తప్పకుండా నిర్ణీత సమయానికి తరగతిలో ఉండేలా ప్రోత్సహించడం జరుగుతుంది. తరగతి మొదలైన **ఐదు** నిమిషాల తర్వాత వచ్చే విద్యార్థులు తరగతికి ఆలస్యంగా వచ్చినట్టు గుర్తించబడుతారు. **ఐదు** నిమిషాల కంటే ఎక్కువ ఆలస్యంగా వచ్చిన విద్యార్థులు గైర్హాజరీగా పరిగణించబడుతారు. విద్యార్థులు ప్రతి తరగతికి ప్రతి సెకండరీ మార్కింగ్ పీరియడ్ కి జరిమానా లేకుండా 3సార్లు అనుమతించబడుతారు. ఏదైనా నిర్ధిష్ట తరగతికి మళ్లీ మళ్లీ ఆలస్యమవుతుంటే తక్షణం నిలుపుదల నిర్ణయం తీసుకోబడుతుంది. అదే తరగతికి మళ్లీ మళ్లీ ఆలస్యం కొనసాగితే, అదనపు నిలుపుదల జారీ చేయడం లేదా విద్యార్థి సస్పెన్షన్ కి దారితీయవచ్చు.

<u>**గైర్హాజరు**</u> - క్రమం తప్పకుండా తరగతికి హాజరయ్యేలా విద్యార్థులు ప్రోత్సహించబడుతారు. అనుమతించిన మరియు అనుమతి తీసుకోని గైర్హాజర్లు రెండూ కలిపి ప్రతి తరగతికి, ప్రతి సెమిస్టర్ కి <u>9 గైర్హాజర్ల వరకు జరిమానా లేకుండా విద్యార్థులు అనుమతించబడుతారు</u>. తప్పనిసరిగా కోర్టుకి వెళ్లాల్సి ఉండడం,

దీర్ఘకాలిక/సీరియస్ ఆనారోగ్యం, మతపరమైన సెలవు, స్కూల్ సస్పెన్షన్, కుటుంబంలో ఎవరైనా మరణించడం, స్కూల్-ప్రాయోజిత ట్రిప్/కార్యక్రమం, లేదా బిల్డింగ్ అడ్మినిస్ట్రేటర్ ఆమోదం కలిగిన ఇతర కారణాలతో జరిగే గైర్హాజరీని ఈ విధానం నుంచి మినహాయించే అవకాశం ఉంది. హాజరు రికార్డులు ఖచ్చితత్వంతో ఉండేలా చూసుకోవడం కోసం విద్యార్థులు వారికి కేటాయించిన బిల్డింగ్ అడ్మినిస్ట్రేటర్ తో కలసి పనిచేయాలి. గైర్హాజరీ స్వభావం గురించి స్కూల్ కి తెలియజేయడం మరియు ప్రత్యేక స్వభావం కలిగిన గైర్హాజరీకి సంబంధించిన అవసరమైన పత్రాలు అందజేయాల్సిన బాధ్యత విద్యార్థి కలిగి ఉంటాడు. అదిమాత్రమే కాకుండా, క్రింది విధమైన గైర్హాజరీకి సంబంధించి దానిని ప్రత్యేక గైర్హాజరీగా నిరూపించే పత్రాలని విద్యార్థి సకాలంలో స్కూల్ అడ్మినిస్ట్రేటర్ కి అందించాల్సి ఉంటుంది.

ఏదైనా గైర్హాజరు ఆమోదం పొందాలంటే, ఆ గైర్హాజరు జరిగిన 24 గంటల లోపల తల్లితండ్రులు అటెండెన్స్ ఆఫీసుకి ఫోన్ చేసి ఆ విషయం తెలియజేయాలి. కుటుంబ ప్రయాణాలు లేదా దీర్ఘ-కాల గైర్హాజరుకి సంబంధించి మొదటి గైర్హాజరుకి ఒక వారం ముందే తప్పక ఏర్పాటు చేసుకోవాలి, దీనికోసం ప్రతి స్కూల్ ప్రధాన ఆఫీసులో లభించే ఎక్స్ టెండెడ్ ఆబ్సెన్స్ ఫామ్ ని సమర్పించాలి. దీనివల్ల విద్యార్థులు వీలైన పక్షంలో గైర్హాజరు రోజులకి సంబంధించిన అసైన్మెంట్లు ముందుగానే అందుకోవచ్చు మరియు స్కూల్ నుంచి దూరంగా ఉండే కాలం పొడిగించబడితే ఆ విషయం స్కూల్ కి తెలియజేయవచ్చు.

ఏదైనా సెమిస్టర్ లో విద్యార్థుల హాజరు స్థితి 5,7 మరియు 9 గైర్హాజరు పాయింట్ వద్ద ఆటోమేటిక్ గా ఆ విషయం విద్యార్థులకి తెలియజేయబడుతుంది. కోర్సు పేరు, మొత్తం గైర్హాజర్ల సంఖ్య, ప్రతి గైర్హాజరుకి సంబంధించి అది ఆమోదించినదా లేదా ఆమోదం లేనిదా అనేది వివరిస్తూ, హైస్కూల్ ద్వారా లెటర్లు జారీచేయబడుతాయి.

ప్రతి తరగతిలో, ప్రతి సెమిస్టర్ కి సంబంధించి 10 లేదా అంతకంటే ఎక్కువ రోజులు గైర్హాజరైన విద్యార్థులు కోర్సులో ఎన్ రోల్ మెంట్ కి క్రెడిట్ అందుకోలేరు. కోర్సు చివర్లో పాస్ అయితే, సెమిస్టర్ ముగింపులో విద్యార్థి 'H' మార్క్ (నో క్రెడిట్-నో గ్రేడ్) అందుకుంటాడు. పాస్ కాకపోతే, విద్యార్థి ఫెయిల్ మార్క్ అందుకుంటాడు. రెండు సందర్భాల్లోనూ, కోర్సుకి సంబంధించి క్రెడిట్ సంపాదించడం కోసం విద్యార్థులు మళ్లీ కోర్సు తీసుకోవడంతో పాటు అకడమిక్ అవసరాలని సంతృప్తి పరచాలి. సెమిస్టర్ కి సంబంధించిన రిమైండర్ కోసం విద్యార్థి అదే తరగతిలో ఉంచబడుతాడు. క్లాస్ కి

సంబంధించిన రిమైండర్ సమయంలో, విద్యార్థి హాజరు సమస్యలు కొనసాగిన పక్షంలో లేదా ఆటంకాలు ఏర్పడితే, ప్రవర్తనా నియమావళిలోని అధ్యాయం 10లో పేర్కొన్న పద్ధతుల ప్రకారం, ఆ విద్యార్థి విషయంలో క్రమశిక్షణ చర్యలు తీసుకోబడుతాయి.

హాజరు లేదా హాజరుకి సంబంధించిన సవాళ్ల కారణంగా ఏర్పడిన ఇతర పరిణామాల వల్ల ఏర్పడిన క్రెడిట్ నష్టాన్ని బిల్డింగ్ ప్రిన్సిపల్ వద్ద అప్పీలు చేయబడవచ్చు. హాజరు సంబంధిత అన్ని అంశాల్లో ప్రిన్సిపల్ నిర్ణయమే అంతిమం.

# అధ్యాయం 3

## నియమాలు మరియు నిబంధనలు స్కూల్ బస్ రైడర్ల కోసం

క్రింద పేర్కొన్న స్కూల్ బస్ నియమాలని తెలుసుకోవడం మరియు గౌరవించడం విద్యార్థులు మరియు తల్లితండ్రుల బాధ్యత. ఉల్లంఘనలు కొనసాగితే స్కూల్ బస్ వినియోగం నుంచి సస్పెన్షన్ తప్పదు. విద్యార్థి స్కూల్ బస్సులో ప్రయాణిస్తున్నప్పుడు విద్యార్థి ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుంది.

### నియమాలు మరియు నిబంధనలు:

1. విద్యార్థి బస్సులో ప్రయాణిస్తున్నప్పుడు, బస్ స్టాప్ వద్ద ఉన్నప్పుడు, లేదా ఇతర ఏదైనా సహ-పాఠ్యాంశ స్కూల్-ప్రాయోజిక కార్యక్రమంలో పాల్గొంటున్న సమయంలో కూడా నిరంతర స్కూల్ రోజ క్రమశిక్షణ పద్ధతులనే విద్యార్థి పాటించాల్సి ఉంటుంది.
2. బస్సు కోసం నిరీక్షిస్తున్న సమయంలో, కాలిబాట అంచుకి అవతలే ఉండాలి.
3. నిర్ణీత స్టాపుల్లో మాత్రమే బస్సు ఎక్కడం మరియు దిగడం చేయాలి.
4. బస్సులో మొదటగా ఎక్కినవారు నేరుగా వెనక్కి వెళ్లాలి.
5. పుస్తకాలు, బ్యాండ్ పరికరాల కోసం కేటాయించిన సీటు ముందు భాగం శుభ్రంగా ఉండాలి.
6. విద్యార్థుల శరీరం పూర్తిగా బస్సులోనే ఉండాలి.
7. బస్సు ప్రయాణంలో ఉన్నప్పుడు అందరూ సీట్లలోనే ఉండాలి.
8. బస్సులో అనవసరంగా గట్టిగా మాట్లాడడం, అశ్లీలమైన మరియు తగని భాష నిషేధించబడింది.
9. బస్సులో ఉపకరణాలని విద్యార్థులు పాడు చేయకూడదు.
10. విద్యార్థులు బస్సులో ఉన్నప్పుడు ఏదీ తినకూడదు.

11. పొగతాగడం, అగ్గిపుల్లలు వెలిగించడం, ఇ-సిగరెట్లు ఉపయోగించడం మొదలైనవి బస్సులో లేదా బస్సు సమీపంలో అనుమతించబడవు.
12. జంతువులు మరియు/లేదా పెంపుడు జంతువులకి బస్సులోకి అనుమతి లేదు.
13. బస్సులో పెర్ఫ్యూమ్, డియోడిరెంట్, లేదా హెయిర్ స్ప్రే లాంటివి చల్లడం లేదా ఉపయోగించడం నిషేధించడమైనది.
14. డ్రైవర్ ప్రాథమిక విధి నుంచి అతను/ఆమె దృష్టి మరల్చేలా చేసే మరియు ఆ కారణంగా ఇతర ప్రయాణీకుల భద్రతని ప్రమాదంలోకి నెట్టే ఎలాంటి చర్యనైనా నిషేధించడమైనది.
15. ఎవరైనా విద్యార్థికి నిర్దిష్ట బస్ కేటాయించనప్పుడు, అడ్మినిస్ట్రేటివ్ నుంచి ముందస్తు అనుమతి లేకుండా విద్యార్థి బస్సు ఎక్కడం లేదా ప్రయాణించడం కుదరదు.

## <u>బాధ్యతలు:</u>

1. ఉదయం పిక్-అప్ సమయానికి ఐదు నిమిషాల ముందు బస్ స్టాప్ లో ఉండాలి మరియు స్కూల్ నుంచి ఇంటికి వెళ్లే సమయంలో నిర్ణీత సమయానికి బస్ దగ్గర ఉండాలి.
2. బస్ స్టాప్ దగ్గర్లోని ప్రైవేట్ ఆస్తి పట్ల గౌరవం ప్రదర్శించాలి.
3. అన్నివేళలా బస్సు ఉపకరణాలని క్రమబద్ధంగా ఉపయోగించాలి. ఉపకరణాలని డ్యామేజ్ చేసిన విద్యార్థులు వాటి స్థానంలో కొత్తవి అమర్చడం మరియు/లేదా పునరుద్ధరించడం/మరమత్తు చేయించాల్సి ఉంటుంది.
4. మీ బస్సులో ప్రయాణాన్ని సగర్వంగా భావించండి. బస్సుని పరిశుభ్రంగా ఉంచడంలో సాయపడండి.
5. బస్సు డ్రైవర్ చేసే ఆమోదయోగ్యమైన అభ్యర్థనలకు అనుకూలంగా స్పందించండి.
6. క్రింది భద్రతా నిబంధనలు మరియు విద్యార్థి బాధ్యతలు తెలుసుకోండి.

## <u>క్రమశిక్షణ పద్ధతి:</u>

**మొదటి అడ్మినిస్ట్రేటివ్ కాంటాక్ట్** (కింది వాటిలో ఒకటి లేదా ఎక్కువ):

1. పేరెంట్ నోటిఫికేషన్

2. మందలించడం
3. పది స్కూల్ రోజుల వరకు బస్ వినియోగం నుంచి సస్పెన్షన్

**రెండవ అడ్మినిస్ట్రేటివ్ కాంటాక్ట్** (కింది వాటిలో ఒకటి లేదా ఎక్కువ):

1. పేరెంట్ నోటిఫికేషన్
2. మందలించడం
3. పది స్కూల్ రోజుల వరకు బస్ వినియోగం నుంచి సస్పెన్షన్

**తదుపరి అడ్మినిస్ట్రేటివ్ కాంటాక్ట్** (కింది వాటిలో ఒకటి లేదా ఎక్కువ):

1. పేరెంట్ నోటిఫికేషన్
2. మందలించడం
3. బస్ వినియోగం నుంచి సస్పెన్షన్

**బస్సు సౌకర్యాల వినియోగం నుంచి సస్పెండ్ చేసిన అన్ని కేసుల్లో, ఆ విషయాన్ని తల్లితండ్రులకి టెలిఫోన్ ద్వారా తెలియజేస్తారు మరియు సస్పెన్షన్ రాతపూర్వక నోటిషికేషన్ని రెండు స్కూల్ రోజుల్లో ఇంటికి పంపుతారు.**

**బస్సు వినియోగం నుంచి సస్పెండ్లో ఉన్న కాలంలో, విద్యార్థిని స్కూల్ తీసుకురావడం మరియు స్కూల్ నుంచి తీసుకెళ్లడం తల్లితండ్రుల బాధ్యత.**

# అధ్యాయం 4

## నియమాలు మరియు నిబంధనలు విద్యార్థి డ్రైవర్లు

స్కూల్ కి రావడం మరియు వెళ్లడం విద్యార్థుల ప్రత్యేక హక్కుగా పరిగణించబడుతుంది. విద్యార్థి డ్రైవర్లని ప్రభావితం చేసే నిబంధనలని తెలుసుకోవడం మరియు గౌరవించడం విద్యార్థులు మరియు వారి తల్లితండ్రుల బాధ్యత. పార్కింగ్ నియంత్రణలు కఠినంగా అమలుచేయబడుతాయి. క్రింది నియంత్రణల ఉల్లంఘణలు జరిగిన సమయంలో, డ్రైవింగ్ హక్కుల సస్పెన్షన్, ట్రోయ్ పోలీస్ డిపార్ట్మెంట్ ద్వారా పార్కింగ్ టికెట్ల జారీ, వాహనాలను ఆధీనంలోకి తీసుకోవడం మరియు/లేదా డ్రైవింగ్ హక్కుల సస్పెన్షన్ లాంటివి చేపట్టే అవకాశం ఉంది. విద్యార్థి డ్రైవర్లు పాల్గొనే స్కూల్-సంబంధిత కార్యకలాపాల (క్షేత్ర పర్యటనలు, స్కూల్ పనివేళల్లో ప్రయాణాలు, మొదలైనవి) సమయంలో విద్యార్థి ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుంది.

ప్రతి సంవత్సరం, విద్యార్థి డ్రైవర్లు తప్పనిసరిగా వాహన నమోదు కార్డులు పూర్తి చేయాలి మరియు స్కూల్ లోపలకి తీసుకొచ్చే ప్రతి వాహనానికి ఫీజ సమర్పించాలి. పార్కింగ్ ట్యాగ్ కొనుగోలు కోసం విద్యార్థులు తప్పనిసరిగా చెల్లుబాటయ్యే డ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండాలి.  క్యాంపస్ లో పార్క్ చేసే అన్ని వాహనాలకి వాహన రిజిస్ట్రేషన్ ఆధారం మరియు ఇన్సూరెన్స్ అవసరం.

## నియమాలు మరియు నిబంధనలు:

1. స్కూల్ లోపలకి తీసుకొచ్చే ఏదైనా మరియు అన్ని వాహనాలను విద్యార్థులు తప్పనిసరిగా నమోదు చేయాలి. ప్రతి వాహన పార్కింగ్ రుసుము మదింపు చేయబడుతుంది, మరియు పార్కింగ్ గుర్తింపు ట్యాగ్ జారీచేయబడుతుంది. పార్కింగ్ ఐడెంటిఫికేషన్ ట్యాగులు బదిలీ చేయడం వీలుకాదు. ఏదైనా కారణం చేత ట్యాగ్ రీప్లేస్మెంట్ చేసుకోవాలంటే దానికి ఫీజ చెల్లించాలి.

2. అన్ని వాహనాలు స్కూల్ గ్రౌండ్స్ లో నిర్ధేశిత ప్రదేశంలో పార్క్ చేయాలి మరియు సరైన ఐడెంటిఫికేషన్ ప్రదర్శించబడాలి. పార్కింగ్ ఐడెంటిఫికేన్ ట్యాగుల దుర్వినియోగం అనేది డ్రైవింగ్ హక్కుల నష్టం లేదా ఇతర క్రమశిక్షణ చర్యలకి దారితీయవచ్చు.
3. విద్యార్థులందరూ తప్పనిసరిగా లైెసెన్స్ మరియు ఇన్సూరెన్స్ కవర్ కలిగి ఉండాలి. వాహనం లేదా దాని సంబంధిత అంశాలకి ట్రోయ్ స్కూల్ డిస్ట్రిక్ బాధ్యత వహించదు.
4. వాహనం పార్క్ చేసిన తర్వాత ఎక్కువసేపు అక్కడే ఉండడం లేదా వాహనం దగ్గరికి మళ్లీ వెళ్లడానికి విద్యార్థులు అనుమతించబడరు.
5. స్కూల్ ఆవరణలో వేగం గంటకు పదిహేను మైళ్లకి మించి ఉండరాదు. టైర్లు శబ్దం చేయడం, డోనట్, అంచులు దాటి వెళ్లడం, మొదలైన నిర్లక్ష్యపు డ్రైవింగ్ పద్ధతులు అనుమతించబడవు.
6. పుస్తకాలు లేదా దుస్తుల కోసం వాహనాలని లాకర్లు లాగా ఉపయోగించరాదు. స్కూల్ అడ్మినిస్ట్రేటర్ లేదా సంబంధిత అధికారి నుంచి రాతపూర్వక అనుమతి లేకుండా స్కూల్ రోజులో విద్యార్థులు పార్కింగ్ ప్రదేశంలో ఉండడం అనుమతించబడదు.
7. పేవ్ మెంట్ గుర్తులకి అనుగుణంగానే వాహనాలు పార్క్ చేయాలి.
8. భోజన విరామ సమయంలో, విద్యార్థులు వాహనాల దగ్గరికి వెళ్లడం అనుమతించబడదు. ఓటీసీ, కో-ఆప్ లాంటి చట్టబద్ధమైన మార్గంలో స్కూల్ వదలి వెళ్లే విద్యార్థులు ఇతర విద్యార్థులని వారి వెంట తీసుకెళ్లకూడదు.
9. డ్రగ్స్, ఆల్కహాల్, దొంగిలించిన వస్తువులు లేదా చట్టబద్ధంగా లేదా ఈ హ్యాండ్ బుక్ పేర్కొన్న నిషేధించబడిన ఇతర వస్తువులు వాహనంలో ఉన్నట్టు సముచిత అనుమానం కలిగినప్పుడు విద్యార్థుల వాహనాలని శోధించే అవకాశం ఉంది.
10. రెండు హై స్కూల్స్ లోని విద్యార్థులందరికీ బస్ రవాణా అందించబడుతుంది. బిల్డింగ్ అడ్మినిస్ట్రేషన్ నుంచి ప్రత్యేక అనుమతితో ట్రోయ్ హై స్కూల్ మరియు ఏథెన్స్ హై స్కూల్ మధ్య ప్రయాణానికి విద్యార్థులు అనుమతించబడుతారు.
11. 1వ గంటలో అత్యధిక అలస్యం అనేది డ్రైవింగ్ హక్కుల నష్టానికి దారితీయవచ్చు.
12. డ్రైవింగ్ హక్కుల నష్టం సమయంలో పార్కింగ్ రుసుము తిరిగి ఇవ్వబడదు.

13. స్కూల్ ఆవరణలోకి ప్రవేశించడం మరియు నిష్క్రమించడం చేసే సమయంలో, విద్యార్థులు అక్కడి ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి. బిల్డింగ్ అడ్మినిస్ట్రేటర్ ప్రత్యేకించి అనుమతించిన సమయంలో మినహా మిగిలిన సమయాల్లో నిర్దేశిత విద్యార్థి ప్రదేశాల్లోనే వాహనాలు పార్కింగ్ చేయాలి.

## క్రమశిక్షణ పద్ధతి:

**మొదటి అడ్మినిస్ట్రేటివ్ కాంటాక్ట్** (కింది వాటిలో ఒకటి లేదా ఎక్కువ):

1. పేరెంట్ నోటిఫికేషన్
2. తీవ్రమైన మందలింపు
3. పది స్కూల్ రోజుల వరకు డ్రైవింగ్ హక్కుల నుంచి సస్పెన్షన్
4. ప్రవర్తనా సంబంధిత ఒప్పందము
5. పోలీస్ నోటిఫికేషన్ లేదా అవసరమైన పక్షంలో ఒక ప్రొఫెషనల్ ఏజెన్సీకి రెఫరల్.
6. వర్తించే విధంగా పునరుద్ధరణ/యథాస్థితికి తేవడం.

**తదుపరి అడ్మినిస్ట్రేటివ్ కాంటాక్ట్** (కింది వాటిలో ఒకటి లేదా ఎక్కువ):

1. పేరెంట్ నోటిఫికేషన్
2. తీవ్రమైన మందలింపు
3. ఒక ఏడాది వరకు డ్రైవింగ్ హక్కుల నుంచి సస్పెన్షన్
4. ప్రవర్తనా సంబంధిత ఒప్పందము
5. పోలీస్ నోటిఫికేషన్ లేదా అవసరమైన పక్షంలో ఒక ప్రొఫెషనల్ ఏజెన్సీకి రెఫరల్.
6. వర్తించే విధంగా పునరుద్ధరణ/యథాస్థితికి తేవడం.

# అధ్యాయం 5

## సాంకేతిక పరిజ్ఞానము

### ప్రయోజనం

ప్రస్తుతం అందుబాటులో ఉన్న మరియు అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీని - అనగా సెల్ ఫోన్లు, డిజిటల్ చిత్రాల వీడియో కెమెరాలు, మరియు/లేదా కెమెరా ఫోన్లు, పర్సనల్ డిజిటల్ అసిస్టెంట్ (పిడిఏ) లు ఐపాడ్లు, ఎంపి3లు మరియు పర్సనల్ డేటాను లేదా చిత్రాలను ట్రాన్స్మిట్ చేసే ఎలక్ట్రానిక్ పరికరాలేగాక ఇలాంటి పరికరాలు ఏవైనా సరే విద్యార్థులు సరైన రీతిలో ఉపయోగించే విధంగా నిర్దేశించడమే ఈ పాలసీ యొక్క ముఖ్య ఉద్దేశం. ప్రతి విద్యార్థి ఈ పాలసీలోని నిబంధనలను తెలుసుకొని, వాటికి అనుగుణంగా నడుచుకోవలసిన బాధ్యత ఉంది. ప్రతి విద్యార్థి ఈ పాలసీలోని నిబంధనలను తెలుసుకొని, వాటికి అనుగుణంగా నడుచుకోవలసిన బాధ్యత ఉంది.

సెల్యూలర్ ఫోన్లను (సెల్ ఫోన్లను) మరియు ఇతర ఎలక్ట్రానిక్ సిగ్నల్స్ ను విడుదల చేసే పెజర్ల వంటి పరికరాలను కలిగి ఉండడం మరియు ఉపయోగించడం పైన నియంత్రణ కొరకు రూపొందించిన ఈ పాలసీని అమలు చేయవలసిన బాధ్యతను మిచిగాన్ లా (380.1303) ఆయా ప్రాంతాల స్కూల్ బోర్డ్స్ కే అప్పగించింది.

విద్యార్థుల భద్రత, మరియు వారి ఆరోగ్యపరమైన అంశాలను దృష్టిలో ఉంచుకొని చదువుకునే చోట వారికి ఎటువంటి వ్యాకులత, ఆందోళనలు లేకుండా ఉండేవిధంగా చూడడమే ఈ టి ఎస్ డి సెల్ ఫోన్ పాలసీ ఉద్దేశం.

స్కూల్ లో లేదా స్కూల్ స్పాన్సర్ చేసిన కార్యక్రమాలలో అటువంటి పరికరాలను కలిగి ఉండి మరియు లేదా వారిని ఉపయోగించే విద్యార్థులు విద్యా వాతావరణాన్ని మరియు స్కూల్ లో తమ తో పాటు ఉండే ఇతరుల హక్కులను వారి గోప్యతా పరిరక్షణను గౌరవించవలసిన బాధ్యతను గుర్తించవలసిన అవసరం ఉంటుంది.

ఏ విద్యార్థి అయినా స్కూల్ కు తీసుకు వచ్చిన ఎలక్ట్రానిక్ పరికరం ఏదైనా దొంగతనానికి గురైనా, కంపించకుండా పోయినా, డ్యామేజ్ అయినా లేదా దుర్వినియోగమైనా దానికి డిస్ట్రిక్ట్ ఎలాంటి బాధ్యతా వహించదు.

TSD ద్వారా అందజేయబడిన టెక్నాలజీ మరియు పరికరాలను ఉపయోగించే విషయంలో మరియు TSD వైర్ తో కూడిన లేదా వైర్లెస్ నెట్ వర్క్స్ ను ఉపయోగించే విషయంలో TSD హోం పేజ్ లో లభ్యమయ్యే డిస్ట్రిక్ట్ టెక్నాలజీ యాక్సెప్టబుల్ యూజ్ పాలసీ ని విద్యార్థులు పాటించ వలసి ఉంటుంది. ఈ నిబంధనను ఉల్లంఘించినా విద్యార్థుల పైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవడంతో పాటు టెక్నాలజీని ఉపయోగించుకునే హక్కును కూడా తొలిగించడం అనుమతి పొందని లేదా నిషేధింపబడిన డిస్ట్రిక్ట్ కంప్యూటర్స్ ను లేదా ఇతర టెక్నాలజీ ని ఉపయోగించినా కూడా పై చర్యలు తీసుకోవడం జరుగుతుంది:

a) ఇతర యూజర్స్ యొక్క పాస్ వర్డ్స్ ను ఉపగించినా లేదా ఉపయోగించే ప్తయటం చేసిన లేదా తెలుసుకునే ప్రయత్నం చేసినా;
b) ఇతరుల ఫైల్స్ ను కాపీ క్ప్యేసినా, మార్చినా, చదివినా, యాక్సెస్ చేసిన, చెయ్యడానికి ప్రయత్నించినా;
c) డిస్ట్రిక్ట్ కు సంబంధించిన పరికరాలను, సిస్టమ్స్ ను, ప్రోగ్రామ్స్ ను, ఫైల్స్ ను లేదా ఇతర యూజర్స్ అకౌంట్స్ ను చూసినా లేదా చూడడానికి ప్రయత్నించడం;
d) డిస్ట్రిక్ట్ కు సంబంధించిన పరికరాలలో, సిస్టమ్స్ లో, ప్రోగ్రామ్స్ లో, ఫైల్స్ లో వైరస్ ప్రవేశ పెట్టడం లేదా ప్తవేశపెట్ట ప్రయత్నం చెయ్యడం;
e) డిస్ట్రిక్ట్ కు సంబంధించిన పరికరాలను, సిస్టమ్స్ ను, ప్రోగ్రామ్స్ ను, ఫైల్స్ ను ఉపయోగించినా, ఉపయోగించే ప్రయతనం చేసినా లేదా వాటిని భంగపరిచినా లేదా ఇతరులను వేధించిన మరియు
f) డిస్ట్రిక్ట్ కు సంబంధించిన పరికరాలను, సిస్టమ్స్ ను, ప్రోగ్రామ్స్ ను, ఫైల్స్ ను డ్యామేజ్ చెయ్యడం లేదా చేసే ప్రయత్నం చెయ్యడం.
g) డిస్ట్రిక్ట్ టెక్నాలజీ కంట్రోల్స్, డిస్ట్రిక్ట్ టెక్నాలజీ పనితీరును నిర్మూలించడానికి, పరిమితం చెయ్యడానికి, వాటిని డ్యామేజ్ చెయ్యడానికి రూపొందించిన ఇతర ప్రవర్తన

## సెల్ ఫోన్లు/ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్, వినే పరికరాలు:

a) ట్రాయ్ స్కూల్ డిస్ట్రిక్ట్ పాలసీ మేరకు స్కూల్ డే సమయంలో విజిబుల్ లేదా ఆడిబుల్ లేదా ఎలక్ట్రానిక్ పరికరాలు, వినడం చూడడం నిషేధించబడినది. ఏదైనా మినహాయింపు అవసరమైనపుడు ఫ్యాకల్టీ నుండి లేదా స్కూల్ అడ్మినిస్ట్రేషన్ నుండి అనుమతి పొందవలసి ఉంటుంది. పరికరాలు జప్తు చేయబడినట్లయితే, వాటిని ఆఫీస్ నుంచి తీసుకోవలసి ఉంటుంది. ఒకవేళ జప్తు చేసిన ఎడల, వాటిని తర్వాత ఆఫీస్ నుండి తీసుకోవాలి:

1వ తప్పు: జప్తు / స్టూడెంట్ పికప్, అసిస్టెంట్ ప్రిన్సిపల్ ఆఫీసు

2వ తప్పు: జప్తు/పరిపాలనా విచక్షణ

b) ఏ పరికరమైనా మరియు అన్ని పరికరాలను కేవలం స్కూల్ కొరకు మాత్రమే ఉపయోగించాలి. అటువంటి పరికరాలను టిఎస్డి లో ఉపయోగించాలంటే, ఫ్యాకల్టీ నుండి లేదా స్కూల్ అడ్మినిస్ట్రేషన్ నుండి అనుమతి పొందాలి. విద్యాపరమన ఉపయోగం కొరము వాటిని ఏ క్లాసుకు ఆ క్లాసు వారు వేర్వేరుగా అనుమతి పొందవలసి ఉంటుంది. వాయిస్, టెక్ట్స్, పిక్చర్, న్యూమరిక్ సందేశం మొదలైన వాటి కొరకు అనధీకృత వినియోగం (పేర్కొనబడ్డ పరికరం యొక్క వాస్తవ ఉపయోగం). అనుమతించిన సమయం దాటిన తర్వాత ఉపయోగించినా ఆ విద్యార్థిని వెంటనే స్కూల్ నుండి సస్పెండ్ చేసి పేరెంట్ కు తెలియజేయడం జరుగుతుంది

c) అశ్లీల, అసభ్య, శృంగార సంబంధమైన ఫోటోలు తీయడం, పంపిణీ చెయ్యడం, బదిలీ చెయ్యడం నేరం. ఈ విషయాన్ని చట్టాన్ని అమలుచేస సంబంధిత శాఖకు ఫిర్యాదు చెయ్యడం జరుగుతుంది. ఫలితంగా ఆ నేరానికి పాల్పడిన వారిని అరెష్టు చెయ్యడం, ప్రాసిక్యూట్ చెయ్యడం మరియు మీ పేరును లైంగిక నెరస్థుల జాబితాలో నమోదు చెయ్యడం జరుగుతుంది.

## గోప్యతా హక్కులను గౌరవించడం

1. స్పొర్ట్స్ ఎవెంట్స్ లేదా బహిరంగ ప్రదర్శనలప్పుడు తప్ప స్కూల్లో మరియు స్కూల్ స్పాన్సర్ చేసిన కార్యక్రమాలలో ఇతర విద్యార్థులను వారి అనుమతి లేకుండా వారికి తెలియకుండా వారిని ఫోటోలు తీయడం, ఆడియో లేదా వీడియో టేపులలో చిత్రీకరించడం వంటి పనులు చేయకూడదు.

2. స్కూల్లో తన సహ విద్యార్థులను తీసిన ఫోటోలను వారి వ్రాత పూర్వక అనుమతి లేకుండా ఈ-మెయిల్ ద్వారాగానీ, ఇంటర్నెట్ లో గానీ లేదా ఇతర ఎలక్ట్రానిక్ సాధనాలలో గానే పోస్ట్ చెయ్యడం, ఇతరులకు పంపడం వంటి పనులు చేయకూడదు
3. లాకర్ రూమ్స్ లో మరియు రెస్ట్ రూమ్స్ లో సెల్ ఫోన్స్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ఉపయోగించడం నిషేధించడమైనది.

# అధ్యాయం 6

## బెదిరింపు మరియు వేధింపులు

ఈ పాలసీ యొక్క ఉద్దేశం సానుకూల అభ్యాస వాతావరణం సృష్టించడం మరియు నిర్వహించడం మరియు విద్యార్థులకు అవగాహన కల్పించడం మరియు గౌరవం కల్పించడం. తోటి విద్యార్థులను వేధించడం, బాధపెట్టడం వంటి విషయాలను ట్రాయ్ డిస్ట్రిక్ట్ స్కూల్ సహించధు ట్రాయ్ స్కూల్ డిస్ట్రిక్ట్ కు చెందిన ఏ విద్యార్థి అయినా ఎవరైనా తనను వేధిస్తునట్లు గమనించిన వెంటనే ఆవిషయాన్ని తన బిల్డింగ్ ప్రిన్సిపాల్ కు రిపోర్ట్ చెయ్యాలి. ఆ రిపోర్ట్ పైన వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది.

వేధింపులు అన్న విషయాన్ని అర్థం చేసుకోవడం కొంత సంక్లిష్టమైన విషయం. ఒక యువకుడు ఒక సందర్భంలో తాను వేధింపుల బాధితుడు కావచ్చు అదే యువకుడు మరో సందర్భంలో ఇతరులను వేధించవచ్చు. స్కూల్లో పిల్లలు ఒకరిని ఒకరు నిందించుకోవడం, ఏడ్పించుకోవడం, పోట్లాడుకోవడం వంటివి వేధింపుల క్రిందికి రావు. వేధింపు అన్నది ఒక వ్యక్తిని పదే పదే శారీరకంగా లేదా మానసికంగా వేధించడం, ఇధి చాలా శక్తివంతమైనది. వేధించడం అన్నధి ఇతర హింసాత్మక ప్రవర్తనల లాగే స్కూల్లో విద్యార్థులకు చదువు నేర్పించడం పైన విద్యార్థుల ఏకాగ్రత పైన ప్రతికూల ప్రభావం చూపుతుంది.

## నిర్వచనం

వేధింపు అనగా: వ్రాతల ద్వారా గానీ, మాటల ద్వారా గానీ, శారీరక ప్రవర్తన ద్వారా గానీ, ఇంటర్నెట్ ద్వారా గానీ ఒక విద్యార్థికి హాని కలిగించేలా మరో విద్యార్థి ప్రవర్తించడం:

- దాంతో పాటుగా తోటి విద్యార్థి యొక్క విద్యాపరమైన అవకాశాలను లేదా లాభాలను అతడికి/ఆమెకి అందకుండా అడ్డుకోవడం;

- తోటి విద్యార్థికి భౌతికంగా హని కలిగించడం ద్వారా లేదా మానసికంగా బాధకు గురిచేయడం ద్వారా అతడి/ఆమె చదువు లేదా ఇతర కార్యక్రమాల్లో పాల్గొనే సామర్థ్యాన్ని దెబ్బతీయడం;
- ఇది విద్యార్థి యొక్క శారీరక లేదా మానసిక ఆరోగ్యంపైన హానికరమైన ప్రభావాన్ని చూపుతుంది;
- పాఠశాల యొక్క పనితీరుపైన గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది.

సైబర్ వేధింపులు లేదా మరే ఇతర ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్ ద్వారా వేధించడం కూడా కావచ్చు. వేధింపుల్లో పైన పేర్కొన్నవే గాక ఇంకా అనేక రకాలు ఉన్నాయి:

- మాటల ద్వారా వేధించడం అనగా అసభ్యమైన వ్యాఖ్యలు, మరియు రకరకాల పేర్లతో పిలవడం.
    - భౌతిక వేధింపు అనగా కొట్టడం, తన్నడం, బలంగా త్రోసివేయడం, ఉమ్మి వేయడం;
    - వేధింపులకు గురిచేస్తున్న విద్యార్థులు తోటివారి డబ్బు లేదా యితర వస్తువులను లాక్కోవడం లేదా డ్యామేజ్ చెయ్యడం;
    - వేధింపులకు గుచ్చి చేసే విద్యార్థి చేత బలవంతంగా లేదా బెదిరించి కొన్ని పనులు చేయించడం.

- సైబర్ వేధింపులు (సెల్ ఫోన్ లేదా ఇంటర్నెట్ ద్వారా).

## సైబర్ వేధింపుల నిర్వచనం

సైబర్ వేధింపులు అనగా (ఉదా: ఏడ్పించడం, అబద్ధాలు చెప్పడం, ఆటపట్టించడం, అనాగరికమైన లేదా తిట్లతో కూడిన వ్యాఖ్యలు చెయ్యడం, పుకార్లు వ్యాప్తి చెయ్యడం, బెదిరించడం లేదా తీవ్రమైన వ్యాఖ్యలు చెయ్యడం వంటివి) ఈ మెయిల్స్ ద్వారా, చాట్ ద్వారా, ఇన్స్టాంట్ మెసేజింగ్ ద్వారా, వెబ్ సైట్ల ద్వారా (బ్లాగుల ద్వారా) ఎస్ఎంఎస్ ల ద్వారా పంపించడం, వీడియోల ద్వారా, ఫోటోలను వెబ్ సైట్లలో పోస్ట్ చెయ్యడం లేదా సెల్ ఫోన్స్ లో పంపించడం

సైబర్ వేధింపులు అన్నవి సాధారణంగా చేసే వేధింపులకు భిన్నమైనవి.

- ఈవిధమైన వేధింపులు (అవి ఉంచిన ఫోరమ్స్ ను బట్టి) చాలా మంది చూసే అవకాశం ఉంటుంది, అంతేగాక ఇవి స్కూల్లో ఉన్నప్పుడూ రావచ్చు మరియు ఏ సమయంలో అయినా ఎక్కడైనా రావచ్చు.
- సందేశాలు/ఫోటోలు అతి శీఘ్రంగా చాలా మందికి పంపిణీ చేసే అవకాశం ఉంటుంది.
- సైబర్ వేధింపులు అన్నవి చాలామటుకు ఆకాశరామన్న తీరులో ఉంటాయి, వాటిని ఎవరు పెట్టారో గుర్తించడం కష్టం, కాబట్టి యువత ఎదురుపడి తిట్టడం కంటే చాలా వరకు ఇటువంటి వేధింపులకు పాల్పడుతుంటారు.
- ఎవరికైనా ఫిర్యాదు చేస్తే ఇక తమను ఇంటర్నెట్ చూడనివ్వరేమో అన్న భయంలో ఇటువంటి వేధింపుల గురించి ఫిర్యాదు చెయ్యడానికి పిల్లలు జంకుతూ ఉంటారు.
- సైబర్ వేధింపుల విషయంలో వాటిని చూసేవారు మన ఎదురుగా ఉండరు కాబట్టి సాక్ష్యం లభించడం కూడా కష్టం.

## సైబర్ వేధింపుల్లో రకాలు

సైబర్ వేధింపుల్లో ఈ క్రింద పేర్కొన్నవి కొన్ని మాత్రమే:

- **రెచ్చగొట్టడం:** అనుచితమైన మరియు అసభ్యకరమైన ఎలక్ట్రానిక్ సందేశాల ద్వారా ఆన్లైన్ పోరాటాలు
- **వేధింపులు:** అవమానకరమైన, అప్రియమైన మరియు అనాగరికమైన సందేశాలను మళ్ళీ మళ్ళీ పంపించడం
- **సైబర్ స్టాకింగ్:** హాని చేస్తామంటూ బెదిరింపులతో కూడిన, తీవ్రమైన బెదిరింపులతో కూడిన సందేశాలను మళ్ళీ మళ్ళీ పంపించడం. ఒక వ్యక్తి భద్రతకు భంగం కలిగించేవిధంగా లేదా భయపడిపోయే విధంగా ఆన్లైన్ లో చర్యలు తీసుకోవడం
- **డిసిగ్నేషన్**: ఒక వ్యక్తిని ఆన్ లైన్ లో కించపరచడం; ఒక వ్యక్తి యొక్క పరువును లేదా స్నేహాన్ని నష్టపరిచే విధంగా క్రూరమైన పుకార్లను పోస్ట్ చెయ్యడం లేదా పంపించడం
- **వ్యంగ చిత్రాలు**: మరో వ్యక్తిలా నటించడం మరియు ఒకవ్యక్తి గురించి వ్యంగ చిత్రాలను రూపొందించి పోస్ట్ చెయ్యడం లేదా పంపిణీ చెయ్యడం, ఒక వ్యక్తి ఆపదలో ఉన్నట్లు లేదా సమస్యల్లో ఇరుక్కున్నట్లు లేదా ఆ వ్యక్తి యొక్క

ప్రతిష్టకు మరియు స్నేహానికి భంగం కలిగించేలా చిత్రాలను రూపొందించి పంపించడం

- **కుట్ర మరియు మోసం**: ఒక వ్యక్తి యొక్క వ్యక్తిగత రహస్యాలను, ఇబ్బందికరమైన అంశాలను ఆన్లైన్ లో చెర్ చెయ్యడం. ఒక వ్యక్తి తన వ్యక్తిగత రహస్యాలను, ఇబ్బందికరమైన అంశాలను మోసంద్వారా రాబట్టి వాటిని ఆన్ ఆన్లైన్ లో షేర్ చెయ్యడం
- **బహిష్కరించడం**: ఒక వ్యక్తి పేరును కావాలనే 'బడ్డీ లిస్ట్' వంటి కొన్ని ఆన్ లైన్ గ్రూప్స్ నుండి తొలిగించడం

## వేధింపుకు నిర్వచనం

వేధింపులు అన్నవి అనేకరకాలుగా ఉంటాయి. మాటల ద్వారా, మారుపేర్ల తో పిలవడం ద్వారా, బొమ్మలు మరియు వ్రాతల ద్వారా, సెల్ ఫోన్ల ద్వారా లేదా ఇంటర్నెట్ ద్వారా; లేదా భౌతికంగా బెదిరిచడం ద్వారా, హాని చెయ్యడం, అవమానపరచడం. ఆ చర్య తీవ్రతను బట్టి వేధింపులు విద్వేషపూరితమైన వాతావరణాన్ని సృష్టిస్తాయి. ఇవి నిరంతరం కొనసాగితే విద్యార్థి యొక్క చదువును, స్కూలులో అతడి ఇతర కార్యక్రమాలను లేదా అవకాశాలను దెబ్బ తీస్తాయి.

లైంగిక వేధింపులు అనగా లైంగిక స్వభావంతో కూడిన అప్రియమైన ప్రవర్తన – అనగా అనవసరంగా తాకడం, లైంగిక కలయిక కొరకు అభ్యర్థించడం, లేదా మాటలతో లేదా సైగలతో లేదా ఇతర విధములైన భౌతిక పరమైన వ్యవహారాలు. సరసాలాడడం, చొరవ చూపడం, అడగడం, లైంగిక పరమైన వ్యాఖ్యలు, బూతులు మాట్లాడ్డం, లైంగిక చర్యల కోసం ఒత్తిడి చెయ్యడం, అభ్యర్థించడం, ఒక వ్యక్తిని అనవసరంగా తాకడం, మాటల ద్వారా, లేదా బొమ్మల ద్వారా ఒక వ్యక్తి యొక్క శరీరాన్నిగురించి వర్ణించడం. కామవాంఛతో ఒక వ్యక్తిని తాకడం, ఒకవ్యక్తి గురించి బూతులు మాట్లాడ్డం, విద్యార్థిని లైంగికపరమైన పేర్లతో పిలవడం, బూతు బొమ్మలను, వాటిని తలపించే వస్తువులను చూపించడం, బూతు జోకులు వెయ్యడం, భౌతిక దాడికి పాల్పడడం, భయాన్ని సృష్టించడం శత్రుభావం, లేదా అభ్యంతరకరమైన విద్యాభ్యాస వాతావరణం సృష్టించడం.

# అధ్యాయం 7

## భౌతికంగా నిర్బంధించి దాచిపెట్టడం

కార్పొరల్ పనిష్మెంట్ తో సహా, ఏరకమైన శారీరక దండనా అయినా నిషేధించడం జరిగింది.

నిర్బంధించడం, బలవంతంగా ఆపడం అన్నది మిచిగన్ రివైజ్డ్ స్కూల్ కోడ్ (ఎంసిఎల్ 380.1307) మరియు బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ నిబంధనల్లో పేర్కొన్న అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే చేయవలసి ఉంటుంది. ట్రాయ్ స్కూల్ డిస్ట్రిక్ట్ లో నిర్బంధించడం, బలవంతంగా ఆపడం అన్నది ఈ క్రింద పేర్కొన్న సందర్భాల్లో మాత్రమే ఉపయోగించవలసి ఉంటుంది:

- స్కూల్ లో ఉండే వారి సంరక్షణ, భద్రత, సంక్షేమం మరియు రక్షణ మరియు విద్యార్థి యొక్క గౌరవాన్ని కాపాడ్డం కొరకు.
- సవాలుగా నిలిచే ప్రవర్తనను అరికత్తి సమర్థవంతమైన, సాక్ష్యం మరియు పరిశోధనా ఆధారిత వ్యూహాలు మరియు ఉత్తమ పద్ధతులను ప్రోత్సహించడం కొరకు.
- భౌతికంగా నిర్బంధించడం మరియు బలవంతంగా ఆపడం అన్నది అత్యవసర సమాయాలలో అన్నీ మార్గాలు విఫలమైన సంధర్భంలో ఉపయోగించవలసిన చివరి పరిష్కారం, అయితే ఇటువంటి పరిస్థితుల్లో దాన్ని బేరీజ వెయ్యడానికి, మానిటర్ చెయ్యడాన్నికి, డాక్యుమెంటేషన్ చెయ్యడానికి మరియు రిపోర్టింగ్ చెయ్యడానికి శిక్షణ పొందిన వ్యక్తి మాత్రమే ఈ పనిని చెప్పట్టవలసి ఉంటుంది.

ఈ క్రింద పేర్కొన్న చర్యలు భౌతిక నిర్బంధం పరిధిలోకి రావు:

- పోట్లాటలు ఆపడం కొరకు అవసరమైన చర్యలు;
- ఒక విద్యార్థి దగ్గరున్న ఆయుధాన్ని స్వాధీనం చేసుకునే చర్యలు;
- భౌతిక దాడిని ఆపేందుకు తీసుకునే చర్యలు;
- ఊరుకోబెట్టడానికి, ఓదార్చడానికి ఓ పెద్దమనిషి ఎవరైనా దగ్గర తీసుకున్న సందర్భాలలో;

- ఒక విధ్యార్థిని ఒక చోటినుండి మరో చోటికి పంపించే సమయంలో ఎస్కార్ట్ గా కొరకు వెళ్ళే సమయంలో;

- ఒక విద్యార్థి యొక్క తీవ్ర ప్రవర్తన ద్వారా ఇతర విద్యార్థులకు ఆపద కలుగుతుందని భావించిన సమాయలో ఆ విద్యార్థిని కొద్ది సేపు నిలవరించడం (ఉదా: ఒక కారు ఎదురుగా పరిగెడుతున్నపుడు).

"కార్పోరల్ పనిష్మెంట్" అనగా "నొప్పి తగిలేలా గిచ్చడం, కర్రతో కొట్టడం, పిరుడులపైనా కొట్టడం, చెంపమీద కొట్టడం లేదా క్రమ శిక్షణ పేరిట తీసుకునే ఇతరవిధాలైన భౌతీక మైన ఒత్తిడి ఎంసిఎల్ 380.1312(1).

# అధ్యాయం 8

## వస్తువుల జప్తు/స్వాధీనం

స్కూల్ కు లేదా క్లాస్ రూమ్ కు తీసుకురాకూడని వస్తువులు లేదా పదార్థాల ను ఎవరైనా తీసుకు వచ్చినట్లయితే స్కూల్ కు సంబంధించిన వ్యక్తులు వాటిని జప్తు/స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది.

ఆ విధంగా జప్తు/స్వాధీనం చేసుకున్న వస్తువులను తిరిగి ఎవాలా వద్దా అన్న విషయం సంబంధిత బిల్డింగ్ అడ్మినిస్ట్రేటార్ నిర్ణయం పైన మరియు అమలులో ఉన్న చట్టం పైన ఆధారపడి ఉంటుంది.

# అధ్యాయం 9

## వివక్షతా వ్యతిరేక/ లైంగిక వేధింపుల వ్యతిరేక పాలసీ

చట్టవ్యతిరేకమైన వివక్షతలను, వేధింపులను, బెదిరింపులను ట్రాయ్ స్కూల్ డిస్ట్రిక్ట్ సహించదు. ట్రాయ్ స్కూల్ డిస్ట్రిక్ట్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థి ఎవరైనా సరే – లింగ వివక్షత (ఈ క్రింద పేర్కొన్న విధంగా లైంగిక వేధింపుల) కారణంగా, జాతి, రంగు, మతం, జాతీయత, వయసు, ఎత్తు, బరువు, వైవాహిక స్థితి, వంశం, లింగం, లైంగిక ధోరణి, లింగపరమైన గుర్తింపు లేదా వ్యక్తీకరణ లేదా మానసిక, శారీరక లేదా, జ్ఞానేంద్రియాల వైకల్యం, శారీరక వైకల్యం కారణంగా తాము వివక్షతకు గురవుతున్నట్లు, తమకు దక్కవలసిన ప్రయోజనాలు దక్కక పోవడం, లేదా తమను డిస్ట్రిక్ట్ విద్యాపరమైన కార్యక్రమాల్లో పాల్గొనకుండా అడ్డుకుంటున్నారని భాయించిన పక్షంలో సదరు విద్యార్థి ఆవిషయాని తమ బిల్డింగ్ ప్రిన్సిపాల్ కు లేదా అసిస్టెంట్ / డిప్యూటీ సూపరిండెంట్ కు ఫిర్యాదు చెయ్యవచ్చు. అటువంటి పిర్యాదులను వెంటనే పరిశీలించడం జరుగుతుంది.

విద్యార్థుల పైన తోటి విద్యార్థులు గానీ, డిస్ట్రిక్ట్ లో పని చేసే సిబ్బంది గానీ లైంగిక వేధింపులకు పాల్పడడం చట్టవ్యతిరేక చర్య, ఇటువంటి చర్యలు పూర్తిగా నిషేధం. డిస్ట్రిక్ట్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు మరియు అధ్యాపకులు, డిస్ట్రిక్ట్ లో పనిచేస్తున్న సిబ్బంది మధ్య మర్యాదపూర్వకమైన సత్సంబంధాలు కొనసాగస్థం వల్ల స్కూల్ డిస్ట్రిక్ స్కూల్ లో స్థిరమైన మరియు సానుకూల అభ్యాస పర్యావరణాన్ని రూపొందించడానికి సహకరిస్తుందన్నది ఈ స్కూల్ పాలసీ.

లైంగిక వేధింపులు అనగా లైంగిక స్వభావంతో కూడిన అప్రియమైన ప్రవర్తన – అనగా అనవసరంగా తాకడం, లైంగిక కలయిక కొరకు అభ్యర్థించడం, లేదా మాటలతో లేదా సైగలతో లేదా ఇతర విధములైన భౌతిక పరమైన వ్యవహారాలు. లైంగిక వేధింపులు అనగా ఇష్టం లేనివిధంగా తాకడం, మనిషిని రాసుకుంటూ వెళ్ళడం, వ్యక్తిని చూస్తూ అసభ్యకరమైన కామెంట్స్ చెయ్యడం, బూతు మాటలు మాట్లాడడం, లైంగిక చర్యల్లో పాల్గొనవలసిందిగా బలవంతం చెయ్యడం లేదా అభ్యర్థించడం, ఒక వ్యక్తిని

అవసరం లేకపోయినా తాకడం, ఒక వ్యక్తి గురించి శృంగారపరమైన ఉపమానాలతో వర్ణించడం, విద్యార్థులను లైంగికపరమైన పేర్లతో పిలవడం, శృంగారాన్ని సూచించే వస్తువులను లేదా చిత్రాలను చూపించడం, శృంగార పరమైన, బూతులతో కూడిన జోకులు వెయ్యడం, శరీరకంగా హింసించడం, బెదిరింపులతో కూడిన విరుద్ధమైన లేదా అభ్యంతరకరమైన విద్యా వారావరణాన్ని సృష్టించడం.

ఈ డిస్ట్రిక్ట్ ద్వారా నియమితుడైన ఉద్యోగి, లేదా తన తోటి విద్యార్థి లేదా బైటి వ్యక్తి ప్రవర్తన తనను శారీరకంగా ఇబ్బంది కలిగించేవిధంగా ఉందని ఏ విద్యార్థి అయినా భావించిన పక్షంలో ఆ విద్యార్థి వెంటనే బిల్డింగ్ అడ్మినిస్ట్రేటర్ కు మరియు తన పేరెంట్స్ కు లేదా గార్డియన్ కు ఫిర్యాదు చెయ్యాలి.

ఎవరి ప్రవర్తన అయినా లేదా కాంటాక్ట్ అయిన తమకు ఇబ్బందికరంగా లేదా అసౌకర్యంగా లేదా  సానుకూలఅభ్యాస వాతావరణానికి విరుద్ధంగా ఉన్నట్లు అనిపించినట్లయెతే వెంటనే ఫిర్యాదు చేసేలా విద్యార్థులను ప్రోత్సహించాలి.

అటువంటి పిర్యాదులు వచ్చినపుడు డిస్ట్రిక్ట్ వాటిపైన వెంటనే విచారణ చేపట్టాలి. ఒక విద్యార్థి పైన లేదా ఉద్యోగి పైన కక్షతో లైంగిక వేధింపుల పిర్యాదులను చేయడం నిషేధించబడినది. ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పతుదున్నట్లు లేదా ఈ పాలసీని ఉల్లంఘించి నట్లు గుర్తింపడిన ఎడల వారిపైన క్రమశిక్షణా చర్యలు తీసుకొనబడును. విద్యార్థుల విషయంలో ఈ చర్యలు నోటిమాటల ద్వారా లేదా వ్రాతపూర్వకంగా హెచ్చరించడం మొదలుకొని సస్పెన్షన్ లేదా స్కూల్ నుండి తొలిగించడం వరకు ఉండవచ్చు.

ఫిర్యాదు చేసిన వారి పట్ల వేధింపులు, బెదిరింపులకు తావు లేకుండా ఇటువంటి పిర్యాదులను గోప్యంగా హ్యాండిల్ చేయవలసి ఉంటుంది. పిల్లల వేధింపులకు సంబంధించిన పిర్యాదులను చట్టంలో సూచించిన విధంగా సాంఘిక సంకేహ్మ్ శాఖ వారికి ఫిర్యాదు చెయ్యవలసి ఉంటుంది.

# అధ్యాయం 10

## విద్యార్థి ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన

రాష్ట్ర మరియు ప్రభుత్వ చట్టాలు, బోర్డ్ ఆఅఫ్ ఎడ్యుకేషన్ విధానాలు, మరియు పరిపాలన మార్గదర్శకాలతో సహా పాఠశాల నియమాలు అనేక మార్గాల నుండి వస్తాయి. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు సమాజంలోని ఇతరసభ్యులు ఈ నిబంధనలను మరియు వాటిని అతిక్రమించడం ద్వారా కారణమయ్యే క్రమశిక్షణ చర్యలను గురించి స్పష్టమైన అవగాహన కలిగియుండాలనేదే ఈ అధ్యాయం యొక్క ఉద్దేశము.

ఈ అధ్యాయంలో, పాఠశాల పర్యావరణాన్ని పాడుచేసే కొన్ని ఉల్లంఘనలు మరియు/ లేదా సూచనాయుత ప్రక్రియలు జాబితా చేసి, వర్గీకరించి వాటిని నిర్వచిస్తూ ప్రిన్సిపాల్ ద్వారా తీసుకోబడే క్రమశిక్షణ చర్యలను కూడా తెలియజేస్తుంది. సానుకూల విద్యార్థి ప్రవర్తనను తీసుకోవడానికి తగిన క్రమశిక్షణ చర్యలను గుర్తిం**చడమే ఈ విద్యార్థి ప్రవర్తనా నియమావళి లో ప్రధానంగా పరిగణించే అంశము. తగిన క్రమశిక్షణ చర్యను నిర్వచించడం ద్వారా అనుచిత ప్రవర్తన యొక్క తీవ్రత మరియు ఎంత తరచుగా చేస్తున్నారు అనే విషయాలు పరిగణించబడతాయి.**

ఆరోపించబడిన ఉల్లంఘనలు నిజానికి జరిగాయో లేదో తెలుసుకోవడానికి అన్ని సందర్భాలలోనూ ప్రిన్సిపాల్ తనకు సహేతుకంగా అనిపించిన విచారణ చేపట్టాలి. విద్యార్థి ప్రవర్తన నియమావళిని విద్యార్థి రాజ్యాంగ పరమైన హక్కులను కాలద్రోసేవిగా ఉండే విధంగా అన్వయించకూడదు లేదా భాష్యం చెప్పకూడదు.

ఈ చేతి పుస్తకంలో ప్రత్యేకించి ప్రస్తావించబడని పరిస్థితుల కొరకు సముచిత నియమ నిబంధనలను ఏర్పాటుచేసే హక్కును పరిపాలనా విభాగం కలిగి ఉంటుంది. **క్రింది పేజీలలో ఇచ్చిన ఉల్లంఘనల జాబితాలను సంపూర్తివైనవట్టుగా భావించకూడదు, అవి కేవలం సోదాహరణముగా ఇచ్చినవే. ప్రత్యేకంగా జాబితా చేయబడని ఏదైనా అనుచిత ప్రవర్తనకు ఎవరైనా విద్యార్థి పాల్పడినట్లయితే అది క్రమశిక్షణ చర్యకు లోనై ఉంటుంది. అన్ని సందర్భాలలోనూ, నియమ నిబంధనలు**

**మరియు సంభావ్య ఫలితాలు అటువంటి సంఘటనలకు సారూప్యతను కలిగి ఉన్న సంఘటనల కొరకు గతంలో ఏర్పాటు చేయబడిన నియమ నిబంధనలు మరియు ఫలితాలతో వీలైనంత వరకు స్థిరంగా ఉంటాయి. ఈ చేతి పుస్తకంలో ప్రస్తావించని విషయాలను డిస్ట్రిక్ట్ అధికారుల పరిధిలోనివి కావన్నట్లుగాఅ భాష్యం చెప్పకూడదు మరియు డిస్ట్రిక్ అధికారులు విద్యార్థులందరికీ ఒక క్రమసహితమైన సురక్షిత అవగాహన పరిస్థితులను అందించడం వారి బాధ్యత. <u>ఉల్లంఘనలు సంచితమవుతుంటాయి మరియు ఆ ఉల్లంఘనల పరిణామాలు కూడా మరింత తీవ్రతరమవుతాయనీ గమనించాలి. ఉల్లంఘనలకు విడివిడిగా క్రమశిక్షణ చర్యలు ఉండవు</u>**. ఉదాహరణకు, లెవెల్ I ఉల్లంఘనకు, ఒక విద్యార్థి ఒక వారంలో తరగతికి హాజరు కానందుకు క్రమశిక్షణ చర్యకు లోనై ఆ తర్వాత వారం చెత్త పారవేసినందుకు క్రమశిక్షణ చర్యకు లోనైతే, చెత్త పాఅరవేయడాన్ని రెండవ పాలక ఉల్లంఘనగా పరిగణిస్తారు.

స్కూల్లో లేదా స్కూలుచే ప్రాయోజితం చేయబడ్డ ఏదైనా కార్యక్రమంలో ఆవరణంలో కానీ వెలుపల కానీ, లేదా స్కూలు, విద్యార్థులు మరియు సిబ్బంది యొక్క సాధారణ సంక్షేమం, కార్యకలాపాలు, మరియు క్రమశిక్షణల ప్రత్యక్షంగా అంతరాయం కలిగించే విధంగా తమ ప్రవర్తనను కలిగి ఉన్న స్కూల్ ఆవరణంలో ఉండే ప్రతి విద్యార్థికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి.

## <u>పునరుద్ధరణ క్రమశిక్షణా పద్ధతులు</u>

సానుకూల విద్యార్థి ప్రవర్తనను తీసుకువచ్చే తగిన క్రమశిక్షణ చర్యలను గుర్తించడమే ఈ విద్యార్థి ప్రవర్తనా నియమావళి లో ప్రధానంగా పరిగణించే అంశము. పునరుద్ధరణ క్రమశిక్షణ చర్యలు అనేవి నిబంధనలపై మరియు శిక్షించడంపై మాత్రమే కాకుండా విద్యార్థి ప్రవర్తన ద్వారా కలిగే హాని, అవసరాలు మరియు కారణాలపై దృష్టిని సారిస్తాయి. కారణమైన ప్రమాదానికి జవాఅబుదారీ తనన్ని కలిగి ఉండటానికి మరియు ఆ ప్రమాదాన్ని సరిదిద్దుకోవడానికి అవకాశాన్ని పునరుద్ధరణ క్రమశిక్షణ ప్రయత్నిస్తుంది. వివాదాలను పరిష్కరించుకోవడానికి మరియు పాఠశాల నిర్వహించేబడే పరిస్థితులను కొనసాగించడానికి విద్యార్థులకు సాధికారత అందిచబడింది. కారణమైన ప్రమాదానికి జవాబుదారీ తనాన్ని కలిగి ఉండటానికి మరియు ఆ ప్రమాదాన్ని సరిదిద్దుకోవడానికి అవకాశాన్ని పునరుద్ధరణ క్రమశిక్షణ ప్రయత్నిస్తుంది.

ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన విద్యార్థులు వారి అనుచిత ప్రవర్తన ఫలితంగా అధికారులు వారికోసం ఏర్పాటుచేసే పునరుద్ధరణ కార్యక్రమాలలో పాల్గొనే అవకాశాన్ని కలిగి ఉండవచ్చు. పునరుద్ధరణ కార్యక్రమాలలో పాల్గొంటున్న విద్యార్థులు వారి ఏ అనుచిత ప్రవర్తననైనా భేషరతుగా ఒప్పుకుని వారి పశ్చాత్తాపాన్ని ఇబ్బందికి గురైన పక్షాల వారికి తెలియజేయటం ముఖ్యమైన సంగతి. ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినప్పుడు ఉపయోగించడం కోసం వృద్ధి చేయబడిన పునరుద్ధరణ కార్యక్రమాలలో ఈ క్రింది ఫలితదాయక కార్యక్రమాలు ఉంటాయి:

- యధాస్థితికి తీసుకువచ్చుట
- స్కూల్ లో ఉండగలిగే సస్పెన్షన్/డిటెన్షన్
- నేరానికి క్షమాపణ (లిఖిత పూర్వకంగా మరియు ముఖాముఖిగా)
- మళ్ళింపు కార్యక్రమాలలో పాల్గొనుట
- సమాజ సేవా కార్యక్రమాలు
- ఔట్‌రీచ్ మరియు అవగాహన కార్యక్రమాలు
- కోర్స్ ఆఫ్ స్టడీ, బుక్ స్టడీ, లేదా ఇతర వర్తించే నేర్చుకున్న అనుభవం
- ప్రవర్తన ప్రణాళిక లేదా ప్రవర్తన ఒప్పందము
- స్కూల్లో మరియు వెలుపల జరిగే కౌన్సిలింగ్ కార్యక్రమాలలో పాల్గొనుట
- ఏజన్సీ మరియు సమాజ మద్దతు కార్యక్రమాలలో పాల్గొనడం
- విద్యార్థి నుండి విద్యార్థి మధ్య మధ్యవర్తిత్వం

ఈ పునరుద్ధరణ విధానాలు ఒక స్వల్పకాలిక సస్పెన్షన్‌కు అనుబంధంగానైనా ఉండవచ్చు లేదా సస్పెన్షన్‌కు బదులుగా అయినా ఉండవచ్చు. అన్ని పునరుద్ధరణ ప్రణాళికలు అవి ఎప్పుడు ముగుస్తాయో ప్రత్యేకంగా తెలుపబడేవిగా ఒక నిర్దిష్ట కాల వ్యవధిని కలిగి ఉండాలి.

## ఇతర స్కూల్స్ లో అనుచిత ప్రవర్తనను ప్రదర్శించిన విద్యార్థులు

విద్యార్థి ఒకవేల ట్రాయ్ స్కూల్ డిస్ట్రిక్ట్‌కు హాజరై ఉండి ఉంటే తన సస్పెన్షన్ లేదా ఉద్వాసనకు కారణమై ఉండేది అనిపించే అనుచిత ప్రవర్తనను ఇతర స్కూల్ డిస్ట్రిక్ట్‌లో ప్రదర్శించినట్లు స్కూల్ అధికారులచే ఆరోపించబడితే అట్టి ప్రవర్తనకు ఫలితంగా విద్యార్థుల ప్రవర్తన నియమావళి ప్రకారం ట్రాయ్ స్కూల్ డిస్ట్రిక్ట్ నుండి సస్పెన్షన్ లేదా ఉద్వాసన వంటి క్రమశిక్షణ చర్యలు తీసుకొనబడవచ్చు.

అధిక శాతం పరిస్థితులలో విద్యార్థుల ప్రవర్తన నియమాలవళిని అమలుచేసే ప్రక్రియలో స్కూల్ డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేటర్ జోక్యం కలిగి ఉంటారు. అయితే, ఈ క్రింది సందర్భాలలో ఒక ఉపాధ్యాయుడు ఒక విద్యార్థిని తన తరగతి/సబ్జెక్టు, లేదా కృత్యము నుండి దేశ చట్టం ప్రకారం సస్పెండ్ చేయవచ్చు. 1) తన తరగతిలో, సబ్జెక్టులో, లేదా కృత్యములో ప్రభావయుతంగా బోధించగలిగే ఉపాధ్యాయుని సామర్థ్యాన్ని తగ్గించేదిగా ఉండే ఏదైనా నియమ విరుద్ధమైన, విధ్వంసక, లేదా దూషణయుతమైన అనుచిత ప్రవర్తనకు పాల్పడితే 2) తోటి విద్యార్థులు నేర్చుకునే సామర్థ్యాన్ని ప్రభావితం చేసేదిగా ఒక విద్యార్థి ప్రవర్తన ఉంటే. ఉపాధ్యాయుల ద్వారా విధించబడిన అట్టి సస్పెన్షన్లనే SNAP సస్పెన్షన్లు అని అంటారు. విద్యార్థులు పాల్పడే ఇతర దుష్ప్రవర్తనలకు,స్కూల్ భవనంలో సాధారణంగా ఉపయోగించే ప్రామాణిక క్రమశిక్షణ విధానాలకు అనుగుణంగానే ఉపాధ్యాయులు వ్యవహరిస్తారు.

## <u>ప్రత్యేక సహకారం అవసరమయ్యే విద్యార్థులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం</u>

## సెక్షన్ 504 సేవల ప్రకారం ప్రత్యేక విద్యను అందుకుంటున్న లేదా అందుకు అర్హత కలిగిన విద్యార్థుల సస్పెన్షన్ లేదా ఉద్వాసన

ఇదివరకే స్టేట్ మరియు ఫెడరల్ నిబంధనల ప్రకారం లేదా పునరావాస చట్టము సెక్షన్ 504 ప్రకారం ప్రత్యేక విద్యకు అర్హత పొందిన విద్యార్థిగా గుర్తింపు పొందిన విద్యార్థి విషయంలో క్రమశిక్షణ చర్యలు తీసుకునేటప్పుడు ఆ విద్యార్థి వైకల్యత పరిగణనలోనికి తీసుకొనబడుతుంది. ఏవైనా సమస్యలపై ప్రశ్నలను కలిగి ఉన్న స్కూల్ సిబ్బంది మరియు/లేదా తల్లిదండ్రులకు ప్రత్యేక విద్యకు సంబంధించిన డిస్ట్రిక్ట్ డైరెక్టరును లేదా సెక్షన్ 504 సమన్వయకర్తను సంప్రదించండి.

ఇందులో ఉపయోగించిన పలు పదాల నిర్వచనాల కోసం ఈ హ్యాండ్ బుక్ చివర్లో ఉన్న పదజాలాన్ని చూడండి.

## సస్పెన్షన్ మరియు ఉద్వాసనల నిర్వచనాలు

స్టేట్ ఆఫ్ మిచ్ గన్ స్కూల్ కోడ్ (MCL 380.1310) ప్రత్యేకించి "ఉద్వాసన" మరియు "సస్పెండ్" అనే పదాలను క్రింది విధంగా నిర్వచించింది:

"**ఉద్వాసన**" అంటే ఒక విద్యార్థిని స్కూల్ నుండి క్రమశిక్షణ కారణాల మీద 60 లేదా మరిన్ని ఎక్కువ స్కూల్ రోజుల పాటు స్కూల్‌కు దూరం చేయడం.

"**సస్పెండ్**" అంటే ఒక విద్యార్థిని క్రమశిక్షణ కారణాలతో 60 కంటే తక్కువ స్కూల్ రోజులు స్కూల్ కి దూరం చేయడం.

విద్యార్థి ప్రవర్తనా నియమావళి పత్రం అంతటా సస్పెండ్ మరియు ఉద్వాసన అనే పదాలకి రెఫరెన్సుగా ఈ నిర్వచనాలు అనువర్తిస్తాయి.

## స్థాయి I ఉల్లంఘనలు

స్థాయి I ఉల్లంఘన అనేది విద్యార్థి ఏదైనా ప్రవర్తన స్కూల్ యొక్క ప్రవాభశీలత మరియు సురక్షిత కార్యకలాపాలకి ఆటంక పరిచేది లేదా జోక్యం చేసుకునేదిగా ఉంటుంది. అయితే, ఇది స్థాయి II లేదా స్థాయి III ఉల్లంఘన స్థాయిలో తీవ్రమైనది కాదు.

**స్థాయి I ఉల్లంఘనలు క్రిండి విధంగా ఉంటాయి, అయితే, అవి క్రింది వాటికి మాత్రమే పరిమితం కాదు:**

### తరగతికి హాజరుకాకపోవడం/కటింగ్ మరియు టార్డీస్

ఒక తరగతికి పూర్తిగా లేదా ఒక తరగతి పీరియడ్ లో కొంత భాగానికి క్షమార్హం కాని విధంగా గైర్హాజరు కావడం.

### ఆటంకపరిచే ప్రవర్తన

సిబ్బంది, విద్యార్థులు, లేదా స్కూల్ పని లేదా భద్రత మీద ప్రభావం కలిగించేలా జోక్యం చేసుకునే హుందాగా లేని భాష, ప్రాథమిక స్థాయి అసభ్యత, ఇతరుల ఏకాగ్రతకి భంగం కలిగించే సంకేతాలు లేదా చర్యలు,గొడవలు, లేదా ఆటంకాలు.

### అసందర్భమైన అభిమాన ప్రదర్శన

శారీరక చర్యలు అలాగే సంకేతాలు మరియు భంగిమలతో సహా బహిరంగంగా ఒక వ్యక్తి వైపు లేదా ఆ వ్యక్తితో హుందాగా లేని ఆప్యాయత ప్రదర్శించే చర్యలు లేదా ప్రదర్శనలు చేయడం.

### హుందాగా లేని వస్త్రధారణ

మేము విద్యార్థులని పని ప్రపంచానికి సిద్ధం చేయడం మరియు స్కూల్ పర్యావరణంలో అభ్యసన ప్రోత్సహిస్తాం కాబట్టి విద్యార్థులు క్రింద పేర్కొన్న మార్గదర్శకాల ప్రకారం వస్త్రధారణ కలిగి ఉండాలి.

- మిడ్ రిఫ్స్ మాత్రమే అనుమతించబడవు. షర్టులు మరియు టాప్ లు ఖచ్చితంగా జీన్స్, ప్యాంట్లు, స్కర్టులు లేదా షార్ట్స్ ("టాప్ కింది భాగం"తప్పనిసరిగా "బాటమ్ పై భాగం"తో కలసి ఉండాలి) నడము దగ్గర కలసి ఉండాలి.
- బ్యాక్ లెస్ లేదా స్ట్రాప్ లెస్ టాప్స్ అనుమతించబడవు.
- పారదర్శకంగా ఉండే లేదా శరీర ప్రదర్శనకి అవకాశమిచ్చే వస్త్రాలు అనుమతించబడవు.
- అన్ని సమయాల్లోనూ షూలు ధరించి ఉండాలి.
- జీన్స్, ప్లాంట్స్, స్కర్ట్స్ లేదా షార్ట్స్ తగినంతగా శరీరాన్ని కప్పి ఉండాలి మరియు ఆమోదిత స్థాయి పొడవుతో ఉండాలి.
- టాప్స్ మరియు బాటమ్ లు కచ్చితంగా లోపలి దుస్తులని కప్పి ఉంచాలి.
- సూచించబడని సన్ గ్లాసెస్ ని స్కూల్ పర్యావరణంలో ధరించకూడదు.
- దుస్తుల మీద చెయిన్లు, హ్యాండ్ కప్స్, మరియు ఇతర లోహ సంబంధిత ఆభరణాలకి అనుమతి లేదు.
- హ్యాట్స్, బందనాస్, హుడ్స్ మరియు ఇతర తలని కప్పే వాటిని స్కూల్లో ధరించకూడదు.
- ప్రవర్తనా నియమావళిలో నిషేధించిన ప్రవర్తనకి సంబంధించిన లేదా సూచించే వాటితో సహా తగిన విధంగా లేని స్లోగన్లు మరియు/లేదా గ్రాఫిక్స్ లాంటివేవీ దుస్తుల మీద ప్రదర్శించరాదు.

## అధికారిక అనుమతి లేకుండా స్కూల్ వదలి వెళ్లడం

ట్రాయ్ స్కూల్ డిస్ట్రిక్ ఒక క్లోజ్డ్ క్యాంపస్ నిర్వహిస్తోంది, అంటే., స్కూల్ రోజులో విద్యార్థులందరూ ఖచ్చితంగా స్కూల్ ప్రదేశంలోనే ఉండాలి, అటెండెన్స్ ఆఫీస్ లేదా ప్రిన్సిపాల్ నుంచి అధికారిక అనుమతి లేకుండా సెలవు మీద వెళ్లకూడదు.

## సాంకేతికత దుర్వినియోగం

తరగతి గది సాంకేతికత ఉపయోగం వ్యక్తిగతం లేదా డిస్ట్రిక్ అయినా సరే, దానిని టీచర్లు మరియు అడ్మినిస్ట్రేటర్లు పరిశీలిస్తుంటారు. అదనపు దుర్వినియోగ సమాచారం కోసం అధ్యాయం 5 చూడండి.

## సెల్ ఫోన్ అసందర్భ ఉపయోగం

టీచర్ లేదా అడ్మినిస్ట్రేటర్ ద్వారా అనుమతి ఉంటే తప్ప సాధారణ స్కూల్ పనివేళల్లో స్కూల్ భవనంలో ఏ విద్యార్థి కూడా స్మార్ట్ ఫోన్లు, సెల్యులార్ ఫోన్లు, లేదా ఇన్ బౌండ్/ ఔట్ బౌండ్ కమ్యూనికేషన్ సామర్థ్యాలు కలిగిన ఇతర ఉపకరణాలని ఉపయోగించడం లేదా ప్రదర్శించడం చేయరాదు.

## ఆలస్యం

తరగతి ప్రారంభమయయే సమయానికి విద్యార్థులు వారి తరగతి గదిలో మరియు/ లేదా వారి స్థానంలో ఉండకపోవడం జరిగితే అది ఆలస్యం కిందకు వస్తుంది.

## గైర్హాజరు

అనుమతి లేకుండా స్కూల్ నుంచి వెళ్లడాన్ని గైర్హాజరుగా పేర్కొనడం జరుగుతుంది; తగిన విధంగా చెక్-ఇన్ మరియు చెక్-ఔట్ ప్రక్రియలతో కూడిన హాజరు లేకపోవడం. స్కూల్ కి క్రమం తప్పకుండా రావడం మరియు తరగతులకి సమయానికి చేరుకోవడం మరియు పేర్కొన్న కార్యకలాపాలు పూర్తి చేయడం విద్యార్థులు మరియు తల్లితండ్రుల ఇద్దరి బాధ్యత. (MCL 380.1561).

## క్రమశిక్షణ పద్ధతి - స్థాయి I ఉల్లంఘనలు

**మొదటి మరియు తరువాతి ఉల్లంఘనలు: అడ్మినిస్ట్రేటివ్ కాంటాక్టులు** (క్రింద పేర్కొన వాటిలో ఒకటి లేదా ఎక్కువ):

1. పేరెంట్ నోటిఫికేషన్
2. తీవ్రమైన మందలింపు
3. డిటెన్షన్
4. ప్రవర్తన కాంట్రాక్ట్/క్రమశిక్షణ పరిశీలన
5. సస్పెన్షన్ (మూడు రోజులకి మించకుండా)
6. స్కూల్ రోజ సమయంలో లేదా తరువాత కార్యకలాపాల నుంచి సస్పెన్షన్
7. అవసరమైతే, బయటి సంస్థకి రెఫరల్ చేయడం

8. సాంకేతికత ఉల్లంఘనలు - అడ్మినిస్ట్రేషన్ నిర్ణయించిన విధంగా పాస్ వర్డ్ మరియు సాంకేతికత అధికారాల నష్టం.
9. పునరుద్ధరణ పద్ధతులు వర్తిస్తాయి

**స్థాయి I ఉల్లంఘనల విషయంలో నిరంతర అవిధేయత అనేది సస్పెన్షన్ కోసం సిఫార్సు చేయడం, సెమిస్టర్ లేదా స్కూల్ ఏడాది నుంచి తొలగించడాన్ని పెండింగ్ లో ఉంచి దాని గురించి గుర్తు చేయడం.**

## స్థాయి II ఉల్లంఘనలు

స్థాయి II ఉల్లంఘన అనేది విద్యార్థి ఏదైనా ప్రవర్తన స్కూల్ యొక్క ప్రవాభశీల పనితీరు లేదా అభ్యసన పర్యావరణాన్ని తీవ్రస్థాయిలో ఆటంక పరిచేది లేదా జోక్యం చేసుకునేదిగా ఉంటుంది. అయితే, ఇది స్థాయి III ఉల్లంఘన స్థాయిలో తీవ్రమైనది కాదు.

**స్థాయి II ఉల్లంఘనలు క్రిండి విధంగా ఉంటాయి, అయితే, అవి క్రింది వాటికి మాత్రమే పరిమితం కాదు:**

### అకడమిక్ దుష్ప్రవర్తన

క్లాస్ వర్క్ కాపీ చేయడం లేదా సప్లై చేయడం, హోంవర్క్, టెస్ట్ లు మొదలైనవాటితో సహా దొంగిలించడం, మోసం చేయడం. వ్యక్తిగత ప్రయోజనం, లేదా మెటీరియల్ అనధికార ప్రాప్తత కోసం టీచర్ ఫైల్, పేపర్ లేదా ఎలక్ట్రానిక్, లేదా టీచర్ డెస్క్ లోకి చూడడం.

### దాడి లేదా బ్యాటరీ/బెదిరింపు/ఉద్రేకం

ఆయుధం లేకుండా, శరీరాన్ని స్పృశించి లేదా స్పృశించకుండా మరియు గాయం లేకుండా ఇతరులకి భయం కలిగించడం లేదా హాని చేసే ప్రయత్నం చేయడం లేదా హింసని ప్రేరేపించే లేదా ప్రోత్సహించే పనులు చేయడం. విద్యార్థులు పరస్పరం గౌరవనీయ పద్ధతిలో వ్యవహరించాలి. దూషణ పదజాలం ఉపయోగించడం ఏమాత్రం సహించబడదు. ఏ విద్యార్థి కూడా కోపం తెప్పించేలా ప్రవర్తించడం, ఇతర విద్యార్థులకి రాతలు, లేదా సంకేతాల ద్వారా అసభ్య మరియు/లేదా అశ్లీల సంభాషణలు చేయకూడదు.

## వేధింపులు/సైబర్ వేధింపులు

పూర్తి వివరాల కోసం అధ్యాయం 6 చూడండి.

## విద్యా ప్రక్రియకి భంగం కలిగించడం

స్కూల్ కార్యకలాపాల్లో దేనికైనా లేదా క్రమబద్ధమైన మరియు సురక్షిత కార్యకలాపానికి తీవ్రస్థాయిలో భంగం కలిగించడం లాంటి ప్రవర్తన దీని కిందకు వస్తుంది. అలాగే, నిబంధనల పరంగా నేరపూరిత స్వభావం కలిగిన ప్రవర్తనలు కూడా ఉపేక్షించబడవు. విద్యా ప్రక్రియకి భంగం కలిగించే లేదా జోక్యం చేసుకునే ప్రవర్తనలు (అంటే., పరుగు, జంప్ చేయడం, అరవడం, గోలచేయడం, ఏడవడం, ఉద్దేశపూర్వకంగా లేదా ఉద్దేశపూర్వకంగా కానప్పటికీ ఇతర విద్యార్థులతో శారీరకంగా తలపడడం లాంటి తీవ్రమైన ప్రవర్తన) నిషేధించడమైనది.

## పోట్లాట

ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది మధ్య ఉద్రేకపూరిత గొడవ.

## మంట అంటుకునే పదార్థాలు - ఉపయోగించడం లేదా కలిగి ఉండడం

విస్ఫోటనం చెందే లేదా మంట అంటుకునే పదార్థాలతో తయారైన ఉపకరణాలు (ప్రభుత్వ చట్టం ప్రకారం గుర్తించబడిన క్లాస్ బి మరియు క్లాస్ సి ఫైర్ వర్క్స్ తో పాటు ఇతర ఫైర్ వర్క్స్)ఉపయోగించడం లేదా కలిగి ఉండడం.

## ఫోర్జరీ/తప్పుడు సమాచారం ఇవ్వడం లేదా అబద్ధం చెప్పడం

అబద్ధం చెప్పడం మరియు/లేదా స్కూల్ డిస్ట్రిక్ పర్సనల్ కి ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇవ్వడం.

## జూదం

డబ్బు, ఇతర విలువైన వస్తువులు పందెం కాస్తూ ఆడే క్రీడల్లో పాల్గొనడం మరియు/ లేదా అనుచిత ప్రవర్తన.

## వేధింపు

మాటల ద్వారా, మారుపేర్ల తో పిలవడం ద్వారా, బొమ్మలు మరియు వ్రాతల ద్వారా, సెల్ ఫోన్ల ద్వారా లేదా ఇంటర్నెట్ ద్వారా; లేదా భౌతికంగా బెదిరిచడం ద్వారా, హాని చెయ్యడం, అవమానపరచడం. జాతి, రంగు, జాతీయత మూలం, లింగత్వం లేదా అంగవైకల్యం, అలాగే బాధితుల పౌర హక్కుల ఆధారంగా వేధించడం.

## సాంకేతికత వనరుల అసందర్భ ఉపయోగం

అక్రమం, సముచితం కాదు, లేదా అశ్లీలత ఉద్దేశితమైనదని ఈ గైడ్ లో పేర్కొన్న సాంకేతికత వనరులని విద్యార్థులు ఉపయోగించడం; డిస్ట్రిక్ కి సంబంధించిన లేదా ఏదైనా ఇతర మూడో పక్షానికి చెందిన లేదా విద్యార్థి ఆమోదిత ఉపయోగ విధానాన్ని ఉల్లంఘించే ఉపకరణాలు లేదా సర్వీసుల పాస్ వర్డులు, ప్రాప్తత, నియంత్రణ లేదా డిసేబుల్ లాంటివి అనధికారికంగా చేయడం, విధ్వంసం చేయడం లేదా దుర్వినియోగం చేయడం. అదనపు సమాచారం కోసం అధ్యాయం 5 చూడండి.

## అవిధేయత

సముచిత అభ్యర్థన లేదా సూచన అనుసరించడానికి మాటలతో లేదా సైగలతో నిరాకరించడం. ఒక సూచించబడిన క్రమశిక్షణ చర్య పూర్తి చేయడంలో వైఫల్యం కూడా ఇందులో భాగమే.

## ఆలస్యం చేయడం

అనధికారిక ప్రదేశంలో ఉండడం, స్కూల్ సంబంధిత ప్రదేశాల నుంచి వెళ్లాలని స్కూల్ పర్సనల్ చెప్పినప్పటికీ ఆలస్యం చేయడం. వెళ్లిపోవాలని చెప్పినప్పటికీ, అడ్మినిస్ట్రేషన్ అనుమతి లేకుండా, సిబ్బంది పర్యవేక్షణ లేకుండా ఒక విద్యార్థి చట్టబద్ధమైన ప్రయోజనం లేకుండా స్కూల్ పరిసరాల్లో 30 నిమిషాల కంటే ఎక్కువసేపు ఉంటే దానిని ఆలస్యం చేయడంగా పరిగణిస్తారు. అతిక్రమణ ఆరోపణలు మరియు లేదా స్కూల్ క్రమశిక్షణ ఉల్లంఘనల కిందకి వస్తుంది.

## సెక్స్ టింగ్

లైంగికపరంగా అసభ్యమైన సందేశాలు, ఫోటోగ్రాఫులు, గ్రాఫిక్ ఇమేజలు మరియు/ లేదా వీడియోలని ఎలక్ట్రానిక్ రూపంలో ఇతర వ్యక్తులకి పంపడం లేదా స్వీకరించడం. "సెక్స్ టింగ్" అనేది సముచితం కాని మరియు నిషేధిత ప్రవర్తన మాత్రమే కాదు. అది అనేక రాష్ట్ర మరియు స్థానిక చట్టాలనూ ఉల్లంఘిస్తుంది.

పోర్నోగ్రాఫిక్ మరియు/లేదా లైంగికంగా ఆమోదితం కాని సమాచారం కలిగి ఉండడం, ఉత్పత్తి చేయడం, మరియు పంపిణీ చేయడం ద్వారా ఎదురయ్యే నేరారోపణ పరిణామాలు మరియు అపరాధాల గురించి విద్యార్థులు మరియు వారి తల్లితండ్రులు అవగాహన కలిగి ఉండాలి. ఉల్లంఘనలకి పాల్పడిన వారిపై నేరారోపణతో పాటు వారిపై లైంగిక అపరాధి అనే ముద్రపడుతుంది. ఏదైనా వీడియో చిత్రం ఒకసారి ఇంటర్నెట్ లోకి చేరితే దాన్ని వందల, వేల మంది కాపీ చేస్తారనే విషయాన్ని తల్లితండ్రులు మరియు విద్యార్థులు తప్పకుండా అర్థం చేసుకోవాలి.

సెక్స్ టింగ్ కి పాల్పడే విద్యార్థులందరినీ పోలీసులకి మరియు/లేదా సంబంధిత సంస్థలకి అప్పగించడం జరుగుతుంది.

## పొగతాగడం, పొగాకు ఉత్పత్తులు, ఇ-సిగరెట్లు, ఎలక్ట్రానిక్ వేపర్ ఇన్ హీలేషన్ డివైజులు మరియు ఆయిల్స్, మరియు/లేదా డ్రగ్ పెర్నాలియా కలిగి ఉండడం లేదా ఉపయోగం

ఏదైనా పొగాకు ఉత్పత్తులు కలిగి ఉండడం, పట్టుకోవడం, పొగతాగడం, అమ్మడం లేదా బదిలీ చేయడం లేదా పొగాకు ఉత్పత్తులని (అంటే., సిగార్లు, పైపులు, సిగరెట్లు, నశ్యం లేదా నమిలే పొగాకు) మరేదైనా రూపంలో వినియోగించడం నిషేధించబడింది.

ఇ-సిగరెట్లు మరియు వేపర్ ఇన్‌హీలేషన్ ఉపకరణాలతో పాటు వి2, జల్, ఇ-కిట్, హలో, ఆస్పైర్, మరియు మిగ్ లాంటి బ్రాండ్‌లకు పరిమితం కాకుండా అన్ని రకాల రిక్రియేషనల్ ఇన్‌హీలేషన్ పరికరాలు నిషేధించబడ్డాయి. బ్యాటెర్, ఆటోమైజర్, మరియు ఇ-లిక్విడ్ (జ్యూస్ లేదా ఆయిల్)తో సహా దాదాపు అన్ని ఎలక్ట్రానిక్ వేపర్ ఇన్ హీలేషన్ ఉపకరణాలు. కేవలం ఇ-లిక్విడ్ లాంటి ఎలక్ట్రానిక్ ఉపకరణాల విడి భాగాలు కలిగి ఉండడం కూడా నిషేధించడమైనది.

బాంగ్స్, పైప్స్, మొదలైన డ్రగ్ పారాఫెర్నాలియా కలిగి ఉండడం కూడా నిషేధించడమైనది.

## ఇతరుల వస్తువులని దొంగిలించడం, కలిగి ఉండడం లేదా బదిలీ చేయడం

***($100 కంటే తక్కువ విలువైనవి)***

ఇతరుల వస్తువులని తీసుకోవడం లేదా బదిలీ చేయడం అంటే., $100 విలువైన వస్తువులని దాని యజమాని (లేదా కాపీరైట్ హక్కుదారు) సమ్మతి లేకుండా ఇతర విద్యార్థి, పెద్దవారు, లేదా స్కూల్ వస్తువులు తీసుకోవడం.

## అతిక్రమణ

సరైన కారణం లేదా అధికారిక పరిమితి లేకుండా స్కూల్ భవంతిలోకి ప్రవేశించడం (సస్పెండ్ కాబడిన విద్యార్థులకీ ఇది వర్తిస్తుంది).

## ధ్వంసం చేయడం (*$100* కంటే తక్కువ విలువైన వస్తువులు)

స్కూల్ ఆస్తి లేదా ఇతరుల ఆస్తిని ఉద్దేశపూర్వకంగా లేదా నిర్లక్ష్యంతో ధ్వంసం చేయడం, పాడు చేయడం, డ్యామేజ్ చేయడం.

## అసభ్యత/అమర్యాద

నేరపూరితమైన, అమర్యాదకరమైన లేదా అసభ్యకరమైన భాష రాయడం లేదా మాట్లాడడం, సంకేత భాష, సంజ్ఞలు, ప్రదర్శన, చేష్టలు లేదా ప్రదర్శించడం మొదలైనవి.

## <u>క్రమశిక్షణ పద్ధతి - స్థాయి II ఉల్లంఘనలు</u>

**మొదటి నేరం: అడ్మినిస్ట్రేటివ్ కాంటాక్ట్** (కింద పేర్కొన్న వాటిలో ఒకటి లేదా ఎక్కువ)

1. పేరెంట్ నోటిఫికేషన్
2. తీవ్రమైన మందలింపు
3. గరిష్టంగా ఐదు-రోజుల సస్పెన్షన్
4. ప్రవర్తన కాంట్రాక్ట్/క్రమశిక్షణ పరిశీలన
5. పోలీస్ నోటిఫికేషన్ లేదా ఒక ప్రొఫెషనల్ సంస్థకి రెఫరల్
6. పునరుద్ధరణ/యధాస్థితికి తేవడం
7. సాంకేతికత - ఒక సెమిస్టర్ కి పాస్ వర్డ్/సాంకేతికత హక్కుల నష్టం
8. పునరుద్ధరణ పద్ధతులు వర్తిస్తాయి

**రెండవ అడ్మినిస్ట్రేటివ్ కాంటాక్ట్** (కింది వాటిలో ఒకటి లేదా ఎక్కువ):

1. పేరెంట్ నోటిఫికేషన్

2. తీవ్రమైన మందలింపు
3. గరిష్టంగా ఏడు-రోజుల సస్పెన్షన్
4. ప్రవర్తన కాంట్రాక్ట్/క్రమశిక్షణ పరిశీలన
5. పోలీస్ నోటిఫికేషన్ లేదా అవసరమైన పక్షంలో ఒక ప్రొఫెషనల్ సంస్థకి రెఫరల్
6. వర్తించే విధంగా పునరుద్ధరణ/యధాస్థితికి తేవడం
7. సాంకేతికత - స్కూల్ సంవత్సరానికి పాస్ వర్డ్/సాంకేతికత హక్కుల నష్టం.
8. పునరుద్ధరణ పద్ధతులు వర్తిస్తాయి

**తదుపరి అడ్మినిస్ట్రేటివ్ కాంటాక్ట్స్** (కింది వాటిలో ఒకటి లేదా ఎక్కువ)

1. పేరెంట్ నోటిఫికేషన్
2. తీవ్రమైన మందలింపు
3. విచారణ పెండింగ్ లో పెట్టడం
4. పది-రోజుల సస్పెన్షన్ లేదా స్కూల్ సంవత్సరంలో మిగిలిన కాలానికి స్కూల్ నుంచి తొలగించడం
5. పోలీస్ నోటిఫికేషన్ లేదా అవసరమైన పక్షంలో ఒక ప్రొఫెషనల్ సంస్థకి రెఫరల్
6. బహిష్కరణకి సిఫార్సు
7. వర్తించే విధంగా పునరుద్ధరణ/యధాస్థితికి తేవడం
8. సాంకేతికత - సాంకేతికత హక్కులకి సంబంధించి శాశ్వత నష్టం
9. పునరుద్ధరణ పద్ధతులు వర్తిస్తాయి

**స్థాయి II ఉల్లంఘనల విషయంలో నిరంతర అవిధేయత అనేది సస్పెన్షన్ కోసం సిఫార్సు చేయడం, సెమిస్టర్ లేదా స్కూల్ నుంచి ఏడాది తొలగించడాన్ని పెండింగ్ లో ఉంచి దాని గురించి గుర్తు చేయడానికి దారిస్తుంది.**

## <u>స్థాయి III ఉల్లంఘనలు</u>

స్థాయి III ఉల్లంఘన అనేది అన్నిరకాల తీవ్రమైన స్వభావంతో కూడిన ప్రవర్తనతో పాటు ఎక్కువ తీవ్రమైన స్వభావంతో స్థాయి I లేదా స్థాయి II ఉల్లంఘనలకి పాల్పడడం కిందకి వస్తుంది. ఇది స్కూల్ ప్రభావవంతమైన మరియు సురక్షితమైన పనితీరుకి తీవ్రమైన ఆటంకంగా లేదా జోక్యంగా మారుతుంది.

**స్థాయి III ఉల్లంఘనలు క్రింది విధంగా ఉంటాయి, అయితే, అవి క్రింది వాటికి మాత్రమే పరిమితం కాదు:**

## తీవ్రమైన దాడి మరియు బ్యాటరీ

బాధితులని కొట్టడం లేదా చట్టవ్యతిరేక రీతిలో తాకడం: 1) ఆయుధం లేకుండా మరియు గాయమయ్యేలా కొట్టడం; 2) ఆయుధంతో లేదా ఇతర వస్తువులని ఆయుధంలా ఉపయోగించడం; లేదా 3) ఆయుధం ఉపయోగించే ప్రయత్నం చేయడం.

## ఆస్తి దహనం

ప్రాణానికి లేదా ఆస్తికి ప్రమాదకరంగా పరిణమించే విధంగా అనధికారిక మంటలు, పొగ లేదా పేలుడు పదార్థాలు ఉపయోగించడం.

## బ్రద్ధలు చేయడం మరియు ప్రవేశించడం

అధికారిక అనుమతి లేకుండా ఏదైనా బ్రద్ధలు కొట్టడం ద్వారా స్కూల్ భవనం, ఫెసిలిటీ, కార్యాలయం, గది, నిల్వ ప్రదేశం లేదా ఇతర గదుల్లోకి ప్రవేశించడం.

## వేధింపులు/సైబర్ వేధింపులు *(అధ్యాయం 6 పరిశీలించండి)*

వేధింపు అనగా: వ్రాతల ద్వారా గానీ, మాటల ద్వారా గానీ, శారీరక ప్రవర్తన ద్వారా గానీ, ఇంటర్నెట్ ద్వారా గానీ ఒక విద్యార్థికి హాని కలిగించేలా మరో విద్యార్థి ప్రవర్తించడం:

- దాంతో పాటుగా తోటి విద్యార్థి యొక్క విద్యాపరమైన అవకాశాలను లేదా లాభాలను అతడికి/ఆమెకి అందకుండా అడ్డుకోవడం;
- తోటి విద్యార్థికి భౌతికంగా హని కలిగించడం ద్వారా లేదా మానసికంగా బాధకు గురిచేయడం ద్వారా అతడి/ఆమె చదువు లేదా ఇతర కార్యక్రమాల్లో పాల్గొనే సామర్థ్యాన్ని దెబ్బతీయడం;
- ఇది విద్యార్థి యొక్క శారీరక లేదా మానసిక ఆరోగ్యంపైన హానికరమైన ప్రభావాన్ని చూపుతుంది;

పాఠశాల యొక్క క్రమబద్ధమైన పనితీరు మీద కూడా గణనీయమైన ప్రభావం చూపుతుంది.

సైబర్ వేధింపులు అనగా (ఉదా: ఏడ్పించడం, అబద్ధాలు చెప్పడం, ఆటపట్టించడం, అనాగరికమైన లేదా తిట్లతో కూడిన వ్యాఖ్యలు చెయ్యడం, పుకార్లు వ్యాప్తి చెయ్యడం, బెదిరించడం లేదా తీవ్రమైన వ్యాఖ్యలు చెయ్యడం వంటివి) ఈ మెయిల్స్ ద్వారా, చాట్ ద్వారా, ఇన్స్టాంట్ మెసేజింగ్ ద్వారా, వెబ్ సైట్ల ద్వారా (బ్లాగుల ద్వారా) ఎస్ఎంఎస్ ల ద్వారా పంపించడం, వీడియోల ద్వారా, ఫోటోలను వెబ్ సైట్లలో పోస్ట్ చెయ్యడం లేదా సెల్ ఫోన్స్ లో పంపించడం లాంటి ఎలాంటి వేధింపైనా కావచ్చు.

సైబర్ వేధింపు అనేది స్కూల్ పనివేళల్లో లేదా స్కూల్ పరిసరాల్లో జరిగితే ట్రాయ్ స్కూల్ డిస్ట్రిక్ ద్వారా క్రమశిక్షణ చర్య తీసుకోబడుతుంది (అధ్యాయం 6 చూడండి). అదనంగా, స్కూల్ పనివేళలకి తర్వాత లేదా స్కూల్ ప్రాంగణానికి వెలుపల జరిగే సైబర్ వేధింపుల కారణంగా అకడమిక్ మరియు అదనపు అభ్యసన పర్యావరణానికి వస్తుపరమైన విధ్వంసం ఏర్పడితే క్రమశిక్షణ చర్య తీసుకునే అవకాశంతో పాటు స్థానిక పోలీసు అధికారులకి అప్పగించే అవకాశం ఉంది.

## తప్పుడు హెచ్చరిక, బాంబ్ భయం, లేదా దేనితోనైనా ట్యాంపరింగ్ చేయడం

## ఫైర్ సేఫ్టీ డివైజ్ *(ఇందులో "911" కాల్స్ కూడా భాగం)*

ఉద్దేశపూర్వకంగా లేదా కావాలనే తప్పుడు హెచ్చరిక చేయడం, బాంబ్ ఉందంటూ భయపెట్టడం లేదా ఏదైనా ఫైర్ సేఫ్టీ ఉపకరణంతో ట్యాంపరింగ్ చేయడం.

## నేరపూరిత దాడి

ఏదైనా ఆయుధంతో ఉద్దేశపూర్వకంగా భౌతిక హాని తలపెట్టేలా కొట్టడం లేదా కొట్టడానికి ప్రయత్నించడం.

## పోట్లాట

ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది మధ్య ఉద్రేకపూరిత గొడవ.

## వేధింపు

వేధింపులు అనేవి అనేకరకాలుగా ఉంటాయి. మాటల ద్వారా, మారుపేర్ల తో పిలవడం ద్వారా, బొమ్మలు మరియు వ్రాతల ద్వారా, సెల్ ఫోన్ల ద్వారా లేదా

ఇంటర్నెట్ ద్వారా; లేదా భౌతికంగా బెదిరిచడం ద్వారా, హాని చెయ్యడం, అవమానపరచడం లాంటివన్నీ వేధింపుల కిందకే వస్తాయి.

## సాంకేతికత వనరుల అసందర్భ ఉపయోగం

అక్రమం, సముచితం కాదు, లేదా అశ్లీలత ఉద్దేశితమైనది లేదా విద్యార్థి ఆమోదించిన ఉపయోగ విధానంలోని నిబంధనలని ఉల్లంఘించేవిగా ఈ గైడ్‌లో పేర్కొన్న సాంకేతికత వనరులని ఉపయోగించడం.

## ఆయుధం లేదా ప్రమాదకర పరికరం కలిగి ఉండడం లేదా దాచి ఉంచడం

ఏ రకమైన ఆయుధం గానీ లేదా ప్రమాదకర పరికరం, ఉపకరణం, మెటీరియల్, కత్తి, గన్, మెటల్ నుకెల్స్, పనిముట్లు, దండం, పెప్పర్ గ్యాస్, మొదలగునవి లేదా ఆయుధంగా పరిగణించబడే ఏదైనా ఇతర వస్తువు కలిగి ఉండడం లేదా దాచి ఉంచడం. ఇవి కూడా ఆయుధాలుగానే పరిగణించబడుతాయి.

## దోపిడీ లేదా లాక్కోవడం

ఇతరుల నుంచి బలవంతంగా లేదా ప్రాణ హాని తలపెట్టేలా భయపెట్టి డబ్బు, వస్తువులు, సర్వీసులు లేదా సమాచారాన్ని తీసుకునే చర్యకి పాల్పడడం.

## దొంగిలించడం, ఆధీనంలో ఉంచుకోవడం, లేదా ఇతరుల ఆస్తిని బదిలీ చేయడం.

### *($100* విలువైన లేదా అంతకంటే ఎక్కువ*)*

$100 లేదా అంతకంటే ఎక్కువ విలువైన ఆస్తిని దాని యజమాని (లేదా కాపీరైట్ హక్కుదారు) అనుమతి లేకుండా ఇతరుల ఆస్తిని ఆధీనంలోకి తీసుకోవడం లేదా బదిలీ చేయడం.

## ఉపయోగించడం, ఆధీనంలో ఉంచుకోవడం, విక్రయించడం, పంపిణీ చేయడం లేదా డ్రగ్స్ లేదా మద్యం ప్రభావంలో ఉండడం**

చట్టం ద్వారా నిర్వచించబడిన ఆల్కహాల్, మరియు గంజాయి, మరియు నియంత్రిత పదార్థాలు మాత్రమే కాకుండా, ఇతర అక్రమ పదార్థాలని వ్యక్తిగతంగా కలిగి ఉండడం లేదా అతని వస్తువుల్లో దాచి ఉంచడం, లేదా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా

విక్రయించడం, లేదా ఫిజీషియన్ ద్వారా ప్రత్యేకించి సూచించని పోలిక కలిగిన (నకిలీ) నియంత్రిత పదార్థాలు కలిగి ఉండడం.

## విధ్వంసం *($100* కంటే ఎక్కువ విలువైన*)*

ఇతరుల ఆస్తి, అంటే., విద్యార్థి, పెద్దవాళ్లు, లేదా స్కూల్‌కి సంబంధించిన ఆస్తిని ఉద్దేశపూర్వకంగా లేదా నిర్లక్ష్యంగా ధ్వంసం చేయడం లేదా పాడు చేయడం.

## క్రమశిక్షణ పద్ధతి - స్థాయి III ఉల్లంఘనలు

**మొదటి మరియు తరువాతి అడ్మినిస్ట్రేటివ్ కాంటాక్ట్**:

1. పేరెంట్ నోటిఫికేషన్
2. విచారణ పెండింగ్ లో పెట్టడం
3. ప్రవర్తన కాంట్రాక్ట్/క్రమశిక్షణ కాంట్రాక్ట్ (ఐచ్ఛికం)
4. తగినవిధంగా తగిన విధాన సంస్థతో నివేదిక లేదా ఫిర్యాదు నమోదు
5. పునరుద్ధరణ/యధాస్థితికి తేవడం (వర్తించినట్లయితే)
6. కనీసం పది రోజులు స్కూలు నుంచి తొలగించాలని సిఫారసు, స్కూలు సంవత్సరంలో మిగిలిన భాగం (సముచితమైనట్లయితే), లేదా బహిష్కరణ కొరకు సిఫారసు (ఒకవేళ సముచితమైనట్లయితే)
7. సాంకేతికత - హక్కుల శాశ్వత నష్టం.
8. పునరుద్ధరణ పద్ధతులు వర్తిస్తాయి

**చట్టవ్యతిరేక పదార్థాలు కలిగి ఉండడం లేదా ఉపయోగించిన సందర్భాల్లో, అది విద్యార్థి తొలి నేరమై ఉన్న పక్షంలో, ఆ విద్యార్థికి చట్టవ్యతిరేక పదార్థాల నిరోధ విద్యా కార్యక్రమం మరియు/లేదా సమాజ ప్రాయోజిత నేర ప్రవృతి నుంచి తప్పించే కార్యక్రమం కింద అడ్మినిస్ట్రేటర్లు సస్పెన్షన్ కాల పరిమితి తగ్గించే ప్రయత్నం చేస్తారు. అలాంటి సందర్భాల్లో, అనుబంధ విద్య మరియు పాల్గొనే అవసరాలు మరియు పూర్తి కావడానికి సమయం లాంటి విషయాల్లో నిర్ణయం కోసం విద్యార్థులు మరియు తల్లితండ్రులతో అడ్మినిస్ట్రేటర్లు కలిసి పనిచేస్తారు.

## చట్టపరమైన ఉల్లంఘనలు

కింద పేర్కొన్న నేరాల విషయంలో విద్యార్థి సస్పెన్షన్ లేదా బహిష్కరణ కోసం పునరుద్ధరించిన స్కూల్ నియమావళి అందుబాటులో ఉంది; అయితే, స్కూల్

ఆస్తిలో, స్కూల్ వాహనంలో, లేదా స్కూల్ సంబంధిత చర్యలో తుపాకి కలిగి ఉండడం మినహా మిగిలిన అన్ని నేరాల్లో, విద్యార్థి సస్పెన్షన్ లేదా బహిష్కరణ సరైనదేనా అని నిర్ణయించడానికి నిర్ణయ కర్త ముందుగా 7 కారకాలని పరిగణనలోకి తీసుకుంటాడు.

## అపరాధాలు

**1. ఆస్తి దహనం (MCL 380.1311(2))**

ఎవరైనా విద్యార్థి స్కూల్ భవనం లేదా స్కూల్ పరిసరాల్లో దహనానికి పాల్పడితే, ఆ విద్యార్థిని శాశ్వతంగా బహిష్కరిస్తారు, అయితే, పునరుద్ధరించిన స్కూల్ కోడ్ MCL 380.1311(6) ప్రకారం ఆ విద్యార్థిని తిరిగి తీసుకునే అవకాశం ఉంది.

ఆస్తి దహనం నేరం మీద ఒక విద్యార్థిని సస్పెండ్ లేదా బహిష్కరించడానికి ముందు, కింద పేర్కొన్న 7 పునరుద్ధరణ న్యాయ కారకాలని ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకుంటారు.

**2. నేరపూరిత లైంగిక ప్రవర్తన (MCL 380.1311(2))**

ఎవరైనా విద్యార్థి MCL 380.1311(2)ని ధిక్కరిస్తూ స్కూల్ భవనం లేదా స్కూల్ పరిసరాల్లో లైంగిక కార్యకలాపాలకు పాల్పడితే, ఆ విద్యార్థిని శాశ్వతంగా బహిష్కరిస్తారు, అయితే, పునరుద్ధరించిన స్కూల్ కోడ్ MCL 380.1311(6) ప్రకారం ఆ విద్యార్థిని తిరిగి తీసుకునే అవకాశం ఉంది.

నేరపూరిత లైంగిక ప్రవర్తన నేరం మీద ఒక విద్యార్థిని సస్పెండ్ లేదా బహిష్కరించడానికి ముందు, కింద పేర్కొన్న 7 పునరుద్ధరణ న్యాయ కారకాలని ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకుంటారు.

3. **తుపాకి మాత్రమే కాకుండా ప్రమాదకర ఆయుధం కలిగి ఉండడం (MCL 380.1311(2))**

ఎవరైనా విద్యార్థి ఆయుధ రహిత స్కూల్ ప్రదేశంలో తుపాకి లాంటిదే కాకుండా ఇతర ఏదైనా ప్రమాదకర ఆయుధం కలిగి ఉంటే ఆ విద్యార్థిని శాశ్వతంగా

బహిష్కరిస్తారు, అయితే, పునరుద్ధరించిన స్కూల్ కోడ్ MCL 380.1311(6) ప్రకారం ఆ విద్యార్థిని తిరిగి తీసుకునే అవకాశం ఉంది.

తుపాకీ మాత్రమే కాకుండా ప్రమాదకర ఆయుధం కలిగి ఉన్న నేరం మీద ఒక విద్యార్థిని సస్పెండ్ లేదా బహిష్కరించడానికి ముందు, కింద పేర్కొన్న 7 పునరుద్ధరణ న్యాయ కారకాలని ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకుంటారు.

7 పునరుద్ధరణ న్యాయ కారకాలను పరిగణనలోకి తీసుకోవడంతో పాటు, ఒకవేళ విద్యార్థి కింద పేర్కొన్న వాటిలో కనీసం ఒక అంశాన్ని స్పష్టంగా మరియు అంగీకరించదగ్గ రీతిలో చెప్పగలిగితే బహిష్కరణ అనేది తప్పనిసరి కాకపోవచ్చు.

(a) విద్యార్థి కలిగి ఉన్న వస్తువు లేదా ఉపకరణాన్ని ఆయుధంగా ఉపయోగించే ఉద్దేశం లేనప్పుడు, లేదా మరో వ్యక్తి దానిని ఆయుధంగా ఉపయోగించడానికి ప్రత్యక్షంగానో లేదా పరోక్షంగానో ఇచ్చే ఉద్దేశం లేనప్పుడు.

(b) విద్యార్థి ఆ ఆయుధాన్ని దురుద్దేశపూర్వకంగా దగ్గర ఉంచుకోలేదని తేలినప్పుడు.

(c) విద్యార్థి కలిగి ఉన్న వస్తువు ప్రమాదకర ఆయుధంగా పరిగణించబడుతుందని అతనికి తెలియనప్పుడు లేదా తెలిసే అవకాశం లేనప్పుడు.

(d) స్కూల్ లేదా పోలీస్ అధికారుల సూచన, అభ్యర్థన, లేదా మార్గ నిర్ధేశం లేదా అనుమతి మేరకు విద్యార్థి ఆ ఆయుధాన్ని కలిగి ఉన్నప్పుడు.

ఒకవేళ విద్యార్థి (a) ద్వారా (d) పేర్కొన్న కారకాల్లో ఏదైనా 1 దాన్ని పేర్కొన్నప్పుడు మరియు ఆ విద్యార్థికి సస్పెన్షన్ లేదా బహిష్కరణ చరిత్ర లేనప్పుడు ప్రమాదకర ఆయుధాన్ని కలిగి ఉన్నాడనే నేరం మీద విద్యార్థిని బహిష్కరించడమనేది సరైన నిర్ణయం కాదనే అవకాశం ఉంది.

బాకు, డిర్క్ స్టిలెటో, 3 అంగుళాల కంటే ఎక్కువ పొడవైన బ్లేడ్, మెకానికల్ పరికరం ద్వారా తెరవబడే జేబు కత్తి, ఇనుప రాడ్ లేదా బ్రాస్ నుకెల్స్ తో సహా ఇతర "ప్రమాదకర ఆయుధం". MCL 380.1313(4).

"ఆయుధ రహిత స్కూల్ ప్రదేశం" అంటే అర్థం స్కూల్ ఆస్తి మరియు విద్యార్థులని స్కూల్ కి తీసుకు రావడానికి లేదా తీసుకు వెళ్లడానికి ఉపయోగించే వాహనం. MCL 750.237a(6)(e).

4. **తుపాకీ కలిగి ఉండడం (MCL 380.1311(2))**

ఎవరైనా విద్యార్థి ఆయుధ రహిత స్కూల్ ప్రదేశంలో తుపాకి లాంటిదే కాకుండా ఇతర ఏదైనా ప్రమాదకర ఆయుధం కలిగి ఉంటే ఆ విద్యార్థిని శాశ్వతంగా బహిష్కరిస్తారు, అయితే, పునరుద్ధరించిన స్కూల్ కోడ్ MCL 380.1311(6) ప్రకారం ఆ విద్యార్థిని తిరిగి తీసుకునే అవకాశం ఉంది.

తుపాకీ కలిగి ఉన్న కారణంగా ఎవరైనా విద్యార్థిని సస్పెండ్ లేదా బహిష్కరణ చేసే ముందు కింద పేర్కొన్న 7 పునరుద్ధరణ న్యాయ కారకాలు పరిగణనలోకి తీసుకోబడవు. అయితే, విద్యార్థి కింద పేర్కొన్న వాటిలో కనీసం 1 అంశాన్ని స్పష్టంగా మరియు అంగీకరించదగ్గ రీతిలో చెప్పగలిగితే బహిష్కరణ అనేది తప్పనిసరి కాకపోవచ్చు.

(a) విద్యార్థి కలిగి ఉన్న వస్తువు లేదా ఉపకరణాన్ని ఆయుధంగా ఉపయోగించే ఉద్దేశం లేనప్పుడు, లేదా మరో వ్యక్తి దానిని ఆయుధంగా ఉపయోగించడానికి ప్రత్యక్షంగానో లేదా పరోక్షంగానో ఇచ్చే ఉద్దేశం లేనప్పుడు.

(b) విద్యార్థి ఆ ఆయుధాన్ని దురుద్దేశపూర్వకంగా దగ్గర ఉంచుకోలేదని తేలినప్పుడు.

(c) విద్యార్థి కలిగి ఉన్న వస్తువు ప్రమాదకర ఆయుధంగా పరిగణించబడుతుందని అతనికి తెలియనప్పుడు లేదా తెలిసే అవకాశం లేనప్పుడు.

(d) స్కూల్ లేదా పోలీస్ అధికారుల సూచన, అభ్యర్థన, లేదా మార్గ నిర్దేశం లేదా అనుమతి మేరకు విద్యార్థి ఆ ఆయుధాన్ని కలిగి ఉన్నప్పుడు.

ఒకవేళ విద్యార్థి (a) ద్వారా (d) పేర్కొన్న కారకాల్లో ఏదైనా 1 దాన్ని పేర్కొన్నప్పుడు మరియు ఆ విద్యార్థికి సస్పెన్షన్ లేదా బహిష్కరణ చరిత్ర లేనప్పుడు తుపాకీ కలిగి ఉన్నాడనే నేరం మీద విద్యార్థిని బహిష్కరించడమనేది సరైన నిర్ణయం కాదనే అవకాశం ఉంది.

"తుపాకీ" అంటే "అర్థం "(A) ఏదైనా ఆయుధం (స్టార్టర్ గన్ తో సహా) ఒక విస్ఫోటనం ద్వారా ఒక ప్రక్షేపకాన్ని దూరానికి పంపగలిగినది; (B) అలాంటి ఏదైనా ఆయుధం యొక్క ఫ్రేమ్ లేదా రిసీవర్; (C) ఏదైనా తుపాకీ మఫ్లర్ లేదా తుపాకీ సైలెన్సర్; లేదా (D) విధ్వంసం సృష్టించగల ఏదైనా ఉపకరణం." MCL 380.1311(12)(d), citing 18 USC 921 చూడండి.

"ఆయుధ రహిత స్కూల్ ప్రదేశం" అంటే అర్థం స్కూల్ ఆస్తి మరియు విద్యార్థులని స్కూల్ కి తీసుకు రావడానికి లేదా తీసుకు వెళ్లడానికి ఉపయోగించే వాహనం. MCL 750.237a(6)(e).

5. **స్కూల్ ఉద్యోగి, వాలంటీర్, లేదా కాంట్రాక్టర్ మీద భౌతిక దాడి (MCL 380.1311a(1))**

గ్రేడ్ 6 లేదా అంతకంటే పై తరగతికి చెందిన విద్యార్థి స్కూల్ ఉద్యోగి, వాలంటీర్, లేదా కాంట్రాక్టర్ మీద స్కూల్ ఆస్తిలో, స్కూల్ వాహనంలో, లేదా స్కూల్ సంబంధిత పనిలో భౌతక దాడికి పాల్పడితే మరియు ఆ భౌతిక దాడి గురించి స్కూల్ బోర్డ్, సూపరిండెంట్ లేదా బిల్డింగ్ ప్రిన్సిపల్ కి నివేదించబడితే, అప్పుడు ఆ విద్యార్థిని 180 రోజుల పాటు సస్పెండ్ చేస్తారు లేదా బహిష్కరిస్తారు.

మరో విద్యార్థి మీద భౌతిక దాడికి పాల్పడిన నేరం మీద ఒక విద్యార్థిని సస్పెండ్ లేదా బహిష్కరించడానికి ముందు, కింద పేర్కొన్న 7 పునరుద్ధరణ న్యాయ కారకాలని ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకుంటారు.

భౌతిక దాడి అంటే అర్థం బలం లేదా హింస ద్వారా ఇతరులకి భౌతిక నష్టం కలిగించడం. MCL 380.1311a(12)(b).

### 6. ఇతర విద్యార్థి మీద భౌతిక దాడి (MCL 380.1310)

గ్రేడ్ 6 లేదా అంతకంటే పై తరగతికి చెందిన విద్యార్థి మరో విద్యార్థి మీద స్కూల్ ఆస్తిలో, స్కూల్ వాహనంలో, లేదా స్కూల్ సంబంధిత పనిలో భౌతక దాడికి పాల్పడితే మరియు ఆ భౌతిక దాడి గురించి స్కూల్ బోర్డ్, సూపరింటెండెంట్ లేదా బిల్డింగ్ ప్రిన్సిపల్ కి నివేదించబడితే, అప్పుడు ఆ విద్యార్థిని 180 రోజుల పాటు సస్పెండ్ చేస్తారు లేదా బహిష్కరిస్తారు.

మరో విద్యార్థి మీద భౌతిక దాడికి పాల్పడిన నేరం మీద ఒక విద్యార్థిని సస్పెండ్ లేదా బహిష్కరించడానికి ముందు, కింద పేర్కొన్న 7 పునరుద్ధరణ న్యాయ కారకాలని ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకుంటారు.

భౌతిక దాడి అంటే అర్థం బలం లేదా హింస ద్వారా ఇతరులకి భౌతిక నష్టం కలిగించడం.

### 7. బాంబ్ పేరుతో భయపెట్టడం లేదా ఆవిధమైన ఇతర రూపాల్లో భయపెట్టడం

గ్రేడ్ 6 లేదా అంతకంటే పై తరగతికి చెందిన ఒక విద్యార్థి బాంబ్ పేరుతో స్కూల్ భవనం, ఇతర స్కూల్ ఆస్తి, లేదా స్కూల్-సంబంధిత కార్యక్రమానికి ఆటంకం కలిగిస్తే, స్కూల్ బోర్డ్ లేదా కార్యక్రమ రూపకర్త విచక్షణ మేరకు నిర్ణీత కాలం వరకు ఆ విద్యార్థిని సస్పెండ్ లేదా బహిష్కరించడం జరుగుతుంది.

బాంబ్ పేరుతో స్కూల్ భవనం, స్కూల్ ఆస్తి, లేదా స్కూల్-సంబంధిత కార్యక్రమానికి ఆటంకం కలిగించిన  నేరం మీద ఒక విద్యార్థిని సస్పెండ్ లేదా బహిష్కరించడానికి ముందు, కింద పేర్కొన్న 7 పునరుద్ధరణ న్యాయ కారకాలని ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకుంటారు.

## పునరుద్ధరణ న్యాయ కారకాలు

MCL 380.1310d(1) కింద విచారణ సమయంలో, పైన పేర్కొన్న 1, 2, 3, 4, 6, లేదా 7 నేరాల అభియోగంతో ఒక విద్యార్థిని సస్పెండ్ లేదా బహిష్కరించడానికి ముందు, సూపరింటెండెంట్, ప్రిన్సిపల్ లేదా ఇతర నిర్ణయకర్తలు కింది కారకాలు పరిగణనలోకి తీసుకుంటారు:

1. విద్యార్థి వయసు;
2. విద్యార్థి క్రమశిక్షణ చరిత్ర;
3. విద్యార్థికి ఏదైనా అంగవైకల్యం ఉందా;
4. విద్యార్థి పాల్పడిన ఉల్లంఘన లేదా ప్రవర్తనకి సంబంధించిన తీవ్రత;
5. విద్యార్థి పాల్పడిన ఉల్లంఘన లేదా ప్రవర్తన కారణంగా ఇతర విద్యార్థులు లేదా సిబ్బంది సభ్యుల భద్రతకి ఏదైనా ప్రమాదం ఏర్పడిందా;
6. విద్యార్థి పాల్పడిన ఉల్లంఘన లేదా ప్రవర్తన విషయంలో పునరుద్ధరణ పద్ధతలు పాటించే అవకాశం ఉందా;
7. విద్యార్థి పాల్పడిన ఉల్లంఘన లేదా ప్రవర్తనలో తక్కువ జోక్యం మంచిదేనా.

"పునరుద్ధరణ పద్ధతులు" అంటే అర్థం విద్యార్థి అనుచిత ప్రవర్తన ద్వారా బాధితుడికి మరియు స్కూల్ సమాజానికి ఏర్పడిన హానిని సరిచేసే పద్ధతుల గురించి ప్రస్తావించడం.

బహిష్కరణకి గురైన విద్యార్థుల గురించి సోషల్ సర్వీస్‌కు సంబంధించిన నిర్ణీత కౌంటీ డిపార్ట్ మెంట్ లేదా కమ్యూనిటీ మెంటల్ హెల్త్ ఏజెన్సీకి తెలియజేస్తారు. దాని గురించి తల్లితండ్రులు, చట్టబద్ధమైన సంరక్షకుడు మరియు/లేదా విద్యార్థికి కూడా తెలియజేస్తారు.

ప్రభుత్వ చట్టాలకి లోబడి పైన పేర్కొన్న నేరాలకి పాల్పడిన విద్యార్థుల గురించి నిర్ధిష్ట రాష్ట్ర లేదా స్థానిక చట్ట అమలు శాఖ అధికారులకి తెలియజేస్తారు.

ప్రభుత్వ చట్టం ద్వారా ఏర్పాటు చేసిన అంశాలకు అనుగుణంగా, బహిష్కరణకి గురైన ప్రతి విద్యార్థి అతడు/ఆమె పరిస్థితి గురించి కేసు తర్వాత కేసు ప్రాతిపదికన సూపరిండెంట్ సమీక్షించడం జరుగుతుంది.

వర్తించే చట్టం అంగీకరించిన విధంగా ఈ విధానం అమలు చేయబడుతుంది, మరియు ఆ క్రమంలో అవసరమైన చర్యలు తీసుకోవడానికి సూపరిండెంట్ అధికారం కలిగి ఉంటారు.

# అధ్యాయం 11

## క్రమశిక్షణ చర్యలు

గైర్హాజరీ అసాధారణ పరిస్థితులు, విచారణ జరుగుతున్న క్రమశిక్షణ ఉల్లంఘన సంఘటనలో జోక్యం ఉన్నట్లుగా సహేతుకంగా అనుమానించబడితేనే తప్ప ఒక విద్యార్థి సస్పెండ్ చేయడం/తొలగించడం జరుగదు. అటువంటి సస్పెన్షన్ లేదా తొలగించడమన్నది క్రమశిక్షణ చర్య కిందకు రాదు, విచారణకు కారణమైన సంఘటన అంతిమంగా క్రమశిక్షణ కిందకు రావచ్చు.

### విధానపరమైన హక్కులు

విద్యార్థులందరూ క్రమశిక్షణ చర్యకు లోబడి, సస్పెన్షన్ లేదా తొలగింపు, అన్నీ విధానపరమైన హక్కులకు అనుగుణంగా జరుగుతాయి. విద్యార్థులకు వారి మీద మోపబడిన అభియోగాలకు సంబంధించి మౌఖిక లేదా రాతపూర్వక నోటీసు ఇవ్వడం జరుగుతుంది. ఆ ఆరోపణల మీద వివరణ ఇచ్చే అవకాశం వారికి ఇవ్వబడుతుంది.

క్రమశిక్షణ చర్య తీసుకోవడానికి ముందు కూడా పాఠశాల అడ్మినిస్ట్రేటర్ ఒక సంఘటన విచారణ ప్రక్రియ సజావుగా సాగడం కోసం విద్యార్థిని తాత్కాలికంగా సస్పెండ్ లేదా తొలగించడం చేయవచ్చు. విద్యా కార్యక్రమానికి అంతరాయం కలగడాన్ని నివారించడానికి, విచారణలో జోక్యం చేసుకునే అవకాశం, సమస్యలు సృష్టించే అవకాశాన్ని లేకుండా చేయడానికి, ఘర్షణాత్మక పరిస్థితులను నివారించడానికి, విద్యార్థి లేదా ఇతర విద్యార్థుల ఆరోగ్యాన్ని సంరక్షించేందుకు లేదా మరేదైనా బలమైన కారణం ఉన్నప్పుడు ఇలా చేస్తారు.

### సస్పెన్షన్

### సస్పెన్షన్ కాలం

బిల్డింగ్ అడ్మినిస్ట్రేటర్ ఇచ్చే నోటిఫికేషన్తో సస్పెన్షన్ ప్రారంభమవుతుంది మరియు సస్పెన్షన్ చివరి రోజ అర్థరాత్రి వరకు కొనసాగుతుంది.

ఒక సస్పెన్షన్ వ్యవధిలో ఉండగా ఒక విద్యార్థి స్కూలు ద్వారా స్కూలు ప్రాంగణంలో కానీ లేదా వెలుపల గానీ నిర్వహించబడే ఏ కార్యక్రమంలోనూ పాల్గొనకూడదు,మరియు పాఠశాల జిల్లా ప్రదేశాలలో ఉండకూడదు.

## సస్పెన్షన్ కాలంలో హోమ్ వర్క్

సస్పెన్షన్ అయిన కాలంలో కోల్పోయిన అసైన్‌మెంటులు చేసుకోవడానికి మరియు పరీక్షలకు సిద్ధపడటానికి తరగతికి గైర్హాజరైన ఒక్కొక్క రోజుకు కనీసం ఒక్కొక్క రోజు చొప్పున అనుమతించబడుతుంది. ఏ గైర్హాజరీ అయినా అది విద్యార్థి నేర్చుకునే అనుభవాన్ని ప్రభావితం చేసి తన విద్యా ప్రదర్శనపై ప్రభావం చూపుతుంది.

## సస్పెన్షన్ ప్రక్రియ

ఒక విద్యార్థి ఏదైనా ఒక వ్యవధి పాటు సస్పెన్షన్‌కు పరిగణించబడితే, లేదా క్రమశిక్షణ ప్రొబేషన్‌లో ఉంచబడితే,బిల్డింగ్ అడ్మినిస్ట్రేటర్:

1. వీలైతే విద్యార్థి బిల్డింగ్‌ను విడిచి వెళ్ళడానికి ముందే ప్రతిపాదిత క్రమశిక్షణ చర్య గురించి మరియు అందుకు గల కారణాలను గురించి తల్లిదండ్రులకు తెలియజేస్తారు
2. అభియోగాలకు సంబంధించిన ఉత్తర్వులను మరియు అందుకు గల సాక్ష్యాలను, సంఘటన జరిగిన సమయము మరియు ప్రదేశము, మరియు సూచించబడిన సస్పెన్షన్ వ్యవధిని గురించి విద్యార్థి తల్లిదండ్రులకు(లేదా 18 ఏళ్ళు లేదా అంతకు మించిన వయసు కలవారైతే విద్యార్థులకు) అందజేస్తారు;సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేయడంలో భాగంగా బిల్డింగ్ అడ్మినిస్ట్రేటర్, విద్యార్థి తల్లిదండ్రులు లేదా విద్యార్థి కోరినప్పుడు అందుకోసం జరిగే చర్చలో వారిని పాల్గొనేలా చేయడం కొరకు ఒక సమావేశాన్ని ఏర్పాటుచేస్తారు;
3. సమావేశం జరిగిన 24 గంటల్లోగా, విద్యార్థికి మరియు తల్లిదండ్రులకు క్రమశిక్షణ చర్య యొక్క రాతపూర్వక ఉత్తర్వులను అందజేస్తారు. ఒకవేళ సస్పెండ్ చేయాలనేదే నిర్ణయం అయితే, ఆ సస్పెన్షన్ కాలాన్ని, అందులోని

నిబంధనలతో పాటు ఆ నిర్ణయాన్ని అప్పీలు చేసుకునే హక్కును గురించి(వర్తిస్తే) కూడా ఆ ఉత్తర్వులలో చేర్చడం జరుగుతుంది.

10 కంటే ఎక్కువ రోజుల సస్పెన్షన్ సూచించినప్పుడు, బిల్డింగ్ అడ్మినిస్ట్రేటర్, విద్యార్థి తల్లిదండ్రులకు అభియోగాలు మరియు సంబంధిత సాక్ష్యాలను,
సమావేశం జరిగే సమయం మరియు ప్రదేశం మరియు సూచిత సస్పెన్షన్ వ్యవధి కాలాన్ని రాతపూర్వక ఉత్తర్వుల రూపంలో అందజేస్తారు. బిల్డింగ్ అడ్మినిస్ట్రేటర్‌తో కాన్ఫరెన్స్‌లో, విద్యార్థి వాస్తవాల అతడి/ఆమె వెర్షన్ ఇవ్వడానికి మరియు అతడు/ఆమెకు విరుద్ధంగా ఇవ్వబడ్డ సాక్ష్యాల గురించి తెలియజేయడానికి అనుమతించబడుతుంది. సమావేశం వద్ద, తన వద్ద ఉన్న ఏవైనా సాక్ష్యాలను ప్రదర్శించడానికి లేదా తన తరఫున ఎవరైనా న్యాయ నిపుణులు లేదా తనకు నచ్చిన వారిని తన తరుపున ప్రాతినిధ్యం వహించేలా చేయడానికి విద్యార్థికి హక్కు ఉంటుంది. ఈ హక్కులు అప్పీలు కోసం జరిగే తదనంతర సమావేశాలలోనూ వర్తిస్తాయి.

విద్యార్థి, ప్రిన్సిపాల్ లేదా తల్లిదండ్రులు ఈ అధ్యాయంలో తెలియజేసిన వ్యవధిలోపల సమావేశం కాలేకపోతే, పరస్పరం సమ్మతించిన సమయంలో అట్టి సమావేశాన్ని ఏర్పాటుచేసుకోవచ్చు.

సమావేశం జరిగిన 24 గంటలలోగా, విద్యార్థికి మరియు తన తల్లిదండ్రులకు బిల్డింగ్ అడ్మినిస్ట్రేటర్ తీసుకున్న నిర్ణయం గురించి మరియు వర్తిస్తె అప్పీల్ చేసుకోవడానికి గల వారి హక్కును తెలియపరుస్తారు.

## <u>అప్పీల్‌లు</u>

విద్యార్థి వయసు 18 ఏళ్ళు లేకపోయినప్పుడు మాత్రమే ఆ విద్యార్థి తల్లితండ్రులు క్రమశిక్షణ చర్యలకు సంబంధించిన అపీల్స్ చేయాలి. 18 ఏళ్ళు దాటితే విద్యార్థే అపీలు చేసుకోవచ్చు.

## స్వల్పకాలిక సస్పెన్షన్ల సందర్భంలో అప్పీల్ (6 నుండి 10 రోజులు)

సస్పెండ్ అయిన నిర్ణయం అందుకున్న 24 గంటల్లోగా ఒకవేళ సస్పెన్షన్ 6 నుండి 10 రోజుల వ్యవధిలో ఉంటే నిర్ణయం తీసుకున్న బిల్డింగ్ అడ్మినిస్ట్రేటర్ ను సంప్రదించడం ద్వారా అప్పీలు చేయవచ్చు.

సస్పెండ్ చేసిన తొలి నిర్ణయాన్ని బిల్డింగ్ ప్రిన్సిపాల్ కాకుండా ఒక అడ్మినిస్ట్రేటర్ తీసుకుని ఉంటే, ఆ అప్పీలును బిల్డింగ్ ప్రిన్సిపాల్ వింటారు, వీరు గత నిర్ణయాన్ని సమీక్షించి ఒకవేళ ప్రిన్సిపాల్‌కు తప్పనిసరి అనిపిస్తే విద్యార్థిని, తల్లిదండ్రులను కలిసి అప్పీల్ కొరకు నోటీసును అందుకున్న రెండు స్కూల్ పనిదినాల్లో తన నిర్ణయం తెలియజేస్తూ విద్యార్థుని తల్లిదండ్రులకు ఒక నోటీసును అందిస్తారు. ఇక ఈ విషయంలో ఇదే అంతిమ నిర్ణయం అవుతుంది.

సస్పెండ్ చేసే అంతిమ నిర్ణయాన్ని బిల్డింగ్ ప్రిన్సిపాల్ తీసుకుని ఉంటే, అప్పుడు ఆ అప్పీలును:

- ఎలిమెంటరీ స్థాయి వద్ద (గ్రేడులు K-5) – అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ ఎలిమెంటరీ సెక్షన్.
- సెకండరీ స్థాయి వద్ద (గ్రేడులు 6-12) – అసిస్టెంట్/డిప్యూటీ సూపరింటెండెంట్.

పైన ఇవ్వబడిన వర్తించే వ్యక్తులు గత నిర్ణయాన్ని సమీక్షించి వారికి అవసరమనిపిస్తే విద్యార్థిని మరియు తల్లిదండ్రులను కలిసి వారు అప్పీల్ అందుకున్న 3 రోజుల్లోగా ఆ అప్పీలుపై తమ నిర్ణయాన్ని తెలియజేస్తూ విద్యార్థి తల్లిదండ్రులకు పంపిస్తారు. ఇక ఈ విషయంలో ఇదే అంతిమ నిర్ణయం అవుతుంది.

# దీర్ఘకాలిక సస్పెన్షన్ల కొరకు అప్పీల్ (10 రోజుల కంటే ఎక్కువ)

10 రోజుల కంటే ఎక్కువ నిడివిని కలిగి ఉన్న సస్పెన్షన్‌ను అట్టి సస్పెన్షన్ నిర్ణయాన్ని తీసుకున్న ప్రిన్సిపాల్‌ను సస్పెన్షన్ నోటీసు అందుకున్న 24 గంటల్లోగా సంప్రదించి అప్పీల్ చేసుకోవచ్చు.

### దశ 1: ప్రిన్సిపాల్ చే సమీక్ష (వర్తిస్తే)

సస్పెండ్ చేసిన నిర్ణయాన్ని బిల్డింగ్ ప్రిన్సిపాల్ కాకుండా ఒక అడ్మినిస్ట్రేటర్ తీసుకుని ఉంటే, ఆ అప్పీలును బిల్డింగ్ ప్రిన్సిపాల్ వింటారు, వీరు గత నిర్ణయాన్ని సమీక్షించి

ఒకవేళ ప్రిన్సిపాల్‌కు తప్పనిసరి అనిపిస్తే విద్యార్థిని, తల్లిదండ్రులను కలిసి అప్పీల్ కొరకు నోటీసును అందుకున్న రెండు స్కూల్ పనిదినాల్లో తన నిర్ణయం తెలియజేస్తూ విద్యార్థి తల్లిదండ్రులకు ఒక నోటీసును అందిస్తారు.

సస్పెండ్ చేసే అంతిమ నిర్ణయాన్ని బిల్డింగ్ ప్రిన్సిపాల్ తీసుకుని ఉంటే, అప్పుడు ఆ అప్పీలు వెంటనే రెండవ దశకు చేర్చబడుతుంది.

**దశ 2: అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఇన్‌స్ట్రక్షన్ లేదా అసిస్టెంట్/డిప్యూటీ** సూపరిండెంటెండ్‌చే సమీక్ష

సస్పెండ్ చేసే అంతిమ నిర్ణయాన్ని బిల్డింగ్ ప్రిన్సిపాల్ తీసుకుని ఉంటే, అప్పుడు ఆ అప్పీలును:

- ఎలిమెంటరీ స్థాయి వద్ద (గ్రేడులు K-5) – అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ ఎలిమెంటరీ సెక్షన్.
- సెకండరీ స్థాయి వద్ద (గ్రేడులు 6-12) – అసిస్టెంట్/డిప్యూటీ సూపరింటెండెంట్.

జోక్యం కలిగియున్న పక్షాల వారిని పైన ఇవ్వబడిన అడ్మినిస్ట్రేటర్ మూడు పాఠశాల పని దినాల్లోగా కలిసి కేసును సమీక్షిస్తారు. ఆ సమావేశం జరిగిన 24 గంటల్లోగా అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ ఎలిమెంట్టరీ ఇన్‌స్ట్రక్షన్ లేదా అసిస్టెంట్/ డిప్యూటీ సూపరింటెండెంట్ బిల్డింగ్ ప్రిన్సిపాల్ తీసుకున్న నిర్ణయాన్ని రూఢీ పరుస్తూ, తిరగరాస్తూ, లేదా సవరిస్తూ విద్యార్థికి మరియు తన తల్లిదండ్రులకు రాత పూర్వక నోటీసును అందజేస్తారు. ఈ వ్రాత పూర్వక నోటీసులో 3 వ దశకు ఆ నిర్ణయాన్ని అప్పీలు చేసుకునె విద్యార్థి హక్కును గురించి కూడా వివరిస్తుంది.

**దశ 3:**

అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఇన్‌స్ట్రక్షన్(ఎలిమెంటరీ-స్థాయి విద్యార్థుల కొరకు) లేదా అసిస్టెంట్/డిప్యూటీ సూపరిండెంటెండ్ (సెకండరీ స్థాయి విద్యార్థుల కొరకు) తీసుకున్న నిర్ణయాన్ని ఒక విద్యార్థి తల్లిదండ్రులు సూపరింటెండెంట్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చు. అలా చేయడానికి, సదరు విద్యార్థి తల్లిదండ్రులు ఆ అప్పీల్ నోటీసును రెండు రోజుల్లోగా అసిస్టెంట్ సూపరింటెండెంట్

ఆఫ్ ఎలిమెంటరీ ఇన్‌స్ట్రక్షన్(ఎలిమెంటరీ-స్థాయి విద్యార్థుల కొరకు) లేదా అసిస్టెంట్/ డిప్యూటీ సూపరిండెంటెండ్ (సెకండరీ స్థాయి విద్యార్థుల కొరకు) కు అందజేయాలి.

ఒకవేళ సూపరింటెండెంట్‌కు అవసరమనిపిస్తే,ఆ విషయంలో అంతిమ నిర్ణయం తీసుకోవడానికి విద్యార్థి, తల్లిదండ్రులు, మరియు మరెవరైనా ఇతర వ్యక్తులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చు. ఆ సమావేశం జరిగిన ముడు పాఠశాల పనిదినాల్లోగా(వర్తిస్తే) లేదా విద్యార్థి తల్లిదండ్రుల నుండి అప్పీల్‌ను అందుకున్న మూడు రోజుల్లోగా గత నిర్ణయాన్ని రూఢీ పరుస్తూ, తిరగరాస్తూ, లేదా సవరిస్తూ విద్యార్థికి మరియు తన తల్లిదండ్రులకు వ్రాత పూర్వక నోటీసును అందజేస్తారు. **సూపరింటెండెంట్ నిర్ణయమే అంతిమం.**

## ఉద్వాసన

ఉద్వాసనకు గురి కావడానికి ఎవరైనా విద్యార్థి పరిగణించబడితే, బిల్డింగ్ అడ్మినిస్ట్రేటర్:

1. వీలైతే విద్యార్థి, బిల్డింగును విడిచి వెళ్లక ముందే విద్యార్థి సస్పెన్షన్‌కు గురైనట్లు, తను ఉద్వాసనకు గురయ్యే అవకాశం పెండింగులో ఉన్నట్లు విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేయాలి.
2. ఒకవేళ ఉద్వాసన సూచించబడితే దానిని మూడు రోజుల్లోగాల నిర్ధారించి అందుకు సంబంధించిన వ్రాతపూర్వక సిఫార్సును సూపరింటెండెంటుకు పంపాలి.
3. విద్యార్థి తల్లిదండ్రులకు (లేదా 18 సంవత్సరాల కంటే పెద్ద వారైతే విద్యార్థికి) ఈ రాతపూర్వక నోటీసును అందించాలి -
    a. అభియోగాలు మరియు సంబంధిత సాక్ష్యాధారాలు;
    b. ఉద్వాసన హియరింగ్ యొక్క సమయం మరియు ప్రదేశం:
    c. ఉద్వాసన హియరింగ్ ప్రక్రియ యొక్క ఒక వివరణ; మరియు
4. విద్యార్థి లేదా తన తల్లిదండ్రులచే అందుకు అభ్యర్థించబడితే, అభియోగాలు, సంబంధిత సాక్ష్యాధారాలు, ప్రతిపాదిత ఉద్వాసన, హియరింగ్ ప్రక్రియ, లేదా సంబంధిత విషయాలను గురించి చర్చించడానికివిద్యార్థి, తన తల్లిదండ్రులు మరియు బిల్డింగ్ అడ్మినిస్ట్రేటర్‌కు తగినవారుగా అనిపించే మరెవరైనా వ్యక్తులచే ఒక సమావేశమును నిర్వహించవచ్చు

బిల్డింగ్ అడ్మినిస్ట్రేటర్ సిఫార్సును అందుకున్న ఐదు పాఠశాల పనిదినాల్లోగా విషయాన్ని సమీక్షించడానికి సూపరింటెండెంట్ లేదా తన నియుక్తులైన వారు సంఘటనలో జోక్యం కలిగియున్న పక్షాల వారితో ఒక హియరింగ్ ప్రక్రియను నిర్వహిస్తారు. విద్యార్థి, సూపరింటెండెంట్, లేదా తల్లిదండ్రులు నిర్దిష్ట వ్యవధిలోగా సమావేశం కాలేకపోతే,పరస్పరం సమ్మతించిన సమయంలో హియరింగ్‌ను ఏర్పాటుచేసుకోవచ్చు. పరస్పరం సమ్మతించబడిన సమయం ఏ హియరింగ్ లేదా అప్పీల్ కాల వ్యవధికైనా ప్రత్యామ్నాయంగా ఉండవచ్చు.

ఆ హియరింగ్ జరిగిన మూడు పాఠశాల పని దినాల్లోగా సూపరింటెండెంట్ లేదా వారి నియుక్తులు బిల్డింగ్ అడ్మినిస్ట్రేటర్ తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ, తిరగరాస్తూ, లేదా సవరిస్తూ విద్యార్థికి మరియు తన తల్లిదండ్రులకు రాత పూర్వక నోటీసును అందజేస్తారు.

## <u>అప్పీల్‌లు</u>

మైనర్ విద్యార్థి తల్లిదండ్రులు లేదా 18 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయసున్న విద్యార్థి,ఉద్వాసన పలుకుతూ సూపరింటెండెంట్ తీసుకున్న నిర్ణయాన్ని అప్పీల్ చేస్తూ అప్పీలు యొక్క లిఖితపూర్వక నోటీసును అందజేస్తూ ఉద్వాసన యొక్క లిఖిత పూర్వక నోటీసును అందుకున్న రెండు పాఠశాల పని దినాల్లోగా బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌కు అప్పీల్ చేసుకోవచ్చు. తదుపరి సాధారణ నిర్ధారిత బోర్డ్ సమావేశం వద్ద ట్రాయ్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ముందు ఒక హియరింగ్ నిర్వహించబడుతుంది. ట్రాయ్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ విద్యార్థికి మరియు తన తల్లిదండ్రులకు తన నిర్ణయాన్ని హియరింగ్ ముగిసిన మూడు పాఠశాల దినాల్లోగా లిఖితపూర్వకంగా తెలియజేస్తుంది.

ట్రాయ్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఎవరైనా విద్యార్థికు ఉద్వాసన పలికినట్లయితే, ఆ విద్యార్థి ఉపాధిని పొందడం కొరకు లేదా తన చదువును కొనసాగించడం కొరకు తదనంతర మార్గదర్శకత్వాన్ని మరియు ఆలోచనలను లేదా సహాయాన్ని పొందగలగడానికి ఒక సరియగు ఏజన్సీ వద్దకు రిఫరల్ కొరకు స్కూల్ కౌన్సిలర్‌చే రిఫర్ చేయబడటం జరుగుతుంది.

సవరించిన పాఠశాల ప్రవర్తన నియమావళిలోని 1311 మరియు 1311 ఎ సెక్షన్లలో తెలియపర్చినట్లుగా, సవరించిన పాఠశాల ప్రవర్తన నియమావళి ప్రకారం ఉద్వాసన పొందిన విద్యార్థులు చట్టపరమైన ప్రొవిజన్లకు అనుగుణంగా యథాతథ స్థితి కొరకు పిటిషన్ దాఖలు చేసుకోవచ్చు.

## హియరింగ్ ప్రక్రియలు

సూపరింటెండెంట్ మరియు ట్రాయ్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ల వద్ద హియరింగ్ జరుగుతున్న సమయంలో జరిగిన వాస్తవ సంఘటననుగురించి తన అభిప్రాయాలను తెలియజేయడానికి మరియు తనకు వ్యతిరేకంగా అందించబడిన సాక్ష్యాధారాలను గురించి తెలుసుకోవడానికి విద్యార్థి అనుమతించబడతారు. హియరింగ్ వద్ద, తన వద్ద కలిగిఉన్న ఏవైనా సాక్ష్యాలను ప్రదర్శించడానికి లేదా ఎవరైనా న్యాయసంబంధ వ్యక్తులను లేదా తనకు నచ్చిన వారిని తన తరుపున ప్రాతినిధ్యం వహించేలా చేయడానికి విద్యార్థి హక్కును కలిగి ఉంటారు. ప్రక్రియాపరమైన పరిగణనాంశాలు అవసరమవుతాయి కావున క్రాస్ ఎగ్జామినేషన్ అనుమతించబడుతుంది.

# అధ్యాయం 12

## ఫిర్యాదుల ప్రక్రియ

### ఫిర్యాదుల ప్రక్రియ

ఫిర్యాదు అనగా ఒక వ్యవస్థాపిత పాఠశాల విధానం లేదా నిబంధన ఉల్లంఘించినట్లు, తప్పుగా వర్తించినట్లు లేదా తగిన రీతిలో ప్రవర్తించకపోయినట్లు, లేదా ఒకవేళ తాను ఏదైనా క్రమశిక్షణ వ్యవహారంలో అసముచితంగా పరిగణించబడుతున్నట్లు లేదా ఏదైనా నిర్దిష్ట ప్రక్రియకు తిరస్కరించబడినట్లు భావించిన సందర్భంలో ఒక విద్యార్థి చేసే ఆరోపణ. క్రమశిక్షణ సంబంధిత వివాదాల అప్పీల్ లతో వ్యవహరించే ప్రక్రియ 54 వ పేజీలో తెలుపబడింది.

### అనధికారిక ఫిర్యాదు ప్రక్రియ

ఒక విద్యార్థి అప్పీల్/ఫిర్యాదు పత్రాన్ని దాఖలు చేయడానికి ముందే విద్యార్థి తనకున్న సమస్యను స్టాఫ్ సభ్యునిచే చర్చించడానికి ప్రోత్సహించబడతారు. ఒక ఫిర్యాదును అనధికారికంగా పరిష్కరించడంలో చేసే ప్రయత్నంలో స్వతంత్ర న్యాయాధికారి(హై స్కూల్ మాత్రమే) ఒక సహాయం కాగలరు మరియు విద్యార్థి కోరితే సమావేశానికి ఒక స్టాఫ్ సభ్యుడిని తోడుగా పంపిస్తారు. స్వతంత్ర న్యాయాధికారితో సంప్రదించడం విద్యార్థి బాధ్యత.

అధిక సంఖ్యలోని ఫిర్యాదులన్నీ ఈ రూపంలోనే పరిష్కరించబడతాయని ఆశించబడింది. ఈ అనధికారిక విధానం సఫలం కాకపోతే లేదా పరిస్థితికి వర్తించేదిగా లేకపోత్, విద్యార్థి ఈ కింది విధంగా అధికారిక ఫిర్యాలదు ప్రక్రియలను మొదలుపెట్టవచ్చు.

### అధికారిక ఫిర్యాదు ప్రక్రియ

విద్యార్థి ఒక ప్రామాణిక విద్యార్థి ఫిర్యదు పత్రాన్ని పాఠశాల పాలక విభాగం నుండి పొంది అందులో అడిగిన వివరాలను పూర్తిచేసి ప్రిన్సిపాల్‌కు సంఘటన జరిగిన మూడు రోజుల్లోగా అందజేయాలి.

దాఖలు చేసిన మూడు పాఠశాల పని దినాల్లోగా వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించడం కొరకు ప్రిన్సిపాల్, విద్యార్థి మరియు స్టాఫ్ సభ్యుడిని సమావేశం కొరకు పిలుస్తారు. విద్యార్థితో పాటు ఆ సమావేశానికి తన తల్లిదండ్రులు మరియు/లేదా స్వతంత్ర న్యాయాధికారిని తీసుకురావచ్చు. ప్రిన్సిపాల్ అతడి/ఆమె నిర్ణయాన్ని ఫిర్యాదు పత్రముపై మూడు పాఠశాల పని దినాల్లోగా,విద్యార్థికి, తల్లిదండ్రులకు మరియు స్టాఫ్ సభ్యునికి వ్రాతపూర్వకంగా తెలియజేస్తారు.

ఒక అధికారిక ఫిర్యాదుకు సంబంధించిన తప్పుడు నిర్ణయాన్ని విద్యార్థిధి ఫిర్యాదు పత్రాన్ని నింపి దానిని ప్రిన్సిపాల్ నిర్ణయం వెల్లడిచేసిన రెండు పాఠశాల పనిదినాల్లోగా ప్రిన్సిపాల్‌కు అందజేయడం ద్వారా సూపరింటెండెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఇన్‌స్ట్రక్షన్(ఎలిమెంటరీ-స్థాయి విద్యార్థుల కొరకు) లేదా అసిస్టెంట్/ డిప్యూటీ సూపరిండెంటెండ్ (సెకండరీ స్థాయి విద్యార్థుల కొరకు) వద్ద అప్పీల్ చేసుకోవచ్చు. అప్పీల్ గురించిన అభ్యర్థన తనచే స్వీకరించబడిందని ప్రిన్సిపాల్, తగిన అసిస్టెంట్ సూపరింతెండెంటుకు సూచిస్తారు.

అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఇన్‌స్ట్రక్షన్ లేదా అసిస్టెంట్/ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ సెకండరీ ఇన్‌స్ట్రక్షన్‌లువీలైనంత త్వరగా విషయాన్ని పరిష్కరించడానికి విద్యార్థిని, స్టాఫ్ సభ్యుడిని, మరియు ప్రిన్సిపాల్‌ను అభ్యర్థన అందుకున్న ఐదు పాఠశాల పనిదినాల్లోగా కలిసి మాట్లాడతారు. విద్యార్థితో పాటు ఆ సమావేశానికి తన తల్లిదండ్రులు మరియు/లేదా స్వతంత్ర న్యాయాధికారిని తీసుకురావచ్చు.

అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఇన్‌స్ట్రక్షన్ లేదా అసిస్టెంట్/ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ సెకండరీ ఇన్‌స్ట్రక్షన్ విద్యార్థి ఫిర్యాదు పత్రంలో పాల్గొన్నవారందరికీ వారిని కలిసిన మూడు పాఠశాల పని దినాల్లోగా తన నిర్ణయాన్ని తెలియజేస్తారు.

ఒక విద్యార్థి అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఇన్‌స్ట్రక్షన్ లేదా అసిస్టెంట్/డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ సెకండరీ ఇన్‌స్ట్రక్షన్‌ల నిర్ణయాన్ని ఒక

విద్యార్థి ఫిర్యాదు పత్రాన్ని నింపి దానిని ఆ నిర్ణయం వెలువడిన మూడు రోజుల్లోగా ప్రిన్సిపాల్‌కు తిరిగి అందజేయడం ద్వారా అప్పీల్ చేసుకోవచ్చు. అప్పీల్ గురించిన అభ్యర్థన తనచే స్వీకరించబడిందని ప్రిన్సిపాల్, అసిస్టెంట్ సూపరింటెండుకు సూచిస్తారు.

అసిస్టెంట్/డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ సెకండరీ ఇన్‌స్ట్రక్షన్‌లు వీలైనంత త్వరగా విషయాన్ని పరిష్కరించడానికి విద్యార్థిని, స్టాఫ్ సభ్యుడిని ప్రిన్సిపాల్‌ను మరియు అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఇన్‌స్ట్రక్షన్‌ను అభ్యర్థన అందుకున్న ఐదు పాఠశాల పనిదినాల్లోగా కలిసి మాట్లాడతారు. విద్యార్థితో పాటు ఆ సమావేశానికి తన తల్లిదండ్రులు మరియు/లేదా స్వతంత్ర న్యాయాధికారిని తీసుకురావచ్చు. అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ సెకండరీ ఇన్‌స్ట్రక్షన్ తన నిర్ణయాన్ని సంఘటనలో జోక్యం కలిగియున్న పక్షాల వారికి తెలియజేస్తారు.

**అసిస్టెంట్/డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ సెకండరీ ఇన్‌స్ట్రక్షన్ నిర్ణయం అంతిమంగా పరిగణించబడి అన్ని పక్షాల వారు అందుకు అంగీకరించేలా చేస్తుంది.**

## అప్పీల్/ఫిర్యాదుల ప్రక్రియకు సంబంధించిన అదనపు వ్యాఖ్యలు.

ప్రిన్సిపాల్ దృష్టిలో పాఠశాలలో విద్యార్థి ఉండటం ప్రమాదకరం మరియు హానికరంగా ఉన్నప్పుడు అప్పీల్ సమయంలో సాధారణ పాఠశాల ప్రక్రియలకు లోబడి విద్యార్థులు పాఠశాల నుండి తొలగించబడవచ్చు.

ప్రిన్సిపాల్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఇన్‌స్ట్రక్షన్ లేదా అసిస్టెంట్/డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ సెకండరీ ఇన్‌స్ట్రక్షన్‌లుఅందుబాటులో లేకపోతే ఫిర్యాదు ప్రక్రియ సమయంలో వారి ప్రతినిధులు వారి తరుపున వ్యవహరించవచ్చు.

అన్ని పక్షాల వారి హక్కులను సంరక్షించడానికి అన్ని రికార్డులు, నివేదికలు మరియు చర్యలు గోప్యంగా పరిగణించబడతాయి. ఒక అప్పీల్ మరియు/లేదా ఫిర్యాదు యొక్క ఏ రికార్డు కూడా విద్యార్థి సిఎ-60 లో ఉంచబడదు.

ఒక సమావేశం నిర్వహించడానికి లేదా ఒక నిర్ణయం తీసుకోవడానికి ఒక అడ్మినిస్ట్రేటర్ విఫలమైతే ఫిర్యాదు దానంతటదే తదుపరి స్థాయికి బదిలీ చెందుతుంది.

అప్పీల్ మరియు/లేదా ఫిర్యాదు ప్రక్రియలోని ఏదైనా సందర్భంలో పరస్పర అంగీకారంపై సమయ పరిమితులను పెంచుకోవచ్చు.

# పదజాలం

ప్రవర్తన ఒప్పందము  విద్యార్థి, విద్యార్థి తల్లిదండ్రులు మరియు ప్రిన్సిపాల్ తో చేసుకునే ఒక రాతపూర్వక ఒప్పందము, ఇది ఒక ప్రవర్తనాయుత సమస్యను సరిదిద్దడానికి పాటించవలసిన నిబంధనలను గురించి తెలుపుతుంది.

క్లోజ్డ్ క్యాంపస్  సెలవు మంజూరు అయితే తప్ప మిగిలిన సమయాల్లో పాఠశాలలో విద్యార్థులందరూ ఉండే ప్రదేశం.

**డ్రైవింగ్ హక్కుల తిరస్కరణ** ఒక నిర్దిష్ట సమయంలో స్కూలుకు డ్రైవింగ్ చేసుకుంటూ రావడాన్ని తిరస్కరించడం.

**డిటెన్షన్** ఒక విద్యార్థిని పర్యవేక్షిత ప్రదేశంలో ఉంచడం

క్రమశిక్షణ ప్రొబేషన్ గత ప్రవర్తన పరమైన సమస్యల కారణంగా ఒక విద్యార్థి ప్రొబేషన్లో ఉండె కాల వ్యవధి.  క్రమశిక్షణ ప్రొబేషన్ అనేది ఒక అంగీకారయోగ్య క్రమశిక్షణ ప్రక్రియ, ఇందులో ఒక విద్యార్థి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడానికి, ప్రేక్షకుల ముందు ప్రదర్శనలివ్వడానికి లేదా ఏ స్థాయిలోనూ స్కూల్ డిస్ట్రిక్ట్‌కు ప్రాతినిధ్యం వహించడానికి అనుమతించబడకపోవచ్చు.

**ఉద్వాసన**  ఒక విద్యార్థిని పాఠశాల నుండి 60 కంటే ఎక్కువ రోజుల పాటు తాత్కాలికంగా లేదాఅ శాశ్వతంగా తొలగించడం (MCL 380.1310).

ఇన్-స్కూల్ సస్పెన్షన్  విద్యార్థి నిర్దిష్ట అవసరాలను తీర్చడం కొరకు రూపొందించబడిన ఒక విద్యార్థికి అందించే అసైన్‌మెంట్. ఈ అసైన్‌మెంట్ విద్యార్థి చదువుతున్న పాఠశాల వద్ద కానీ మరేదైనా ప్రదేశం వద్ద కానీ ఉండవచ్చు.

**స్వతంత్ర న్యాయాధికారి**  క్రమశిక్షణ వ్యవహారాలు మినహాయించి విద్యార్థులు వారి హక్కులను కలిగిఉండేటట్లు చూడగలిగే ఒక స్వతంత్ర వ్యక్తి.

**పేరెంట్ నోటిఫికేషన్** తల్లిదండ్రులను ఫోన్, ఉత్తరం లేదా కలవడం ద్వారా సంప్రదించడం.

**సామాజిక సేవా సంస్థలకు రిఫరల్** ఒక ప్రభుత్వ లేదా ప్రైవేట్ సామాజిక సేవా సంస్థ నుండి ఒక విద్యార్థి కోరే సిఫార్సు

రిఫరల్ టు కోర్ట్స్ ఒక అభియోగ చట్ట వ్యతిరేక చర్యను గురించి తగిన న్యాయ సంస్థ ఎదుట అభియోగాన్ని దాఖలు చేయుట.

**తరగతి నుంచి తొలగింపు** ఒక విద్యార్థి ప్రవర్తన తీవ్ర ప్రమాదకరంగా పరిణమించి అనధికారిక పరిష్కారం తగదు అనిపించినప్పుడు.

**మందలింపు** అంగీకారం కాని ప్రవర్తన గురించి చీవాట్లు పెడుతూ ఇచ్చే లిఖిత ఉత్తర్వులు, ఇందులో సపాఠశాల హక్కుల తొలగింపు లేదా తగ్గింపు ఉండవచ్చు.

**వెనుకకు తీసుకొనుట/పునస్థాపనము** దెబ్బతిన్న, పోయిన లేదా దొంగిలించబడిన ఆస్తులు లేదా వస్తువులను తిరిగి పొందుకోవడం లేదా వాటి కొరకు చెల్లింపులు పొందడం.

**స్నాప్ సస్పెన్షన్** దేశంలోని చట్టాలకనుగుణంగా ఒక ఉపాధ్యాయుని ద్వారా ఒక విద్యార్థికి జారీచేయబడే ఒక క్రమశిక్షణాయుత సస్పెన్షన్.

**చట్టపరమైన అతిక్రమణ** దేశ చట్టాన్ని(శాసనాన్ని) అతిక్రమించడాన్ని కలిగి ఉండే ఒక విద్యార్థి చర్య.

**సస్పెన్షన్** ఒక విద్యార్థి తరగతులకు హాజరు కావటానికి గానీ, పాఠశాల ఆవరణంలో ఉండటానికి గానీ ఏవైనా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడానికి గానీ లేదా హాజరవ్వడానికి గానీ అనుమతి లేని 60 రోజుల కంటే తక్కువ వ్యవధి కల ఒక నిర్ధారిత కాల వ్యవధి (MCL 380.1310).

**ఆలస్యంగా రావడం** తరగతి ఉపాధ్యాయుల ద్వారా నిర్వచించబడిన షెడ్యూలు ప్రకారం ఒక తరగతి ప్రారంభమైనప్పుడు ఆ సమయానికి తన తరగతిలో లేదా స్థానంలో ఉండకపోవడం.

**వర్క్ అసైన్‌మెంట్** విద్యార్థిచే పూర్తిచేయబడవలసిన ఒక పని మరియు డిటెన్షన్‌కు గురైనప్పుడు అదే సమాన కాలానికి ప్రత్యామ్నాయంగా ఇచ్చిన పని.

పని దినం ప్రజలకు సేవ చేయుటకు ట్రాయ్ స్కూల్ డిస్ట్రిక్ట్ పాలక కార్యాలయాలు తెరిచి ఉన్న రోజు. ఒక పని దినం అంటే అందులో శీతాకాలపు మరియు వేసవి సెలవులు వంటి పాఠశాలలు నిర్వహించబడని రోజులు కూడా ఉండవచ్చు.

# వివక్ష-వ్యతిరేక విధానం

ట్రాయ్ స్కూల్ డిస్ట్రిక్ట్ యొక్క విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు పౌరులు:

చట్టం ప్రకారం అనుమతించబడితేనే తప్ప లింగ ఆధారంగా ఏ వ్యక్తియూ ఎందులోనైనా పాల్గొనకుండా అవరోధించబడటం గానీ, ఏవైనా ప్రయోజనాలు పొందకుండా తిరస్కరించబడటం కానీ, లేదా ఏదైనా విద్యాసంబంధ కార్యక్రమాలలో లేదా ప్రభుత్వ ఆర్థిక సహకారాలను అందుకోవడంలో వివక్ష చూపబడకూడదని విద్యా సంబంధ సవరణలు 1972 లోని టైటిల్ IX తెలియజేస్తుంది.

ఏ విధంగానైనప్పటికీ అంగవైకల్యం కలిగిన కేవలం ఆ అంగవైకల్యం కారణంగా ఏ వ్యక్తియూ ఎందులోనైనా పాల్గొనకుండా అవరోధించబడటం గానీ, ఏవైనా ప్రయోజనాలు పొందకుండా తిరస్కరించబడటం కానీ, లేదా ఏదైనా విద్యా సంబంధ కార్యక్రమాలలో లేదా ప్రభుత్వ ఆర్థిక సహకారాలను అందుకోవడంలో వివక్ష చూపబడకూడదని పునరావాస చట్టం 1973 లోని సెక్షన్ 504 తెలియజేస్తుంది.

ఏ వ్యక్తి కూడా లింగ మరియు అంగవైకల్య కారణాలతో చికిత్సకూ దూరమవడం లేదా పొందకపోవడం లేదా దాని కార్యక్రమాలలో లేదా ఉపాధికల్పనలో వివక్ష చూపబడకూడదనేదే ట్రాయ్ స్కూల్ డిస్ట్రిక్ట్ యొక్క విధానము. టైటిల్ IX మరియు సెక్షన్ 504కు లోబడి ఉంటున్నట్లు నిర్ధారించుకోవడానికి ట్రాయ్ స్కూల్ డిస్ట్రిక్ట్ దాని విద్యాసంబంధ మరియు ఉపాధి కార్యక్రమాలను క్రమావధులలో సమీక్షిస్తుంది.

లింగ లేదా అంగవైకల్యాల ఆధారంగా వివక్ష చూపబడినట్లు ఆరోపించే విద్యార్థులు,ఉద్యోగులు లేదా సమాజంలోని సభ్యులు చేసే ఫిర్యాదులకు వెంటనే సహేతుకమైన పరిష్కారాలను అందించగలగడానికి ట్రాయ్ స్కూల్ డిస్ట్రిక్ట్ ఒక ఫిర్యాదుల ప్రక్రియను ప్రారంభించింది. క్రింద ఇవ్వబడిన సందర్భాల కొరకు ఫిర్యాదుల ప్రక్రియ, పాఠశాల కార్యాలయం వద్ద లేదా టైటిల్ IX మరియు సెక్షన్ 504 ల సమన్వయకర్తలను సంప్రదించడం ద్వారా పొందవచ్చు. దీనికి అదనంగా దౌత్య యూనిట్‌కు చెందిన ఒక స్కూల్ డిస్ట్రిక్ట్ ఉద్యోగి ఉమ్మడి దౌత్య ఒప్పందములో అందించబడిన ఫిర్యాదుల ప్రక్రియ ద్వారా ఒక ఫిర్యాదును పరిష్కరించే ప్రక్రియను ప్రారంభించవచ్చు.

చట్టపరమైన నిబంధనలకు లోబడి, ట్రాయ్ డిస్ట్రిక్ట్ స్కూల్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఫర్ ఎంప్లాయీ సర్వీసెస్ శ్రీ. జోర్డాన్ హారిస్‌ను టైటిల్ IX కు సమన్వయకర్తగానూ మరియు డైరెక్టర్ ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్ శ్రీ జెస్సికా క్యారియర్‌ను సెక్షన్ 504 సమన్వయకర్తగానూ నియమించింది. ఏవైనా ప్రశ్నలు, సూచనలు లేదా ఫిర్యాదులు అందించాల్సినవారు:

మిస్టర్ జోర్డాన్ హారిస్
అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఫర్ ఎంప్లాయీ సర్వీసెస్
టైటిల్ IX సమన్వయకర్త

మిస్. జెస్సికా క్యారియర్
డైరెక్టర్ ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్
సెక్షన్ 504 సమన్వయకర్త

ట్రాయ్ స్కూల్ డిస్ట్రిక్ట్ • 4400 లివర్నాయిస్ రోడ్ • ట్రాయ్, మిచిగన్ 48098
248.823.4000
4830-7166-2424, v. 4